PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 153 | విజయవాడ, శనివారం 4 జనవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 4 January 2025 | Rs

విదేశీ మారకం నిల్వల్లో

ఆగని పతనం

- మరో 4.11 బిలియన్ డాలర్లు తగ్గుదల
- ఎనిమిది నెలల కనిష్టానికి క్షీణత

3

టీమిండియా బ్యాటర్స్ విఫలం

- భారత్ తొలి ఇన్నింగ్స్ 185 ఆలౌట్

8

ఆలయాల కబ్జాకే...

సామాజిక న్యాయాన్ని దెబ్బతీసే యత్నం

పరివార్ కుట్రలపై సిపిఎం హెచ్చరిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఆలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చేందుకు సంఘ్ పరివార్ ప్రయత్నం చేస్తోందని, వాటిపై ఆధిపత్యం కోసం చేస్తున్న ఇటువంటి ప్రయత్నాలు సమాజంలో విద్వేషాలు సృష్టించడమేనని, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బ తీస్తాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. విజయవాడ బాలోత్సవ భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఆలయాలను రాజకీయ కేంద్రాలుగా, పండగలను రాజకీయ ప్రచార కార్యక్రమాలుగా మారుస్తూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయాలపై ప్రభుత్వం నియంత్రణ వద్దనే పేరుతో చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమం పూర్తిగా ప్రజా వ్యతిరేకమని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఉన్న ఉత్తరప్రదేశ్లో ఆలయాలన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారని, దీనికి చట్టం కూడా చేశారని అన్నారు. ఇక్కడ మాత్రం ప్రభుత్వ ఆధీనంలో ఉండకూడదంటే ఎలాగని ప్రశ్నించారు. అయోధ్య రామమందిరం ట్రస్టు కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉందని, ఆ ట్రస్టులో ప్రభుత్వ ప్రతినిధులున్నారని కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రస్టుతోనే నడుస్తోందని అన్నారు. ఆలయాలు సజావుగా సాగేందుకు ప్రభుత్వ నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వమే ఆలయాలను ప్రభుత్వ ఆధ్వర్యంలోకి తీసుకుంటూ ఉత్తర్వులిచ్చిందని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా ప్రభుత్వం నియమించిన ట్రస్టుతోనే నడుస్తోందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, చిత్రంలో ఎంఎ గఫూర్, సిహెచ్ బాబూరావు

విశ్వహిందూ పరిషత్ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమం ఆలయాలను కబ్జా చేసేందుకేనని అన్నారు. అల్లకల్లోలం, భయాందోళనలు సృష్టించి ప్రజలను తప్పుదారి పట్టించి ఆలయాలపై పెత్తనం కోసం ప్రయత్నిస్తున్నారని, ఇటువంటి చర్యలను అందరూ వ్యతిరేకించాలని శ్రీనివాసరావు కోరారు. ఆగమశాస్త్రం ప్రకారం ఆలయాల నిర్వహణ ఉంటుందని, ప్రభుత్వం లౌకిక వ్యవహారాలను మాత్రమే చూస్తుందని అన్నారు. ఆలయాల్లో రాజకీయాలు వద్దన్నప్పుడు మోడీతో ఆలయాన్ని ఎందుకు ప్రారంభించారో చెప్పాలని ప్రశ్నించారు. మహంతులు, మఠాధిపతులతో ఎందుకు ప్రారంభించలేదని అన్నారు. మరోవైపు ఆలయ సంస్థల్లో అన్యమతస్తులు ఉండకూడదని, బయట వ్యాపారాలు చేయకూడదని చెబుతున్నారని మరి టిటిడిలో లడ్డూ అవినీతికి పాల్పడింది ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. కొబ్బరి, అరటికాయలు పండించడం, ధూపదీప నైవేద్యానికి అవసరమైన వస్తువుల తయారీ అన్నీ ఒకే మతం వారు చేస్తారా? తిరుపతిలో దేవస్థానం ఆధ్వర్యాన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిల్లో కూడా ఒక మతానికి చెందిన వారినే డాక్టర్లుగా నియమిస్తారా? వారికే చికిత్సలు అందిస్తారా సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో ఆలయాలు, మసీదులు పక్కపక్కనే ఉన్నాయని, సంఘ్ పరివార్ చెప్పేది వింటే మరొక మతం వారు పూజలు చేయడానికి వీల్లేని పరిస్థితి ఉంటుందని, ఇది ఎలాంటి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు.

విహెచ్పి, ఆర్ఎస్ఎస్కు ఆలయాలపై కంట్రోల్ వస్తే వారికి హద్దే ఉండదని, మతసామరస్యం అనే మాట లేకుండా చేస్తారని, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అటువంటి పద్ధతి మంచిది కాదని సూచించారు. మతోన్మాదాన్ని పెంచే ఇలాంటి చర్యలను పూర్తిగా వ్యతిరేకించాలన్నారు. రాబోయే రోజుల్లో ఎపిలో అధికారంలోకి రావడం కోసం సంఘ్ పరివార్ బృందం ఇలాంటి చేష్టలకు దిగుతోందన్నారు. 2000 సంవత్సరంలో శ్వేత కార్యక్రమం పేరుతో దళితులకు శిక్షణ ఇచ్చి ఆలయాల్లో పూజారులుగా పెట్టారని, అనంతరం ఎత్తేశారని అన్నారు. ఆలయాలపై ప్రభుత్వం నియంత్రణ లేకపోతే 12 వేల మంది పురోహితులకు అన్యాయం జరుగుతుందని, వారంతా జీతాల్లేక వీధిన పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం ధూపదీప నైవేద్యాలు, గౌరవ భృతి పేరుతో ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తోందని, రేపు వీరందరికీ నిలిపేస్తే పురోహితుల కుటుంబాలు ఎలా నడవాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. కులం గడపలోపలే అంటూ సంఘ్ బృందం చేసే ప్రచారం సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. కులం ఒక సామాజిక సమస్య అని, కుల వ్యవస్థను పటిష్టం చేసి కాపాడేందుకే మిగతా 7లో

7 కొత్త విమానాశ్రయాలు

- శ్రీ సిటిలో ఎయిర్ స్ట్రిప్
- సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 8,219 ఎకరాల్లో 7 విమానాశ్రయాలను ఏర్పాటు చేసేందుకు పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని-అన్నవరం, ఒంగోలులో ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. వీటిలో కొన్నింటిని గత టిడిపి ప్రభుత్వంలోనే ప్రతిపాదించినట్లు చెప్పారు. కుప్పం ఎయిర్పోర్టు కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధమైంది. దీనికి మొత్తం 1,250 ఎకరాలను ఇప్పటికే గుర్తించగా మొదటి దశలో 683, 2వ దశలో 567 ఎకరాల్లో నిర్మాణం చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. దీనికి సమీపంలో బెంగళూరు ఎయిర్ పోర్టు ఉన్నందున, ఎయిర్ స్పేస్ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉందని సిఎం దృష్టికి అధికారులు తీసుకురావడంతోపాటు ఎన్ఒసి కూడా తీసుకోవాల్సి ఉందని తెలిపారు. శ్రీకాకుళం ఎయిర్పోర్ట్ ఫీజిబులిటీ సర్వే పూర్తయ్యిందన్నారు. రెండు దశల్లో 1,383 ఎకరాల్లో దీనిని నిర్మించనున్నట్లు, భూసేకరణ ప్రారంభమైనట్లు తెలిపారు. మొదటి దశలో 680, రెండో దశలో 536 ఎకరాల్లో ఈ ఎయిర్ పోర్టును నిర్మించనున్నట్లు చెప్పారు. దగదర్తి ఎయిర్ పోర్ట్ మిగతా 7లో

ఉండవల్లిలోని తన నివాసంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, చిత్రంలో కేంద్ర విమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఉన్నతాధికారులు

సిపిఎం తమిళనాడు రాష్ట్ర 24వ మహాసభలో వలంటీర్‌గా సేవలందించేందుకు 140 కిమీ దూరం నుంచి సైకిల్‌పై వెళ్తున్న 14 ఏళ్ల ఆదిత్య

సమ సమాజ కాంక్ష
సుదూరమేమీ కాదోయ్!
సంకల్పం గట్టిదైతే
సకలం సాకారమేనోయ్ !!

వార్త 7లో

పోలవరం పరిహారంలో కోత!

- రూ.10 లక్షలు కాకుండా రూ.6.86 లక్షలే చెల్లింపు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

పోలవరం నిర్వాసితుల పరిహారం జమలో ప్రభుత్వం కోత పెట్టింది. 2015లో నిర్ణయించిన ప్యాకేజీ సొమ్మునే జమ చేస్తోంది. గత వైసిపి ప్రభుత్వం ప్రకటించిన విధంగా పది లక్షల రూపాయల పునరావాస ప్యాకేజీ పరిహారాన్ని జమ చేయకపోవడంతో నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 41.15 కాంటూరు పరిధిలో ముంపునకు గురయ్యే గ్రామాల్లోని కుటుంబాలకు పునరావాస పరిహారం డబ్బులు శుక్రవారం జమయ్యాయి. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో నిర్వాసితులు బ్యాంకులకు వెళ్లి తమ ఖాతాలో ఎంత డబ్బు పడిందో తెలుసుకోవడానికి క్యూకట్టారు. కుక్కునూరు మండలం పరిధిలో 8 నిర్వాసిత గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో మూడు వేల కుటుంబాలు జీవిస్తున్నాయి. వేలేరుపాడు పరిధిలో 17 నిర్వాసిత గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో 4,084 కుటుంబాలు జీవిస్తున్నాయి. ముంపు గ్రామాలకు సంబంధించి 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్యాకేజీని నిర్దేశించింది. గిరిజనులకు రూ.6.86 లక్షలు, గిరిజనేతరులకు రూ.6.36 లక్షల చొప్పున ప్యాకేజీ ప్రకటించినా అప్పట్లో జమచేయలేదు. 2019 ఎన్నికల వేళ ప్యాకేజీ రూ.పది లక్షలు ఇస్తామని వైసిపి ప్రకటించింది. అధికారంలోకి వచ్చినా దీనిని అమలు చేయలేదు. గతేడాది జరిగిన ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2015లో నిర్ణయించిన పరిహారాన్ని మాత్రమే నిర్వాసితుల ఖాతాల్లో జమచేస్తోంది.

ఉన్నత విద్యా సంస్థల్లో

కుల వివక్షపై చర్యలేవీ?

- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం కోర్టు ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని ఉన్నత విద్యా సంస్థ (హెచ్ఇఐ)ల్లో కుల వివక్షను అంతమొందించేందుకు తీసుకున్న చర్యల గురించి తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కుల వివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్న హైదరాబాద్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల తల్లి రాధికా వేముల, ముంబయి యువ వైద్యురాలు పాయల్ తాడ్వీ తల్లి అబేదా సలీం తడ్వీలు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిఐఎల్) శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. ఉన్నత విద్యాసంస్థల్లో సమాన అవకాశాల సెల్‌ల ఏర్పాటుకు సంబంధించి దేశంలోని అన్ని యూనివర్సిటీల నుంచి సమాచారాన్ని సేకరించి సమర్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)ని ఆదేశించింది. దీంతోపాటు కుల వివక్షకు సంబంధించి ఇప్పటి వరకు ఎన్ని ఫిర్యాదులొచ్చాయి, ఆ ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కూడా ధర్మాసనం ఆదేశించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్, న్యాయవాది దిషా వాడేకర్ వాదనలు వినిపిస్తూ.. ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను అరికట్టేందుకు సమానత్వ చట్టం-2012లోని నిబంధనలను అమలు చేయడంలో యుజిసి ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. యుజిసి నిర్లక్ష్యం వల్ల క్యాంపస్‌లలో కుల వివక్ష పెరిగి, విద్యార్థుల ఆత్మహత్యకు దారితీస్తోందని తెలిపారు. ఇందుకు సంబంధించిన కొన్ని గణాంకాలను ఉదహరించారు. ఐఐటిల్లో 2004 నుంచి 2024 వరకు 115 ఆత్మహత్యలు జరిగాయని, ఇది చాలా ఆందోళనకరమైన పరిణామమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 820 విశ్వవిద్యాలయాల్లో (సెంట్రల్/ స్టేట్ /డీమ్డ్), ఎన్ని సమాన అవకాశాల సెల్‌లను ఏర్పాటు చేశాయి? ఏర్పాటు చేస్తే ఈ కేసుల పరిస్థితేంటి? 2012లో తీసుకొచ్చిన నిబంధనల అమలుకు సంబంధించి యుజిసి పర్యవేక్షణ ఏమిటి? అని ప్రశ్నించారు. యుజిసి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. నిపుణుల కమిటీల సిఫార్సుల ఆధారంగా విద్యాసంస్థల్లో కులవివక్షను నిరోధించడానికి కొన్ని కొత్త నిబంధనలను రూపొందించినట్లు తెలిపారు. ఆ నిబంధనల కాపీని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సున్నితమైన అంశాన్ని క్రమపద్ధతిలో పరిష్కరించాలని నొక్కి చెప్పారు. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. విచారణను నాలుగు వారాలపాటు వాయిదా వేసింది.

22ఎ కింద 1.88 కోట్ల ఎకరాలు

- నిషేధం ఎత్తివేతకు స్పెషల్ డ్రైవ్
- సంక్రాంతి తర్వాత కొత్త పాస్ పుస్తకాలు
- 20 నుంచి భూముల రీ సర్వే : మంత్రి అనగాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నిషేధిత భూముల జాబితా (22ఎ) కింద నేటికీ 1.88 కోట్ల ఎకరాల భూములు ఉన్నాయని, ఇందులో ఎండోమెంట్‌తో పాటు అన్ని రకాల భూములున్నాయని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళగిరి సిసిఎల్ఎ కార్యాలయంలో శుక్రవారం జోన్-2, జోన్-3లకు సంబంధించి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రీజినల్ సదస్సు నిర్వహించారు. సదస్సులో మంత్రి అనగాని మాట్లాడుతూ.. 22ఎ భూముల సమస్య సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. వాన్‌పిక్ భూముల విషయంలో కూడా కొంత 22ఎ సమస్య ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22ఎ కింద ఏ కేటగిరీ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి? ఇందులో ప్రభుత్వ భూమి ఎంత? ప్రైవేటు భూమి ఎంత? దేవాదాయ భూమి ఎంత? వక్ఫ్‌బోర్డు ఎంత? వివాదాల్లో ఉన్న భూమి ఎంత అనే వివరాలను మూడు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించినట్లు మంత్రి అనగాని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ యజమానులు ఇబ్బంది పెట్టేందుకు వారి భూములను లాక్కునేందుకు నిషేధిత జాబితాలో భూములను చేర్చారని ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చే అర్జీల పరిష్కరించడంలో మొక్కుబడిగా పనిచేయడం మానుకోవాలన్నారు. పరిష్కరించగలిగిన అర్జీలను కూడా పరిష్కరించడం లేదని, ఈ విషయంలో సిఎం చాలా సీరియస్‌గా ఉన్నారన్నారు. ఈ నెల 20 నుంచి భూముల రీ సర్వే మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్‌గా సర్వే నిర్వహిరన్నారు.

రెవెన్యూ అధికారుల సదస్సులో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖ పనితీరు చాలా అసంతృప్తికి గురిచేస్తోందన్నారు. రెవెన్యూశాఖకు ప్రస్తుతం సర్జరీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు ట్రెడ్‌మిల్‌పై పరుగెడుతున్నట్లుగా ఉందని, అక్కడే ఉంటున్నారే కానీ గమ్యం చేరడం లేదన్నారు.

సదస్సు అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడారు. జిఓ నెంబరు 596 అంశం క్లిష్టమైన అంశాలపై రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, మైనార్టీ శాఖల మంత్రులతో కలిసి ఒక కమిటీగా చర్చించాల్సి ఉందన్నారు. త్వరలో మంత్రుల సబ్‌కమిటీని వేస్తారన్నారు. సమస్యను పరిష్కరించకుండా ఆటోమెటిక్‌గా డీమ్డ్ టు బి అప్రూవ్డ్ అయ్యే విధంగా కొందరు మిగతా 7లో

అల్లు అర్జున్‌కు రెగ్యులర్ బెయిల్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సినీనటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ.50 వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాలని, పోలీసుల విచారణకు సహకరించాలని, ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని, సాక్షులను ప్రభావితం చేయొద్దని షరతులు విధించింది. 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయనను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

అదానికి 'విద్యుత్ శాఖ భవన్'!

- విశాఖ నడిబొడ్డున 2.20 ఎకరాలపై కార్పొరేట్ కన్ను
- 20 అంతస్తుల భవన నిర్మాణానికి రంగం సిద్ధం
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న టిడిపి కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

అదాని స్మార్ట్ మీటర్ల వ్యాపారానికి విశాఖను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అడ్డాగా మార్చేందుకు రంగం సిద్ధం చేసింది. నగరం నడిబొడ్డునగల గ్రీన్‌పార్క్ హోటల్ ఎదురుగా రోడ్డు పక్కనగల సుమారు 2.20 ఎకరాల స్థలంలోని ఎపి ఇపిడిసిఎల్ సూపరింటెండెంట్ సర్కిల్ ఆఫీసర్ కార్యాలయ భవన సముదాయం (విద్యుత్‌శాఖ భవన్)ను అదానికి కట్టబెట్టేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నగరం నడిబొడ్డునగల ఈ స్థలం విలువ సుమారు రూ.100 కోట్లకుపైగా ఉంటుంది. ప్రస్తుతమున్న ఇక్కడ ఉన్న రెండు అంతస్తుల భవనంలో విద్యుత్ శాఖ కార్యకలాపాలు చేపడుతున్నారు, ఈ భవనాన్ని నేలమట్టం చేసి సుమారు 20 అంతస్తుల (20 స్టోరీడ్) భవన సముదాయాన్ని అదాని నిర్మించనున్నారు అందులో ఒకటో, రెండో ఫ్లోర్‌లు ఎపిఇపిడిసిఎల్‌కు ఇచ్చి, మిగిలిన అన్ని ఫ్లోర్లనూ స్వాధీనం చేసుకోనున్నారు. అదాని స్మార్ట్ మీటర్లు, ఇతర కార్యకలాలకు ఈ భవనాలను వినియోగించుకోనున్నారు. ఈ ఒప్పందం పట్ల విద్యుత్ సర్కిల్ కార్యాలయ ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అదానికి డెవలప్‌మెంట్‌కు ఈ భవన సముదాయాలన్నింటినీ ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వీరు బాహాటంగా చెబుతున్నారు. కొత్తగా కట్టనున్న భవనంలో ఇపిడిసిఎల్ ఒకటో, రెండో ఫ్లోర్లు ఇచ్చే అవకాశముందని, లేకపోతే బీచ్‌రోడ్డు సమీపాన సాగర్ నగర్‌లో నిర్మాణం జరుగుతోన్న విద్యుత్ భవన్‌లోకి తమను మార్చే అవకాశముందని అంటున్నారు. అదానితో రాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల రద్దు కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడేందుకు పిలుపునిచ్చిన చంద్రబాబు, లోకేష్, జనసేన అధినేత పవన్... 2024లో అధికారంలోకి వచ్చాక అదానికి సాగిలపడుతున్నారు.

విశాఖలోని 'విద్యుత్‌శాఖ భవన్' ఇదే

చకాచకా ఫైళ్ల కదలిక

రాష్ట్రంలో కీలక నగరంగా విశాఖ ఉంది. తూర్పు తీరంలో రెండు పోర్టులు, నౌకా నిర్మాణ కేంద్రం, స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వ రంగ పరిశ్రమలకు నిలయంగా ఉన్నందున విశాఖను అదాని వ్యాపార విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంగా భావిస్తున్నాయి.

అదానికి రాష్ట్రాన్ని కట్టబెట్టేందుకు చంద్రబాబు ప్రభుత్వంతోనూ చకాచకా ఫైళ్లు కదులుతున్నాయి.

స్మార్ట్ మీటర్ల వివరాలు

రాష్ట్ర ప్రభుత్వంతో కాంట్రాక్టు నేపథ్యంలో అదాని స్మార్ట్ మీటర్లు ఎపిఇపిడిసిఎల్ పరిధిలో 72 లక్షలు, ఎపిఎస్‌పిడిసిఎల్‌లో 73 లక్షలు, ఎపిసిపిడిసిఎల్ పరిధిలో 52 లక్షలు రానున్నాయి. వీటి ఏర్పాటును రైతులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విద్యుత్ ఛార్జీల భారంతో ప్రజలు తీవ్ర అవస్థల పాలవుతున్నారు. స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసుకున్నా, మన రాష్ట్రం మాత్రం కొనసాగిస్తోంది.

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ రూల్స్ విడుదల

న్యూఢిల్లీ : డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ - 2023 నిబంధనల అమలుకు సంబంధించిన ముసాయిదా కేంద్రప్రభుత్వం శనివారం విడుదల చేసింది. ఈ చట్టం 14 మాసాల కిందటే ఆమోదించినా నిబంధనలను ఇప్పటివరకూ రూపొందించలేదు. ముసాయిదాపై ఫిబ్రవరి 18 వరకూ ప్రజల అభిప్రాయాలను తీసుకుంటారు. డేటా సేకరించేటప్పుడు వినియోగదారులకు అందించాల్సిన నోటీసు స్వభావాన్ని ముసాయిదా నియమాలు పేర్కొంటున్నాయి. కొన్ని ప్రమాణాలకు లోబడి, ప్రభుత్వం, సంబంధిత శాఖలు సమాచారాన్ని సేకరించవచ్చునని ముసాయిదా తెలిపింది. స్టాటిస్టికల్ అవసరాల కోసం సమాచార సేకరణకు మినహాయింపునిచ్చింది. పిల్లల వ్యక్తిగత సమాచారం తీసుకోవాల్సి వస్తే ముందుగా లేదా ఆన్‌లైన్‌లో తల్లిదండ్రుల సమ్మతిని తీసుకోవాలని స్పష్టం చేసింది. ముసాయిదాలో జర్నలిస్టుల భావ ప్రకటనా స్వేచ్ఛకు ఆటంకం కలిగించే కొన్ని నిబంధనలున్నాయి. వ్యక్తిగత డేటా భారత భూభాగం వెలుపలకు బదిలీ చేయబడదు. 2023లో ఉన్న చట్టంలో ఆమోదించబడిన పెనాల్టీ ప్రస్తావన ఈ ముసాయిదాలో లేదు. గరిష్టంగా జరిమానా విధించే నిబంధన ఉంది.

కుప్పకూలిన కన్వేయర్ స్ట్రక్చర్

- స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్‌ల్లో ఉత్పత్తిపై ప్రభావం
- ఉక్కు యాజమాన్య నిర్వహణా లోపమే కారణం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సింటర్ ప్లాంట్ ఎస్ఎంబి ఏరియాలోగల కన్వేయర్ ఎ 1, ఎ2 స్ట్రక్చర్ శుక్రవారం కుప్పకూలింది. ఆ సమయంలో కింద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదం వల్ల బ్లాస్ట్ ఫర్నేస్‌ల్లో ఉత్పత్తి నాలుగు రోజుల వరకూ నిలిచిపోయే అవకాశముంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ కుట్రలతో అంతంతమాత్రంగా ఉన్న విశాఖ ఉక్కు ఉత్పత్తి మరింత దిగజారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సరైన మెయింటినెన్స్ లేకనే ఈ ప్రమాదం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారు. ఉక్కు యాజమాన్యమే దీనికి పూర్తి బాధ్యత వహించాలంటున్నారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలని కేంద్ర బిజెపి నిర్ణయించిన తర్వాత కర్మాగారంలో మెయింటినెన్స్ పట్ల ఏ మాత్రమూ శ్రద్ధ చూపడంలేదని, నిర్వహణ కోసం రూపాయి కూడా కేటాయించడంలేదని పేర్కొన్నారు. ఉన్న కార్మికుల సంఖ్యను తగ్గించేస్తుండటం వల్ల ఇటువంటి ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయన్నారు. కన్వేయర్ స్ట్రక్చర్ కూలిన ప్రదేశాన్ని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, నాయకులు శ్రీనివాసరాజు తదితరులు సందర్శించారు.

కన్వేయర్ స్ట్రక్చర్ కూలిన దృశ్యం

మోడీ జపంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

తిరువూరులో భారీ ప్రదర్శన, బహిరంగ సభలో వి శ్రీనివాసరావు

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ ప్రారంభం

ప్రజాశక్తి- తిరువూరు, విజయవాడ

ప్రధాని మోడీ జపంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీ జపం చేస్తూ ప్రజలను వంచిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ శుక్రవారం తిరువూరులో ప్రారంభమైంది. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఫ్యాక్టరీ సెంటర్ కూడలిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న పదిన్నరేళ్లలో మోడీ మన రాష్ట్రానికి అరచేతిలో వైకుంఠం చూపారన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తామని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, మహిళలకు రక్షణ కల్పిస్తామని, అవినీతిని నిర్మూలించి ప్రతి ఒక్కరి అకౌంట్లో రూ.10 లక్షలు వేస్తానని. ఇలా అనేక రకాల వాగ్దానాలు చేశారని, ఏ ఒక్కటీ అమలు చేయలేదని వివరించారు. ప్రత్యేక హోదా ఇస్తానని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రభాగాన నిలబెడతానని చెప్పిన మోడీ... గత పదిన్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాకపోగా, ఉన్న పరిశ్రమలను మూసివేస్తూ కార్మికుల పొట్టకొడుతున్నారని వివరించారు. త్వరలో విశాఖకు వస్తున్న ప్రధాని మోడీని ప్రజలు విశాఖ ఉక్కుపై ముక్తకంఠంతో నిలదీయాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించొద్దని, రాష్ట్రానికి ఇచ్చిన వాగ్దానాల అమలుకు డిమాండ్ చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలాగే చంద్రబాబు... మోడీ సేవలో తరిస్తున్నారని, ఇది రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రకృతి సంపదనంతా అదాని, అంబానిలకు కట్టబెడుతున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం అంబానికి ఐదు లక్షల ఎకరాల భూమిని కట్టబెట్టేందుకు నిర్ణయించిందని, దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. జగన్ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడమే కాకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తోందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గొంతుచించుకున్న చంద్రబాబు... అధికారంలోకి వచ్చాక ఆ విధానాలనే అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారం జగన్ పాపమేనని చెబుతున్న చంద్రబాబు, టిడిపి కూటమి పెద్దలు...ఆ పాపాలను ఎందుకు వదిలించుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ.16 వేల కోట్ల విద్యుత్ భారాలను ప్రజలపై మోపారని తెలిపారు. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండని ప్రతిపక్షంలో ఉండగా పిలుపునిచ్చిన నారా లోకేష్....నేడు ఆ స్మార్ట్ మీటర్లనే టిడిపి కూటమి ప్రభుత్వం ఎందుకు పెడుతోందని ప్రశ్నించారు. రాష్ట్ర రాజధానికి భూములిచ్చిన రైతులు త్రిశంకు స్వర్గంలో ఉన్నారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో తెలియడంలేదన్నారు. ఈ ప్రాజెక్టు నిర్వాసితులైన లక్షలాది కుటుంబాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నాయని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వ చెప్తోందని, గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నమ్మి ప్రస్తుత విద్యా సంవత్సరంలో అప్పులు చేసి చదివిస్తోన్న విద్యార్థుల తల్లిదండ్రుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ వాగ్దానాల అమలుపై ప్రభుత్వానికి ఇంకా స్పష్టత లేదన్నారు. వాగ్దానాల అమలుపై దృష్టి పెట్టకుండా విజన్-2047 పేరుతో ప్రజలను మరోసారి మోసగించేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర సీనియర్ నాయకులు బిఆర్.తులసీరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో జరిగిన భారీ ప్రదర్శనలో అగ్రభాగాన సాగుతున్న సిపిఎం నేతలు వి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబూరావు, డి.వి.కృష్ణ తదితరులు

కానరాని 'సూపర్ సిక్స్'

విజన్-2047 కార్పొరేట్ల కోసమే

జమిలి ఎన్నికలు అత్యంత ప్రమాదకరం

సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా మహాసభలో వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు గడిచినా సూపర్ సిక్స్ పథకాలు అమలుకు నోచుకోలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. అబద్దాలు చెప్పి అధికారం చేపట్టిన చంద్రబాబు ప్రజల శ్రేయస్సును వదిలి కార్పొరేట్లకు అనుకూలంగా పాలన సాగిస్తున్నారన్నారు. విజన్-2047 కార్పొరేట్ల కోసమేనని, దీనివల్ల సామాన్య ప్రజానీకానికి ఎటువంటి ప్రయోజనం ఉండదని తెలిపారు. సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా 26వ మహాసభ ప్రారంభం సందర్భంగా భీమవరం పట్టణంలో శుక్రవారం భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. తొలుత కొత్త బస్టాండ్ వద్దనున్న కేశవరావు హైస్కూల్ నుంచి ప్రారంభమైన ప్రజాప్రదర్శన అంబేద్కర్ చౌక్ మీదుగా పాత బస్టాండ్ వరకూ సాగింది. అక్కడ అల్లూరి సీతారామరాజు ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షతన జరిగిన సభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. మోడీ పాలనలో ప్రజలకు ఏ మేలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కనీస మద్దతు ధరల చట్టం తీసుకొస్తామని చెప్పి మోసం చేశారన్నారు. సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని, రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానిస్తే ప్రధాని మోడీ స్పందించకపోవడం దారుణమన్నారు. జమిలి ఎన్నికలతో ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. జమిలి ఎన్నికలు వస్తే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన విజన్-2047 కేవలం కార్పొరేట్ల కోసమే అని విమర్శించారు. దీని వల్ల రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం ఉండదని తెలిపారు. రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలు అతి తక్కువ లీజుకు అదానికి కట్టబట్టేలా కేబినెట్ నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటన్నారు. అదే విజన్‌లో రైతులు, శ్రామికులు, కార్మికులు, ఉద్యోగులు, పేదలు లేరా? అని ప్రశ్నించారు. సెంటు స్థలం లేక పేదలు ఇబ్బందులు పడుతుంటే.. లక్షలాది ఎకరాలు అంబానికి, అదానికి కట్టబెట్టాలని ఆలోచన చేయడం దుర్మార్గమన్నారు. ప్రపంచమంతా అదాని అవినీతిపై మాట్లాడితే చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్ నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఆరు నెలల కాలంలో రూ.15 వేల కోట్ల మేర విద్యుత్ భారం మోపిందని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజల జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయన్నారు. వ్యవసాయ కార్మికులు, పేదలు అభివృద్ధి చెందాలంటే భూపంపిణీ ఒక్కటే మార్గమని తెలిపారు. వామపక్షాలు, లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టి జిల్లాలో సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. పచ్చని పశ్చిమగోదావరి జిల్లా కాలుష్య గోదావరిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టాలని డిమాండ్ చేశారు. చించినాడ బ్రిడ్జికి, ఆక్వా యూనివర్సిటీకి అల్లూరి పేరు పెట్టాలని కోరారు. సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, చింతకాయల బాబూరావు, బి.వాసుదేవరావు, కేతా గోపాలన్, పివి.ప్రతాప్, కర్రి నాగేశ్వరరావు, డి.కల్యాణి, సీనియర్ నేతలు కె.రాజారామ్మోహన్‌రాయ్, జుత్తిగ నరసింహామూర్తి, పి.పూర్ణ, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ పాల్గొన్నారు.

భీమవరం బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

సావిత్రిభాయి ఫూలే సేవలు స్ఫూర్తిదాయకం

- మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సావిత్రిభాయి ఫూలే సేవలు స్ఫూర్తిదాయకమని బిసి సక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సావిత్రిభాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి, డైరెక్టర్లు శొంఠి శివరామప్రసాద్, వెంకన్న మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత

ఉద్యోగుల సంక్షేమం కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యత అంశమేనని మంత్రి ఎస్ సవిత అన్నారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎపి బిసి, ఒబిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ కేలండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విఠల్, ప్రతినిధులు ఏసురాజు, ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న 46 వేల క్లెయిములకు నిధులు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఐ కోరింది. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ శుక్రవారం లేఖ రాశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2006లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేశారని, 2019 వరకూ భవన నిర్మాణ కార్మికులకు పలు సంక్షేమ పథకాలు అమలయ్యాయని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో జిఓ 17తో కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులన్నీ ప్రభుత్వం ఇతర అవసరాలకు దారి మళ్లించిందన్నారు. గత ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సక్రమంగా పని చేయిస్తామని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చినందున, జిఓ 17ను తక్షణమే రద్దు చేసి పెండింగ్‌లో ఉన్న క్లైములకు నిధులు విడుదల చేయాలని కోరారు.

కుప్పంకు రూ.76 కోట్లు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి శుక్రవారం వేర్వేరు ఖాతాల్లో రూ.76 కోట్లు విడుదల చేశారు. కుప్పం పట్టణాభివృద్ధి విభాగానికి రూ.42 కోట్లు, రోడ్లు బాగు చేసేందుకు రూ.34 కోట్లు విడుదల చేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

భావ ప్రకటనా స్వేచ్ఛ పై దాడిని ఖండిస్తున్నాం : సంగమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడిని సంగమం తీవ్రంగా ఖండించింది. ప్రగతిశీల రచయితల కళాకారుల సంఘాల లౌకిక ప్రజాస్వామిక వాదుల ఉమ్మడి వేదిక- విజయవాడ, హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ పుస్తక మహోత్సవం ఆఖరి రోజైన 29వ తేదీ ఆదివారం వీక్షణం పత్రిక వారి అంగడిపై దాడి చేసి హైదరాబాద్ వారు ప్రచురించిన 'తిరుపతి బాలాజీ బౌద్ధ క్షేత్రమే!' అనే పుస్తకం ఎందుకు అమ్ముతున్నారు? అంటూ ఓ వ్యక్తి దాడికి దిగడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనిని భావ ప్రకటనా స్వేచ్ఛపైనా.. పుస్తక విక్రేతలు, రచయితలు, అనువాదకులు, ప్రచురణకర్తలు, ముద్రాపకుల హక్కులపైనా దాడిగా సంగమం భావిస్తోందని పేర్కొన్నారు. 'తిరుపతి బాలాజీ బౌద్ధ క్షేత్రమే!' అనే పుస్తకాన్ని మరాఠీ భాషలో 1991లోనే రచయిత జమునా దాస్ తొలిసారిగా వెలువరించారని వివరించారు. ఇది చర్చోపచర్చలను సృష్టించిందని తెలిపారు. ఈ పుస్తకం తెలుగులోకి అనువాదమైన తర్వాత హైదరాబాదు పుస్తక మహోత్సవంలో అనేకమంది పుస్తక విక్రేతలు అమ్మకానికి స్వీకరించారని పేర్కొన్నారు. రచయితలు, ప్రచురణకర్తలు, ముద్రాపకులు, విక్రేతలు, పుస్తక మహోత్సవ కమిటీలతో సహా ప్రతి ఒక్కరూ ఈ తరహా దాడులను ఖండించాలని కోరారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం

నేటి నుంచి అమల్లోకి

- ఇంటర్ విద్యార్థులకు కళాశాలల్లోనే ఆహారం
- పాయకాపురంలో ప్రారంభించనున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శనివారం ప్రారంభించనున్నారు. విజయవాడలోని పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ పథకం అమలు కానుంది. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 398 కళాశాలలకు సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉండటంతో పాఠశాలల్లోనే భోజనం తయారుచేయనున్నారు. మిగిలిన 77 కళాశాలలకు కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఈ పథకం అమలు కోసం ఈ ఏడాదికి రూ.27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరానికి రూ.85.84 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అలాగే వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేస్తున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. జాతీయ విద్యావిధానం-2020కు అనుగుణంగా కొత్త పాఠ్య ప్రణాళిక అమలుకు రాష్ట్రస్థాయి సబ్జెక్ట్ కమిటీ కసరత్తు చేస్తోంది. 353 హైస్కూల్ ప్లస్ స్కూళ్లలో నడుస్తున్న కళాశాలల పనితీరును మెరుగుపర్చేందుకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్య పరిధిలోకి తీసుకురానున్నారు.

ఎపి మేకర్ ల్యాబ్ ఆన్‌వీల్స్ వాహనం పరిశీలన

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఇన్ఫోసిస్ సహకారంతో ఎపి మేకర్ ల్యాబ్ ఆన్‌వీల్స్‌ను ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహనాన్ని మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని తన నివాసంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డి జి గణేష్‌కుమార్, నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి ఫూలేకు నివాళి

సావిత్రిభాయి ఫూలే జయంతి సందర్భంగా మంత్రి లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిభాయి అని పేర్కొన్నారు. 'మనకున్నది ఒకే ఒక శత్రువు, ఆ శత్రువే అజ్ఞానం. విద్యావంతులమై ఆ శత్రువును తుదముట్టించడమే మన లక్ష్యం' అని ఆమె నినదించారని అన్నారు. అనుకున్న లక్ష్య సాధన కోసం చివరి శ్వాస వరకు శ్రమించిన సామాజిక పోరాట యోధురాలు సావిత్రిభాయి స్ఫూర్తిని కొనసాగించడమే ఆమెకు అర్పించే ఘన నివాళి అని పేర్కొన్నారు.

పేపర్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ

- అడిషనల్ సెక్రటరీకి సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజమహేంద్రవరం పేపర్ మిల్లు కార్మికులకు అన్యాయం జరగనివ్వబోమని, వారందరికీ న్యాయం చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ వేయాలని అడిషనల్ సెక్రటరీ కార్తికేయ మిశ్రాను ఆదేశించినట్లు బిజెపిఒక ప్రకటనలో తెలిపింది. పేపర్ మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజమహేంద్రవరం ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి నేతృత్వంలో టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి సిటీ, రూరల్, రాజానగరం ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల రామకృష్ణ శుక్రవారం సిఎం చంద్రబాబును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సమస్య గురించి సభ్యులను సిఎం అడిగి తెలుసుకున్నారని బిజెపి రాష్ట్ర కార్యాలయం విడుదలజేసిన ప్రకటన పేర్కొంది. గత ప్రభుత్వం వేతన ఒప్పందంపై జాప్యం చేస్తూ వచ్చిందని, గతంలో జెసిఎల్, ప్రజా ప్రతినిధుల సమక్షంలో వేతన ఒప్పందంపై చర్చలు జరిగాయని వివరించింది. డిసెంబరు 24న జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగిన సమావేశంలో రూ.3,500లకు మించి జీతం పెంపు చేయడం తమ చేతుల్లో లేదని మేనేజ్‌మెంట్ తేల్చేసిందని తెలిపింది. ఈ నేపథ్యంలో స్పందించిన చంద్రబాబు పేపర్ మిల్లు యాజమాన్యం తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు పేర్కొంది.

స్టీల్‌ప్లాంట్ ఎల్‌ఎంఎం పార్కులో సమావేశమైన నాయకులు

ప్రధాని పర్యటన సందర్భంగా 'ఉక్కు' నిరసనలు

- నేటి నుంచే ప్రారంభం

ప్రజాశక్తి - ఉక్కునగరం

ఈ నెల 8న విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నిరసనలకు పిలుపునిచ్చింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను నిలుపుదల చేయాలంటూ తలపెట్టిన ఈ ఆందోళనలను జయప్రదం చేయాలని కోరింది. స్టీల్‌ప్లాంట్ ఎల్‌ఎంఎం పార్కులో ఈ మేరకు శుక్రవారం సమావేశం నిర్వహించి కార్యాచరణను వెల్లడించింది. అందులో భాగంగా ఈ నెల 4వ తేదీ ఉదయం 9:15 నుంచి 10:15 గంటల వరకు స్టీల్ హెచ్‌ఒడిల కార్యాలయాల వద్ద ధర్నా చేసి వినతిపత్రాలు ఇవ్వనున్నారు. 5న ఉదయం 8 గంటలకు అన్ని ఉక్కు నిర్వాసిత కాలనీల్లో నిరసనలు తెలపనున్నారు. వీటిలో మిగతా కార్మిక సంఘాలూ పాల్గొననున్నాయి. 6న ఉదయం 8:30 గంటలకు కూర్మన్నపాలెంలోని ఉక్కు దీక్షా శిబిరం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించనున్నారు. 7న ఉదయం 8 గంటల నుంచి 36 గంటల నిరాహార దీక్షా కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, అధ్యక్షులు వైటి.దాస్, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

ఇక తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు

- సాధారణ పరిపాలనశాఖ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉత్తర్వులు ఇక నుంచి తెలుగులో విడుదల కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విడుదల చేసే జిఓలను తెలుగులోనూ ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలనశాఖ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ శుక్రవారం జిఓ విడుదల చేశారు. దేశంలో మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో 95 శాతం మంది తెలుగు మాట్లాడుతున్నారని, ఈ భాషకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. ప్రభుత్వ పనితీరులో ఉత్తర్వులు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రభుత్వ నిర్ణయాలు, సూచనలు, విధానాలు నిబంధనలను తెలియజెప్పడానికి ఇవి అధికారిక సాధనాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంగ్లీషులో విడుదల చేస్తున్నామని, అలాగే తెలుగులోనూ విడుదల చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రత్యేకంగా భాషా ప్రయుక్తంగా ఏర్పడిన రాష్ట్రంలో తెలుగు భాష సమగ్రతకు తోడ్పడుతుందని వివరించారు. తెలుగు భాష సంస్కృతి, వారసత్వం గౌరవించడం, సమగ్రత ను ప్రోత్సహించడం కోసం అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు ఇక నుండి తెలుగు, ఇంగ్లీషులోనూ విడుదల చేయాలని తెలిపారు. మొదట ఇంగ్లీషు విడుదల చేస్తే ఒకటి రెండు రోజుల్లో దాని తెలుగు ప్రతిని అప్‌లోడ్ చేయాలని, మొదటి తెలుగు ప్రతిని విడుదల చేస్తే ఒకటి రెండు రోజుల్లో ఇంగ్లీషు ప్రతిని అప్‌లోడ్ చేయాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు.

ఎన్‌టిఆర్ వైద్య సేవలో బీమా విధానం

- రూ.2.50 లక్షల లోపు క్లైయిమ్స్‌కు అమలు
- మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకంలో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం అమలు కానుందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీనివల్ల 1.43 కోట్ల కుటుంబాల్లోని 4.30 కోట్ల మంది పేదలకు ఉచితంగా ఏడాదికి రూ.25 లక్షల వరకూ వైద్య సాయం అందుతుందని చెప్పారు. సచివాలయంలో పబ్లిసిటి సెల్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హైబ్రిడ్ విధానంలో బీమా, కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్, రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ వైద్య సేవ అనుసంధానమవుతాయని తెలిపారు. ప్రముఖ బీమా సంస్థలను వైద్య సేవ కార్యక్రమంలో నిమగ్నం చేసి పనితీరు మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విధానం వల్ల రూ.2.50 లక్షల లోపు ఉచిత వైద్య సేవలు ఉండవని, ట్రస్ట్ విధానం నుంచి బీమా విధానంలోకి మారుస్తున్నారంటూ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. రూ.2.5 లక్షల లోపు క్లైయిమ్స్ కోసం బీమా పద్ధతిలోకి మారాలని నిర్ణయించినట్లు చెప్పారు.

అనేక రాష్ట్రాల్లో పరిశీలించిన తరువాతే నూతన విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. వైద్య సేవల్లో 90 శాతం క్లైయిమ్‌లు రూ.2.50 లక్షల లోపే ఉంటున్నట్లు పేర్కొన్నారు. అందువల్ల రూ.2.50 లక్షల వరకూ బీమా సంస్థలు, ఆపై రూ.25 లక్షలు వరకూ ఎన్‌టిఆర్ ట్రస్ట్ భరించేలా నిర్ణయించినట్లు చెప్పారు.

1.43 కోట్ల కుటుంబాలకు ముందుగానే ప్రీమియం చెల్లించి కూటమి ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రి-ఆథరైజేషన్ కోసం 24 గంటలు పడుతోందని, దీనికి 6 గంటలకు కుదించేలా బీమా సంస్థలతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఎన్‌టిఆర్ వైద్య సేవకు రూ.4 వేలకోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు, ఎన్‌టిఆర్ వైద్య సేవ సిఇఒ మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రభావతి పిటిషన్‌పై ముగిసిన వాదనలు

ప్రజాశక్తి-అమరావతి

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె రఘురామ కృష్ణరాజు ఫిర్యాదు మేరకు గుంటూరు నగరపాలెం పిఎస్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ గుంటూరు ప్రభుత్వాస్పత్రి గత సూపరింటెండెంట్ నీలం ప్రభావతి పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వాయిదా పడింది. ఈ నెల 10న తీర్పు వెలువరిస్తామని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తనను పోలీసులు చిత్రహింసలు పెట్టినప్పుడు గాయాలు కాలేదని తప్పుడు వైద్య నివేదిక ఇచ్చిన ఆస్పత్రి సూపరింటెండెంట్ హోదాలో ఆ బోర్డుకు ప్రభావతి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించారని రఘురామ ఫిర్యాదులో పేర్కొన్నారు. పరువు ప్రతిష్టను దెబ్బ తియ్యడానికే తప్పుడు కేసులో ఇరికించారని ప్రభావతి తరపు న్యాయవాది వాదించారు. తీవ్ర జాప్యంతో కేసు పెట్టారన్నారు.

వాసుదేవరెడ్డి పిటిషన్ విచారణ నుంచి తప్పకున్న జస్టిస్ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి

మద్యం బాటిళ్లపై అతికించే హై సెక్యూరిటీ హోలోగ్రామ్స్ తయారీ, సప్లయ్ కాంట్రాక్ట్ టెండర్లలో కుంభత్ హోలోగ్రాఫిక్స్, హోలీస్టిక్ ఇండియా లిమిటెడ్, అల్ఫా లేజర్ టెక్‌లను అనుమతించడంపై సిఐడి నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఎపి బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ గత ఎమ్‌డి వాసుదేవరెడ్డి వేసిన పిటిషన్ విచారణ నుంచి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి తప్పుకున్నారు. ఈ కేసును ఎవరు విచారణ చేయాలో సిజె నిర్ణయిస్తారని, ఫైల్‌ను సిజె బెంచ్ ముందుంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

త్వరలో 'ఉచిత బస్సు' ప్రయాణం

హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

కర్ణాటకలో పర్యటిస్తున్న మంత్రివర్గ ఉపసంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణ హామీని త్వరలో నెరవేరుస్తామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి శుక్రవారం కర్ణాటకలో పర్యటించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. మహిళలకు ఫ్రీ బస్ స్కీమును ఉచితంగా అమలు చేస్తున్న నేపథ్యంలో సిఎంను అభినందించారు. అక్కడ నుండి బెంగళూరులోని శాంతినగర్ బస్ డిపోను సందర్శించారు. బస్ ఎక్కి ప్రయాణికులతో ముచ్చటించారు. ఉచిత బస్సు ప్రయాణం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సూపర్‌సిక్స్‌లో కీలకమైన ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఎటువంటి లోటుపాట్లు రాకూడదనే ఉద్దేశంతోనే ముందుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్మార్ట్ టికెట్ విధానం గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. పథకం అమలు తీరుపై అక్కడి అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పరిశీలించామని చెప్పారు. దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను త్వరలోనే ముఖ్యమంత్రికి అందజేస్తామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి: ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని ఎపిటిఎఫ్ డిమాండ్ చేసింది. డిసెంబర్ నెల జీతాలు ఇప్పటి వరకు రాలేదని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ నెల జీతాలు కొన్ని ఉద్యోగ శాఖలు, పెన్షనర్లకు చెల్లించారని, 2 లక్షల మందిగా ఉన్న ఉపాధ్యాయులకు మాత్రం మంజూరు చేయలేదన్నారు. బ్యాంకు రుణాలు, ఇఎంఐ కటింగ్స్, నూతన సంవత్సర ఖర్చుల రీత్యా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే డిసెంబర్ జీతాలు చెల్లించాలని కోరారు.

మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి? : ఎస్‌టియు
మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేయరా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) ప్రశ్నించింది. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లిస్తామన్న హామీని నిలబెట్టుకోవడం లేదని యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయిశ్రీనివాస్, మల్లు రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాలకు జీతాలను చెల్లించిన తరువాతనే ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు ప్రక్రియ చేపడుతోందని, ఇది సరైన విధానం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వ బీమా సంస్థ ఎపిజిఎల్ఐ, పిఎఫ్‌లో పొదుపు చేసుకున్న సొమ్మును అత్యవసరాలకు లోన్లు పెట్టుకున్నా, ఉద్యోగ విరమణ తరువాత గానీ చెల్లించడం లేదని తెలిపారు. 12వ పిఆర్‌సికి సంబంధించిన మధ్యంతర భృతిపై ముఖ్యమంత్రి.. సంఘాలతో చర్చించి ప్రకటించాలన్నారు. సిపిఎస్ రద్దుపై ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి ఫరూక్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
టిడిపి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఛైర్మన్ శావల దేవదత్, వ్యవసాయ కమిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ఫరూక్ అర్జీలు స్వీకరించారు. అనంతరం యార్లగడ్డ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సూపర్‌సిక్స్ అమలు గురించి వైసిపి నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు. వైసిపి పాలనలో నవరత్నాలను ఆరు నెలల్లో ఎన్ని అమలు చేశారో బహిరంగంగా చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా లేదని అసెంబ్లీకి రాలేదని, లోక్‌సభలో ప్రతిపక్ష హోదా లేకపోయినా వైసిపి నలుగురు ఎంపిలు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. సజ్జల దోచుకున్న ప్రైవేట్ ఆస్తులు, ప్రభుత్వ సంపదను కూటమి ప్రభుత్వం కోరలు తీసి కక్కిస్తుందని తెలుగు రైతు విభాగం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సజ్జల... వేలకోట్లకు అధిపతి ఎలా అయ్యారో చెప్పగలరా? అని ప్రశ్నించారు.

కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ

- 5 నుంచి 8 వరకు నిర్వహణ
- సభను జయప్రదం చేయాలి : రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు
- ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ
కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. ఈ నెల 5 నుంచి ప్రారంభమయ్యే మహాసభను సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. కాకినాడలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మహాసభ పోస్టర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాకినాడలోని పిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 5, 6, 7, 8 తేదీల్లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ జరుగుతుందని తెలిపారు. యుటిఎఫ్ స్థాపించి 50 ఏళ్లు అయ్యిందని, ఈ కాలంలో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం పలు పోరాటాలు చేసిందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేసిందని తెలిపారు. అప్రెంటీస్ విధానం రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, కౌన్సిలింగ్ విధానం అమలు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేలు, నెలవారీ ప్రమోషన్లు, పిఆర్‌సిలు, డిఎల సాధనలో యుటిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని వివరించారు. ఒకవైపు ప్రభుత్వ నిర్బంధం ఎదుర్కొంటూనే సమస్యలపై నిరంతరం పోరాటం చేసిందని తెలిపారు. అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి లాంటి ఎందరో త్యాగధనులు నిర్మించిన ఈ సంఘం సమసమాజం స్థాపనే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యా రంగం ద్వారానే సమాజంలో సమానత్వ భావనను పెంపొందించగలమని చెప్పారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవడం, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం నినాదంగా ఈ మహాసభ జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసిందని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కొత్త ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని బాధ్యతగా తీసుకోవాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహనరావు, ఎన్.అరుణకుమారి, ఎస్.కిషోర్‌కుమార్, టి.అన్నారాం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రెండోరోజు నాటికల పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ
భారతీయ, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని కాపాడే లక్ష్యంగా నాటికల పోటీలు, సాహిత్య సదస్సులు, విశిష్ట వ్యక్తులకు గౌరవ పురస్కారాల ప్రదాన కార్యక్రమాలు రెండో రోజు శుక్రవారం కొనసాగాయి. విజయవాడ గవర్నరుపేటలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో ఈ నాటిక పోటీలు అజో - విభొ - కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదికల ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. అజో - విభొ - కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ (యుఎస్ఎ), ఛైర్మన్ డాక్టర్ కెవి రామానుజాచార్యులు, జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్ గుండు నారాయణరావు, తెలుగు డ్రామా నిర్వాహకులు డి.రామకోటేశ్వరరావు, రంగస్థల ప్రముఖులు, సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ వైఎస్ కృష్ణేశ్వరరావు, ఉత్సవాల ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ జి.వి.రంగారెడ్డి, ప్రతినిధి చలసాని కృష్ణప్రసాద్ తదితరులు సమన్వయం చేస్తున్నారు. పలువురు నాటక రంగ, సినీ, సాహిత్య ప్రముఖులు ఉత్సాహపూరిత వాతావరణంలో పాల్గొంటున్నారు. '(అ) సత్యం', అనశ్వరం, 'బ్రహ్మస్వరూపం' నాటిక ప్రదర్శనలు జరిగాయి. అబద్ధమాడితే వచ్చే అనర్థాలే '(అ)సత్యం' ఉదయం నిద్ర లేచిన మొదలు నిద్రకు ఉపక్రమించే వరకూ అనేక పనులు నిర్వహిస్తుంటాం. మంచి, చెడు విచక్షణ ఉండకపోతే సమాజంలో జరిగే అనర్థాలను పట్టిచూపిన నాటిక '(అ)సత్యం'. విశాఖపట్టణానికి చెందిన శ్రీచైతన్య కళాస్రవంతి కళాకారులు ప్రదర్శించారు. మూలకథ సుధా మోదుగు, నాటకీకరణ పిన్నమనేని మృత్యుంజయరావు, దర్శకత్వం పి.బాలాజీనాయక్. "సరిలేరు నీకెవ్వరు" విశిష్ట దళిత సాహిత్య పురస్కార ప్రదానం జరిగింది. డా కోయి కోటేశ్వరరావును అవార్డుతో ఘనంగా సత్కరించారు.

రెండో రోజు మొదటి ప్రదర్శన చైతన్య కళాస్రవంతి ఉక్కునగరం.. విశాఖ వారి అ-సత్యం నాటికలో దృశ్యం

68.6 కిలోల గంజాయి స్వాధీనం

- నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట(కాకినాడ జిల్లా)
గంజాయిని తరలిస్తున్న నలుగురిని కాకినాడ జిల్లా కిర్లంపూడిలో పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 68.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని సిఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి విక్రాంత్‌పాటిల్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద ఈ నెల 1న పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక కారును ఆపేందుకు ప్రయత్నించారు. వారిని ఢీకొంటూ కారు వేగంగా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. వారిలో లోవరాజు అనే కానిస్టేబుల్‌కి తీవ్ర గాయాలవడంతో కాకినాడలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఢీకొని వెళ్లిపోయిన కారు కోసం ఐదు పోలీస్ బృందాలు గాలించాయి. కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో శుక్రవారం కారును గుర్తించారు. అందులో ఉన్న నలుగురు నిందితులను అదుపులో తీసుకున్నారు. నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన తరుణ్ కుమార్, జాహిద్, ముస్తాకీం, మహ్మద్ జాకీర్‌ఖాలుగా గుర్తించామని ఎస్‌పి తెలిపారు. వారు అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయిని కొనుగోలు చేసి ఉత్తరప్రదేశ్‌కి తరలిస్తున్నారన్నారు. ఈ మేరకు నిందితులపై కేసులు నమోదు చేశామన్నారు. వారి నుంచి 68.6 కేజీల గంజాయిని, కారు, నాలుగు మొబైళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

గుంటూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలి

- రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల ఆందోళన
- నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనలను ఉధృతం చేస్తాం
- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-యంత్రాంగం
ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపు, సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. ప్రభుత్వం అంగీకరించిన రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా, ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు, సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ఎన్ఎంఆర్ ఇంజనీరింగ్ కార్మికులకు, క్లాప్ డ్రైవర్లకు, బదిలీ కార్మికులకు జిఒ 36 వర్తింపజేయాలని, రక్షణ పరికరాలు ఇవ్వాలని, సిబ్బంది సెలవు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళనలను తిరిగి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ధర్నాలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచకుండా నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో సమ్మెకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. సమ్మె కాలపు ఒప్పందాలకు సంబంధించిన జిఒల సాధన కోసం జనవరి 10న అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద రిలే దీక్షలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, దాచేపల్లిలో ఆందోళనలు చేపట్టారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. డెత్, రిటైర్మెంట్ కార్మికుల ఖాళీలను వెంటనే భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ముందస్తు నోటీసు ఇవ్వకుండా, నోటి మాటతో అర్థాంతరంగా జివిఎంసి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను నిలుపుదల చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. అనకాపల్లిలోని జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మున్సిపాలిటీల్లో ఆందోళనలు చేపట్టారు. సాలూరు, విజయనగరంలో ధర్నానుద్దేశించి యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్‌వై నాయుడు, ఎ.జగన్మోహన్‌రావు మాట్లాడారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ, ఇచ్ఛాపురం మున్సిపాల్టీలో ధర్నాలు చేశారు. కడప, అన్నమయ్య, తిరుపతి, అనంతపురం, శ్రీ సత్యసాయి, ఏలూరు, పశ్చిమగోదావరి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మున్సిల్ కార్మికులు ఆందోళనలు చేశారు. మున్సిపల్ కమిషనర్లను కలిసి వినతిపత్రాలు అందజేశారు.

మార్చి 12, 13, 14 తేదీల్లో జనసేన ప్లీనరీ

- నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్చి నెల 12, 13, 14 తేదీల్లో పిఠాపురంలో ప్లీనరీ నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ నిర్ణయించారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్లీనరీ సన్నాహకాలపై మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ కోర్ కమిటీ సమావేశం శుక్రవారం మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 12న ఉదయం ప్లీనరీ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం డెలిగేట్స్‌తో సమావేశం ఉంటుందని, 14న బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ప్లీనరీలో వివిధ అంశాలపై చర్చాగోష్టులు ప్రజోపయోగంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, లోకం మాధవి, అరవ శ్రీధర్, బొల్లిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ అందించాం...

- మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - తాళ్లరేవు(కాకినాడ జిల్లా)
గత వైసిపి ప్రభుత్వంలో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆక్సిజన్‌ను అందించగలిగామని మత్స్య శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరంగిలో మత్స్యకారులకు ఒఎన్‌జిసి మంజూరు చేసిన నష్టపరిహారాన్ని శుక్రవారం ఆయన అందించారు. అనంతరం ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. ఒఎన్‌జిసి ద్వారా నష్టపోయిన 23,450 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.63,250 చొప్పున రూ.148.37 కోట్లను అందించామన్నారు. మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుంటుందన్నారు. రాష్ట్రంలో సుమారు 950 కిలోమీటర్ల కోస్తా తీర ప్రాంతంలో అనువైనచోట్ల హార్బర్లు, జెట్టీలు, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సహాయాన్ని రూ.పది వేల నుంచి రూ. 20 వేలకు పెంచామన్నారు.
పాఠశాలలు తెరిచే నాటికి తల్లికి వందనం సొమ్ములు జమవుతాయని తెలిపారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి కింద రూ.2,200 కోట్లు ఖర్చు చేస్తే తాము తల్లికి వందనం కింద రూ.8,500 కోట్లను అందించనున్నామన్నారు. వలలు, బోట్లు, ఇంజన్లను 70 శాతం సబ్సిడీపై అందిస్తామన్నారు. ఈ నెల ఎనిమిదిన ప్రధాని మోడీ విశాఖకు వస్తున్నారని, ఆ రోజు రైల్వే జోన్‌తో పాటూ పలు పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నష్టపరిహారం కోసం గత ప్రభుత్వ హయాంలో టిడిపి పోరాడిందని గుర్తు చేశారు. ఈ పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపి గంటి హరీష్‌మాథూర్, స్థానిక నాయకులు, మత్స్యకార పెద్దలు పాల్గొన్నారు.


చెక్కును అందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

విశాఖ కేంద్ర కారాగారంలో మళ్లీ సెల్‌ఫోన్ కలకలం

ప్రజాశక్తి - ఆరిలోవ (విశాఖపట్నం)
విశాఖ కేంద్ర కారాగారం వరుస ఘటనలతో కొన్ని రోజులుగా వార్తల్లోకి ఎక్కుతోంది. పెన్నా బ్యారక్ వద్దనున్న గార్డెన్‌లోని గొయ్యిలో మంగళవారం రెండు సెల్‌ఫోన్లు లభ్యమైన ఘటనను మరువకముందే శుక్రవారం మరో ఫోన్ దొరికింది. వరుసగా జైలులో ఫోన్లు దొరుకుతుండడంతో కొత్తగా వచ్చిన జైలు అధికారులు విస్మయానికి గురవుతున్నారు. నెల రోజుల క్రితం గంజాయి, ఈ మంగళవారం ఫోన్లు దొరికిన ఘటనలతో ఇటీవల జైలులో తనిఖీలు ముమ్మరమయ్యాయి. కొత్త విశాఖ కేంద్ర కారాగారానికి వచ్చిన పర్యవేక్షణాధికారి ఎం మహేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఉప పర్యవేక్షణాధికారి ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు బృందంగా ఏర్పడి తనిఖీలు చేశారు. నర్మదా బ్యారక్ వద్దగల స్టోర్ రూం మెట్ల కింద గచ్చు తవ్వి ఉండడం వారి కంటపడింది. అక్కడున్న గొయ్యిలో డబుల్ సిమ్స్ వినియోగించుకునే చిన్నపాటి సెల్ ఫోన్ లభ్యమైంది. ఈ విషయమై జైలు అధికారులు ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పుడు దొరికిన ఫోన్‌ను కూడా చాలా రోజుల క్రితమే గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ దాచి ఉంచినట్టు జైలు అధికారులు అనుమానిస్తున్నారు.

'ఆరోగ్యశ్రీ'ని ప్రైవేటుకు అప్పగించొద్దు

- వైసిపి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
ఆరోగ్యశ్రీని తమ స్వార్థం కోసం ప్రైవేట్ బీమా కంపెనీకి అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసిపి నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరోగ్యశ్రీని మంత్రి నారా లోకేష్ సన్నిహితుల బీమా కంపెనీకి కాంట్రాక్టుకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఈ చర్యను విరమించుకోకపోతే తమ పార్టీ ఆధ్వర్యాన ప్రజా ఉద్యమం చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా అందిస్తున్న వైద్యం బాధ్యతల నుంచి తప్పుకునేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ నిర్ణయం తీసుకుందన్నారు.

టిడిఆర్ బాండ్లను విడుదల చేయాలి

- అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
వెరిఫికేషన్ పూర్తయి పెండింగ్‌లో ఉన్న టిడిఆర్ బాండ్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని మున్సిపల్ అధికారులను పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ ఆదేశించారు. టిడిఆర్ బాండ్లపై మంత్రి శుక్రవారం పట్టణాభివృద్ధిశాఖ డైరెక్టర్ కార్యాలయం నుండి రాష్ట్రంలో అన్ని మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపాలిటీల వారీ పెండింగ్‌లో ఉన్న బాండ్లపై చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో బాండ్ల జారీ విషయంలో పెద్దయెత్తున అవకతవకలు జరిగాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విచారణ జరిపిందని తెలిపారు. అక్రమాల నేపథ్యంలో టిడిఆర్ బాండ్లను నిలిపేసిందని పేర్కొన్నారు. అనంతరం ఆన్‌లైన్లో బాండ్ల జారీ ప్రక్రియ ప్రారంభించినా కొన్నిచోట్ల తీవ్ర జాప్యం జరుగుతూ వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 437 బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. అక్రమాలు జరిగినవి మినహా అన్నిటినీ ఇచ్చేయాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 654 దరఖాస్తులు వచ్చాయని, వీటిపై పరిశీలన చేస్తున్నారని తెలిపారు. వాటిని రెండు, మూడు రోజుల్లో జారీచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి కన్నబాబు, డైరెక్టర్ హరినారాయణ, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత తదితరులు పాల్గొన్నారు.

విదేశీ మారకం నిల్వల్లో ఆగని పతనం

- మరో 4.11 బిలియన్ డాలర్లు తగ్గుదల
- ఎనిమిది నెలల కనిష్టానికి క్షీణత

ముంబయి : భారత విదేశీ మారకం నిల్వల పతనం కొనసాగుతోంది. వరుసగా నాలుగో వారంలోనూ క్షీణించాయి. ప్రస్తుత ఏడాది డిసెంబర్ 27తో ముగిసిన వారంలో మారకం నిల్వలు 4.1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.35వేల కోట్లు విలువ) తరిగిపోయి 640.28 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. దీంతో ఎనిమిది నెలల కనిష్టానికి పడిపోయినట్లయ్యిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) శుక్రవారం ఓ రిపోర్ట్‌లో తెలిపింది. అంతకు ముందు మూడు వారాల్లో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 13.7 బిలియన్ డాలర్లు పైగా క్షీణించాయి. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 85 దిగువకు పడిపోవడంతో విదేశీ మారకం నిల్వలపై ఒత్తిడి తీవ్రంగా పెరిగింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల భారీగా తరలిపోవడంతో పాటుగా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో జిడిపి వృద్ధి దాదాపు రెండేళ్ల కనిష్టానికి దిగజారడం, రూపాయి విలువ పడిపోవడం విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.
ఈ ఏడాది సెప్టెంబర్ నెలాఖరులో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి. కేవలం గడిచిన మూడు నెలల్లోనే రూ.5.20 లక్షల కోట్ల విలువ చేసే 65 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడం ఆందోళనకరం. డిసెంబర్ 27 నాటి వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 551.9 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. బంగారం రిజర్వులు 541 మిలియన్ డాలర్లు తగ్గి 66.268 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) వద్ద భారత్ రిజర్వ్ నిల్వలు యథాతథంగా 4.217 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు భారీగా క్షీణించనున్నాయి. దీంతో విదేశీ రుణాలు, వాణిజ్య చెల్లింపులకు కటకట ఏర్పడే ప్రమాదం ఉంది.

రెండు రోజుల ఆనందం ఆవిరి

- సెన్సెక్స్ 720 పాయింట్ల పతనం

ముంబయి : గత కొన్ని రోజులుగా తీవ్ర ఒత్తిడిలో కొనసాగుతున్న దలాల్‌స్ట్రీట్ రెండు రోజుల ఉపశమనం మళ్లీ వారాంతం సెషన్‌లో ఆవిరయ్యింది. బుధ, గురు వారాల్లో రాణించిన సూచీలు.. శుక్రవారం మళ్లీ భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సెన్సెక్స్-30 సూచీ 720.60 పాయింట్లు లేదా 0.90 శాతం నష్టంతో 79,223కు పరిమితమయ్యింది. ఇంట్రాడేలో 80,072-79,147 మధ్య కదలాడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 183.90 పాయింట్లు లేదా 0.76 శాతం కోల్పోయి 24,004 వద్ద ముగిసింది. నిఫ్టీ-50లో 32 స్టాక్స్ నష్టాలను చవి చూశాయి. విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, సిప్లా స్టాక్స్ అత్యధికంగా 2.83 శాతం వరకు నష్టపోగా.. మరోవైపు ఒఎన్‌జిసి, టాటా మోటార్స్, టైటన్, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ లైఫ్ షేర్లు గరిష్టంగా 5.11 శాతం వరకు పెరిగిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటి రంగాల స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి మార్కెట్ల నష్టాలకు ప్రధాన కారణమయ్యాయి. ఆయా రంగాల షేర్లు 1 శాతం మేర నష్టపోయాయి.

మరింత దిగజారిన రూపాయి

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించి.. నూతన రికార్డ్ కనిష్టానికి పడిపోయింది. శుక్రవారం అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ నాలుగు పైసలు పతనమై డాలర్‌తో 85.79 కనిష్ట స్థాయికి దిగజారింది. భారత కరెన్సీ చరిత్రలోనే ఇది మరో అత్యంత కనిష్టం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ బలహీనంగా ప్రారంభమై.. ఇంట్రాడేలో ఏకంగా 85.80 రికార్డ్ కనిష్ట స్థాయిని తాకింది. గురువారం సెషన్‌లోనూ 11 కోల్పోయి 85.75 వద్ద ముగిసింది. డిసెంబర్ 27న ఇంట్రాడేలో 85.80 కనిష్టాన్ని తాకి.. జీవితకాల కనిష్టాన్ని చవి చూసింది. దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, పేలవ ఎగుమతుల తీరు, దిగుమతులు పెరగడం తదితర అంశాలు రూపాయి విలువను క్షీణించేలా చేస్తున్నాయి.

అప్లెక్స్ సోలార్ బ్రాండ్ అంబాసిడర్‌గా రాహుల్ ద్రావిడ్

హైదరాబాద్ : అప్లెక్స్ సోలార్ లిమిటెడ్ తన బ్రాండ్ అంబాసీడర్‌గా ప్రముఖ క్రికెటర్ రాహుల్ ద్రావిడ్‌ను నియమించుకున్నట్లు ప్రకటించింది. తొలిసారి తాము ప్రచారకర్తగా రాహుల్‌ను ఎంచుకున్నామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విని సెహగల్ తెలిపారు. ఇది తమ మార్కెట్ విస్తరణకు ఎంతో దోహదం చేయనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సామ్‌సంగ్ 'బిగ్ టివి డేస్' ఆఫర్లు

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్త ఏడాది, రిపబ్లిక్ డే సందర్భంగా 'బిగ్ టివి డేస్' ఆఫర్లను ప్రకటించింది. ఈ ఆఫర్ జనవరి 3 నుండి జనవరి 31 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఎఐ శక్తితో ప్రీమియం టివి శ్రేణీలో అద్భుతమైన ఆఫర్‌లతో సినిమాటిక్ అనుభవాలను పొందవచ్చని పేర్కొంది. టివిలపై 20 శాతం వరకు క్యాష్‌బ్యాక్, జీరో డౌన్ పేమెంట్, 30 నెలల వరకు సులభమైన ఇఎంఐ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఈ ఆఫర్లు తమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో అందుబాటులో ఉంటాయని సామ్‌సంగ్ ఇండియా విజువల్ డిస్‌ప్లే బిజినెస్ సీనియర్ డైరెక్టర్ విప్లేష్ డాంగ్ తెలిపారు.

సిగ్నిఫై కొత్తగా ఫిలిప్స్ విటాఅప్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ప్రముఖ లైటింగ్ ఉత్పత్తుల తయారీ కంపెనీ సిగ్నిఫై భారత్‌లో ఫిలిప్స్ విటాఅప్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఫిలిప్స్ విటాఅప్ విటమిన్ డి ఉత్పత్తిని ప్రేరేపించేందుకు కాంతిని ఉపయోగించడం ద్వారా ఆరోగ్యాన్ని, శ్రేయస్సును ప్రోత్సహిస్తుందని పేర్కొంది. ఈ వినూత్న లైటింగ్ ఉత్పత్తి చాలా కాలం పాటు ఇండోర్ సెట్టింగ్‌లో యువిబిని తక్కువ తీవ్రత డోస్‌ను అందించడం ద్వారా వ్యక్తిగత శ్రేయస్సుకు మద్దతుగా నిలుస్తుందని పేర్కొంది. ప్రపంచ జనాభాలో దాదాపు 50 శాతం విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారని పరిశోధనలు పేర్కొంటున్నాయి. సాంకేతికతను ఉపయోగించి, విటమిన్ డి స్థాయిలను పెంచడంలో తక్కువ తీవ్రత యువిబి ఎక్స్‌పోజర్ ప్రభావాన్ని ప్రదర్శించిందని పేర్కొంది.

సంపాదకీయం

కార్పొరేట్లకు కట్టబెడుతూ...

అంబాని, అదాని, టాటా తదితర కార్పొరేట్ గ్రూపులకు రాష్ట్రంలో ఎక్కడ ఎంత కోరితే అంత భూమి ఇవ్వడానికీ, వారి కార్యకలాపాలకు అవసరమైన ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు అప్పగించడానికీ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చూపుతున్న ఆసక్తి ఘోరంగా వుంది. గురువారంనాడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం చేసిన నిర్ణయాలు, శుక్రవారంనాటి ఎయిర్‌పోర్టులపై ముఖ్యమంత్రి సమీక్ష అనంతరం వెలువడిన ప్రకటన పరిశీలిస్తే తెలుగు గడ్డను కార్పొరేట్ల అడ్డాగా మార్చడానికి సర్కారు ఎంతగా తహతహలాడుతున్నదో బోధపడుతుంది. గత వైసిపి ప్రభుత్వం వేలకోట్ల రూపాయల అవినీతితో రాష్ట్ర ఖజానాకు లక్షల కోట్ల నష్టం కలిగించే రీతిలో అదాని విద్యుత్ కొనుగోలుకు సెకితో ఒప్పందం కుదుర్చుకోవడంపై చర్చ సాగుతూనే వుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన హక్కులను కాలరాస్తూ పంప్డ్ స్టోరేజి పవర్ పేరిట అదానీ గ్రూపునకు భూపందేరం చేయడం, గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను హారతి పళ్లెంలో పెట్టి అప్పగించడం చూశాం. అంబానీ గ్రూపులో కీలకమైన పరిమళ్ నత్వానీని ఆ పార్టీ తరఫున రాజ్యసభకు సైతం పంపడం వంటి చర్యలతో గత ప్రభుత్వం కార్పొరేట్లకు ఎంతగా లొంగిపోయిందో అందరికీ తెలిసిందే! ఇప్పుడు టిడిపి కూటమి చేస్తున్న పందేరం, ప్రజల సంపదను కార్పొరేట్ల పరంచేయడానికి పడుతున్న తపన చూస్తుంటే ఇటువంటి విషయాల్లో ఈ రెంటి నడుమ ఎలాంటి తేడా లేదని స్పష్టమవుతోంది. పరస్పరం దూషించుకోవడంలో మాత్రమేగాక కార్పొరేట్ల సేవలోనూ ఎంతలా పోటీ పడుతున్నారో తేటతెల్లమవుతోంది.

కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల కోసం రిలయన్స్ సంస్థకు రాష్ట్రంలో 'ఎంత భూమి అవసరమైతే అంత భూమిని, ఎక్కడ కోరుకుంటే అక్కడ' కేటాయించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఈ సంస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాల భూములు కేటాయించాలని ఇటీవల జరిగిన రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశంలోనే తీర్మానించుకున్నారు. మంత్రిమండలి ఆ ప్రతిపాదనను ఆమోదించేసింది. ప్రభుత్వ భూములైతే ఎకరాకు రూ.15 వేలు, రైతుల వద్ద నుంచి నేరుగా తీసుకుంటే ఎకరాకు రూ.30 వేలు వంతున 15 సంవత్సరాల కాలపరిమితితో లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఏర్పాటయ్యే ఇతర పరిశ్రమలకు కూడా ప్రాధాన్యత ప్రాతిపదికన భూములు కేటాయించాలని నిర్ణయించినట్లు మంత్రి సెలవిచ్చారు. విశాఖలో టిసిఎస్ ఏర్పాటుకు వీలుగా ఎపిఐఐసికి చెందిన మిలీనియం టవర్స్ ఎ, బి బ్లాకుల్లో 2.08లక్షల చదరపు అడుగులు కేటాయించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ రాష్ట్ర ప్రభుత్వంతో గత నవంబర్ 24న ఎంఓయు చేసుకుందని, 45 రోజుల్లో తమకు కావాల్సిన భూముల వివరాలు తెలిపితే అడ్వాన్స్ పొజిషన్ సౌకర్యం కూడా కల్పిస్తామంటూ అపర శిబి చక్రవర్తి లా అమాత్యవర్యులు గొప్పగా ప్రకటించారు.

రాష్ట్రంలో పరిశ్రమలు రావాలి..యువతకు ఉపాధి కలగాలి..ఆ యా ప్రాంతాలు అభివృద్ధి కావాలి. పరిశ్రమలు, పోర్టులు, ఎయిర్ పోర్టుల వంటి మౌలిక వసతుల కల్పనకు భూమి కావాలి. తప్పదు. అయితే, పడావుగా పడివున్న భూములైతే అంతగా అభ్యంతరాలుండవు. కానీ రెండు- మూడు పంటలు పండే సుక్షేత్రాలను అభివృద్ధి పేరిట కార్పొరేట్లకు కట్టబెట్టడం సర్కారుకు తగని పని. వాటిపై ఆధారపడిన రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలుదార్లు ఇతర ప్రజానీకాన్ని నిరాశ్రయుల్ని చేయడం దారుణం. ఎక్కడ ఎంత అడిగితే అంత భూమిని అడ్వాన్స్ పొజిషన్‌లో అప్పగిస్తామంటే కార్పొరేట్లు ఆగుతారా? పురాణాల్లో చెప్పినట్లు హిరణ్యాక్షుడి మాదిరిగా భూమిని చుట్ట చుట్టేయరా? సెజ్‌లు, పరిశ్రమలు, హబ్‌లు, ఇండస్ట్రియల్ పార్కులంటూ లక్షల ఎకరాలు చేజిక్కించుకొని, బ్యాంకుల్లో కుదువబెట్టి అప్పులు ఎగ్గొట్టిన ప్రబుద్ధులెందరో ఉన్నారు. అయినా, ఏలినవారు కార్పొరేట్ల పట్ల తమ విధేయతను ఇలా చాటుకుంటున్నారు. ప్రజల సంపదను వారికి కట్టబెడుతున్నారు. దుర్విధానాలతో అగచాట్ల పాలై విసిగిపోయిన జనం ఎన్నికల్లో ఓ పార్టీని ఓడించి ఈ కూటమిని గెలిపించినా అవే విధానాలు కొనసాగుతున్నాయి. కనుక ఆ విధానాలపై పోరాడడం...వాటిని ఓడించడమే ఏకైక మార్గం.

మహనీయుల మాట

మూఢ విశ్వాసాలను, హేతువాదానికి నిలబడని వాదనలను విశ్వసించకూడదు. సమాజం చైతన్యవంతంగా రూపొందాలంటే కాలాన్ని అనుసరించి పురోగమించాలి.

- డా|| బి.ఆర్. అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత.

2025 : పోరాటాలు, ప్రతిఘటనల రంగస్థలం

వ్యాఖ్య

ముగిసిపోయిన 2024వ సంవత్సరం జాతీయంగానూ అంతర్జాతీయంగానూ అత్యంత కల్లోలితంగా సాగింది. భారత దేశంలోనైతే అయోధ్యలోని కొత్తగా నిర్మించిన అసంపూర్ణ రామాలయంలో ప్రభుత్వ ప్రాయోజిత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో ఈ ఏడాది మొదలైంది. హిందూ రాజ్య శకం మొదలైందని బిజెపి నేతలు ఇచ్చిన సంకేతమది. దీన్ని వెంట వెంటనే ప్రతిపక్ష నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు వివిధ రకాల దాడులు చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేశాయి.

కీలకమైన 18వ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధం చేయబడింది. బిజెపి, ఆరెస్సెస్‌లు వారి అనుంగు అనుచరులు ఒకవైపు, ఇండియా వేదిక పార్టీలు మరోవైపుగా బరి గీయబడింది. ఫలితాలు బిజెపికి ఎదురుదెబ్బగా మారాయి. 400 సీట్లపైన తెచ్చుకుంటామన్న బిజెపికి మెజార్టీకన్నా తక్కువగా 240 స్థానాలు మాత్రమే వచ్చాయి.

మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రాజకీయ పరిస్థితిని ఇలా క్రోడీకరించవచ్చు: మోడీ సర్కారు హిందూత్వ కార్పొరేట్ ఎజెండాతో ముందుకు పోవాలని గట్టి పట్టుదలతో వుంది. నయా ఉదారవాద విధానాలనే కొనసాగించడం వల్ల ప్రజలపై భారాలు గుమ్మరించ బడుతున్నాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేదల బాధావేదనలు...ప్రతిపక్షం బలోపేతమైన కారణంగా హిందూత్వ నిరంకుశ శక్తులకు మరింత విస్తృతమైన ప్రతిఘటన పెంచేందుకు అవకాశం ఏర్పడింది.

అవే ప్రమాద పోకడలు

పార్లమెంటులో బిజెపి బలహీన పడిందంటే అర్థం ప్రభుత్వం అధికారం చలాయించడంలో ప్రమాదకర స్వభావం తగ్గిపోతుందని కాదు. ప్రభుత్వ వ్యవస్థలను చేజిక్కించుకోవడం ద్వారా అన్ని రంగాల్లో అంటే విద్యా సామాజిక సాంస్కృతిక రంగాలలో హిందూత్వ భావజాలాన్ని జొప్పించే పని కొనసాగుతున్నది. ప్రజలలో సమాజంలో ముస్లిములపై రెచ్చగొట్టే తరహాలో ముస్లిం వ్యతిరేక ప్రచారంతో చిచ్చు పెట్టి శాశ్వత మత విభజన తీసుకురావాలనే ప్రయత్నం నిరంతరాయంగా సాగిపోతున్నది. సంబాల్, అజ్మీర్ మసీదుల కింద సర్వే చేసి గుళ్లను కనిపెట్టాలనే డిమాండు ఈ వ్యూహంలో భాగమే. ఇదొక ప్రమాదం. వామపక్ష ప్రజాస్వామిక శక్తులు మరింత మహత్తరమైన సంకల్పంతో ఎదుర్కోవాలి. సైద్ధాంతిక పోరాటం సాగించాలి.

2024లో మత శక్తులు కార్పొరేట్ల కూటమి మరింత విస్తరించింది. మోడీ ప్రభుత్వానికి అత్యంత ఇష్టులైన బడా పెట్టుబడిదారులు ఇతోధికంగా సంపదలను పోగేసుకున్నారు. అత్యధిక లాభాలు గుంజారు. వీరిలో అయిదుగురు కార్పొరేట్లు అంబానీ, అదానీ, టాటా, బిర్లా, భారతి మిట్టల్ ద్వయేతర కార్పొరేట్ రంగ ఆస్తులలో అయిదో వంతు స్వంతం చేసుకున్నారు. మోడీ ప్రభుత్వ మూడో దఫా పాలనలో ప్రైవేటీకరణ మరింత దూకుడు పెరిగింది. విద్యుత్ పంపిణీ రంగంలో డిస్కామ్‌లు ప్రైవేటు పరం చేయబడ్డాయి. కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో లాభాలతో నడిచే ఒక డిస్కమ్‌ను అమ్మి ప్రైవేటు పరం చేయడానికి వ్యతిరేకంగా భారీ పోరాటం నడుస్తున్నది. మరో లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్ కూడా అటూ ఇటుగా వుంది.

ప్రతిఘటనలు కూడా...

ఈ విధానాలు గానీ ప్రజలపై వాటి ప్రభావాలు గానీ ఏ సవాళ్లు లేకుండా నల్లేరు మీద బండిలా నడిచిపోవడం లేదు. శ్రామిక ప్రజల్లో భిన్న తరగతులు ఈ కాలంలో అనేక పోరాటాలు చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీమ్ వర్కర్ల సమ్మెలు, పోరాటాలు వీటిలో చాలా విస్తృతమైనవి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అత్యంత సుదీర్ఘంగా చేస్తున్న పోరాటం కొనసాగుతూనే వుంది. రంగాలవారీగా చూస్తే విద్యుత్, బొగ్గు, తంతి తపాలా, బ్యాంకులు బీమా ఉద్యోగులు సమ్మెలు చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో శాంసంగ్ కార్మికులు 37 రోజుల పాటు సాగించిన సమ్మె అత్యంత ప్రముఖమైంది. ఈ బహుళజాతి సంస్థ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు కోసం జయప్రదంగా పోరాటం నడిపి విజయం సాధించారు.

ఈ విధానాలు గానీ ప్రజలపై వాటి ప్రభావాలు గానీ ఏ సవాళ్లు లేకుండా నల్లేరు మీద బండిలా నడిచిపోవడం లేదు. శ్రామిక ప్రజల్లో భిన్న తరగతులు ఈ కాలంలో అనేక పోరాటాలు చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీమ్ వర్కర్ల సమ్మెలు, పోరాటాలు వీటిలో చాలా విస్తృతమైనవి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అత్యంత సుదీర్ఘంగా చేస్తున్న పోరాటం కొనసాగుతూనే వుంది. రంగాలవారీగా చూస్తే విద్యుత్, బొగ్గు, తంతి తపాలా, బ్యాంకులు బీమా ఉద్యోగులు సమ్మెలు చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో శాంసంగ్ కార్మికులు 37 రోజుల పాటు సాగించిన సమ్మె అత్యంత ప్రముఖమైంది. ఈ బహుళజాతి సంస్థ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు కోసం జయప్రదంగా పోరాటం నడిపి విజయం సాధించారు.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

కేంద్ర కార్మిక సంఘాలు (సిటియులు), సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఉమ్మడి కార్యాచరణలు నడిపాయి. మహిళలపై తీవ్రమవుతున్న నేరాలు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి. లోప భూయిష్టమైన పోటీ పరీక్షలు, ప్రశ్నా పత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా కొన్ని రాష్ట్రాలలో యువత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ఫీజుల పెంపుదలకూ నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ నూతన సంవత్సరంలో మరిన్ని పోరాటాలు, ప్రతిఘటనా కేంద్రాలు మొదలవుతాయి.

అన్నిటికన్నా ఘోరం

అంతర్జాతీయంగా చూస్తే 2024 అన్నిటినీ మించి ముమ్మందుగా గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగించిన జాతి హత్యాకాండ ముమ్మందుగా గుర్తుండి పోతుంది. 21వ శతాబ్దంలోనే అతి ఘోరమైన జాతి మేధం అది. 2023 అక్టోబరులో మొదలైన ఈ క్రూర దాడి 2024 పొడుగునా కొనసాగింది. నూతన సంవత్సరం మొదలవుతున్నా ఉపశమన సూచనలు లేవు. పౌరులనే లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు, డ్రోన్లు, మందుగుండు ప్రయోగాలు సాగుతున్నాయి. మరీ ప్రత్యేకించి ఆస్పత్రులను స్కూళ్లను దాడికి లక్ష్యంగా చేసుకుంటున్నారు. గాజాకు ఆహార సరఫరాలను నిలిపేయడంతో ఆకలి మంటలు కూడా జాతి నరమేధానికి ఆయుధంగా మారాయి. ఈ అమెరికా అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ దురాక్రమణను ఆపేందుకోసం జోక్యం చేసుకోవడంలో వైఫల్యం ప్రపంచమంతటా నిస్పృహ వ్యక్తమవుతున్నది. అదే సమయంలో ఈ మారణహోమాన్ని తట్టుకుని అసాధారణమైన ధైర్యంతో ప్రతిఘటిస్తున్న పాలస్తీనా ప్రజలపై ప్రశంసలతోపాటు సంఘీభావం కూడా వ్యక్తమవుతున్నది.

మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రాజకీయ పరిస్థితిని ఇలా క్రోడీకరించవచ్చు: మోడీ సర్కారు హిందూత్వ కార్పొరేట్ ఎజెండాతో ముందుకు పోవాలని గట్టి పట్టుదలతో వుంది. నయా ఉదారవాద విధానాలనే కొనసాగించడం వల్ల ప్రజలపై భారాలు గుమ్మరించబడుతున్నాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేదల బాధావేదనలు... ప్రతిపక్షం బలోపేతమైన కారణంగా హిందూత్వ నిరంకుశ శక్తులకు మరింత విస్తృతమైన ప్రతిఘటన పెంచేందుకు అవకాశమేర్పడింది.

మితవాదం..వామపక్ష ప్రత్యామ్నాయం..

2024లో యూరప్‌లో పచ్చి మితవాద శక్తులు ముందుకొచ్చాయి. మధ్యేవాద సోషల్ డెమోక్రాట్లు నయా ఉదారవాద విధానాలను ఆలింగనం చేసుకున్న మితవాదం వైపు మొగ్గే పరిణామ క్రమానికి ఇది పరాకాష్ట. నికరమైన వామపక్ష శక్తి లేని ఈ దేశాల్లో ప్రతిపక్ష స్థానాన్ని మితవాదులు ఆక్రమిస్తున్నారు. వామపక్షం ఒక సమర్థమైన ప్రత్యామ్నాయాన్ని ముందుకు తేగలిగిన చోట్ల పచ్చి మితవాద శక్తులకు అది పోటీ ఇవ్వగలుగుతున్నది. ఫ్రాన్స్‌లో వామపక్ష కూటమిగా వున్న పాపులర్ ఫ్రంట్ పార్లమెంటు ఎన్నికల్లో అతి పెద్ద శక్తిగా వచ్చి అభివృద్ధి నిరోధకులను నిలవరించగలిగింది. బెల్జియం వామపక్షం గత ఏడాది యూరోపియన్ పార్లమెంటు ఎన్నికల్లోనూ జాతీయ స్థానిక ఎన్నికల్లోనూ చెప్పుకోదగిన విజయాలు సాధించింది.

స్వతంత్ర శక్తి, సమైక్య పోరాటం

భారత దేశంలో కూడా వామపక్షం శక్తి సామర్థ్యాలు రానున్న రోజుల్లో ఆవిష్కృతం కావాలి. నూతన సంవత్సరంలో సమైక్య వామపక్ష శక్తి సమర్థతతో సకల ప్రజాస్వామిక శక్తులనూ కూడగట్టగలగాలి. హిందూత్వ కార్పొరేట్ పాలక వ్యవస్థను ఓడించేందుకు లౌకిక ప్రజాస్వామిక శక్తులు చేస్తున్న పోరాటాన్నిది బలోపేతం చేస్తుంది.

2025 ఏప్రిల్‌లో 24వ జాతీయ మహాసభకు సిపిఐ(ఎం) సమాయత్తమవుతోంది. తన స్వతంత్ర శక్తిని పార్టీ ప్రజా పునాదిని పెంచుకోవడం కోసం అది తన సమర్థతనంతటినీ మలుచుకోవాలి. తద్వారా వామపక్ష ప్రజాస్వామిక ప్రత్యామ్నాయ ప్రయత్నాలు దృఢతరమవుతాయి.

(జనవరి1 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సహకారం పూజ్యం - ప్రైవేటు జపం

విశ్లేషణ

పి. అజయ కుమార్

ఇటీవల మోడీ-అమిత్ షా ద్వయం ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు సహకార రంగం ప్రత్యామ్నాయం అంటున్నారు. సహకారం ద్వారా సమృద్ధి అనే నినాదం ఇస్తున్నారు. ఈ నినాదాల వెనుక ఏ వర్గ ప్రయోజనం దాగుందో తెలుసుకుంటే వళ్లు జలదరిస్తుంది. రాజ్యాంగంలోని రాష్ట్రాల హక్కుల జాబితాలో ఉన్న సహకార రంగాన్ని మోడీ ప్రభుత్వం కబ్జా చేసి కేంద్రంలో ఏకంగా సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

దేశంలో రైతు సంఘాలు ఐక్యంగా పట్టు విడవకుండా చేసిన పోరాటం ఫలితంగా రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలు రద్దయ్యాయి. రైతులకు ఇచ్చిన వాగ్దానాల మేరకు స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధరకు చట్టం తేవాలని, రైతులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని తదితర కోర్కెలను పరిష్కరించాలని రెండో దశ రైతు సంఘాల పోరాటం కొనసాగుతోంది.

మరో వైపు మోడీ ప్రభుత్వం రద్దు చేసిన నల్ల చట్టాల్లో ఉన్న రైతు వ్యతిరేక అంశాలను దొడ్డి దారిన అమలు చేస్తోంది. వీటిలో ముఖ్యమైనది ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో అమలు చేస్తున్న రైతు వ్యతిరేక సంస్కరణలు. మొదటిగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పేరును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుగా మార్చింది. వీటిని బహుళ ప్రయోజన-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుగా (మల్టీ పర్పస్ - ప్రైమరీ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఎం.పి-పి.ఏ.సి.ఎస్) మార్చేందుకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కమిటీలు వేసింది.

బహుళ ప్రయోజన పి.ఏ.సి.ఎస్ లు ప్రతి పంచాయితీలో ఏర్పాటు చేయాలంటోంది. పాల సేకరణ పంపిణీలకు, మత్స్యకారులకు పాల సంఘాలు, మత్స్యకార సొసైటీలు విడివిడిగా ఉన్నాయి. కొత్తగా ఏర్పాటయ్యే బహుళ ప్రయోజన సొసైటీలు పాలు, చేపలు, వ్యవసాయ పరపతి, సామాజిక వ్యవసాయం, గోడౌన్లు, ధాన్య సేకరణ, ఎరువులు, విత్తనాలు, గ్యాసు, పెట్రోలు, డీజిల్ బంకులు, చవక ధరల దుకాణాలు, బ్యాంకులకు కరెస్పాండెంట్లుగా ఉండటం, వ్యవసాయ పంటలు పండించే రైతులందర్నీ ఒక చోటకి చేర్చే సంస్థలు ఏర్పాటు చేయటం (ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్.పి.ఓ))తో పాటు కామన్ సర్వీసు సెంటర్లుగా కూడా ఇవి పనిచేస్తాయి.

కామన్ సర్వీసు సెంటర్లుగా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సర్వీసులు, పాస్ పోర్టు సర్వీసులు, ఆన్‌లైన్ టికెట్ల బుకింగ్‌లు, ఆధార్ సర్వీసులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, పాన్ కార్డులు, పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్లు, విద్యా సర్వీసులు, ఫాస్టాగ్, విద్యుత్తు, నీటి పన్నులు, బిల్లుల చెల్లింపులు, ఆరోగ్య కేంద్రాలు, మందుల అమ్మకాలు, రిక్రూట్‌మెంట్ అప్లికేషన్లు, మొబైల్ రీచార్జీలు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కీములు, కోర్సులు, స్కిల్ డెవలప్‌మెంట్ ఉద్యోగాలు తదితర పనులన్నింటినీ కూడా ఎంపి- పి.ఏ.సి.ఎస్ లు నిర్వహిస్తాయి. మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉండే లావాదేవీలన్నీ ఒకే చోటకి అంటే ఎంపి-పి.ఏ.సి.ఎస్ ల దగ్గరకు చేరతాయి.

అంతా ఒక చోటకి చేర్చిన తర్వాత ఏం జరుగుతుంది? ఈ వ్యాపారం అంతా ఎవరి చేతుల్లోకి పోతుంది? రైతుల ఉత్పత్తుల మీద ఎవరికి పెత్తనం వస్తుంది? సామూహిక వ్యవసాయం అంటే రైతుల భూములన్నింటినీ ఒక చోటికి చేర్చి కార్పొరేట్ వ్యవసాయం చేయటానికేనా? కేంద్ర ప్రభుత్వం సంఘాల మోడల్ బైలాస్ రాష్ట్రాలకు పంపించి వాటిని ఎంపి-పి.ఏ.సి.ఎస్ లు ఆమోదించే విధంగా చేయమని ఆదేశాలు ఇచ్చింది. మోడల్ బైలాస్‌లో ఏముంది? అది తెలుసుకుంటే మోడీ ప్రభుత్వ అసలు లక్ష్యం తెలుస్తుంది.

మొదటిది 'వ్యవసాయం' నిర్వచనంలోకి వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను కూడా చేర్చారు. 'రైతు' నిర్వచనంలోకి వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు నిర్వహించే వారిని కూడా చేర్చారు. లక్ష్యాల్లో ఆహార సరకుల గోడౌన్లు, రవాణాలకు ప్రోత్సాహం ఉంటుంది. మౌలిక సౌకర్యాల కల్పన, ఆసుపత్రులు, విద్యా సంస్థల ఏర్పాటు వంటి వ్యాపార కార్యకలాపాలు సొసైటీలు చేయడం, సొసైటీ పరిధిలో ఉన్న ప్రాంతంలోని సభ్యులు, సభ్యులు కాని వారి సమస్త సమాచారాన్ని సేకరించటం తదితరాలు ఉన్నాయి.

రైతులతో పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమల యజమానులు కూడా సమస్త హక్కులు ఉండే 'ఎ' క్లాస్ సభ్యత్వానికి అర్హులవుతారు. మొత్తం వాటాల విలువలో ఒక్కో సభ్యుడు 1/5 వంతు వరకు వాటాలు కలిగి ఉండవచ్చు. 'ఎ' క్లాస్ సభ్యులు డైరెక్టర్లు కావటానికి, ఎన్నిక కావటానికి అర్హులు. సొసైటీ అంతిమ అధికారం 'ఎ' క్లాసు సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ నామినీలకు ఉంటుంది.

వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలైన ఆహార సరకుల తయారీ (ఫుడ్ ప్రాసెసింగ్), ఉత్పత్తుల నిల్వ-రవాణా, కలప వ్యాపారం, ఎరువుల తయారీ తదితరాలలోకి అదానీ, అంబానీ, ఆదిత్య బిర్లా వంటి గుత్త సంస్థలు ప్రవేశించాయి. వీరి చేతుల్లోకి ఎంపి-పి.ఏ.సి.ఎస్ లు పోతాయి. పి.ఏ.సి.ఎస్ లు కూడగట్టే ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లు కార్పొరేట్ వ్యవసాయానికి అవకాశం కల్పిస్తాయి. వ్యవసాయ మార్కెట్లలోకి మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడిదారులను అనుమతించింది. వీరందరికీ వెసులుబాటు కల్పించేందుకు దేశవ్యాప్తంగా ఎంపి-పి.ఏ.సి.ఎస్ లను సిద్ధం చేస్తున్నారు. సమస్త వ్యాపారాలకు అనువుగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పి.ఏ.సి.ఎస్ లు అన్నిటినీ కంప్యూటీకరించి ఆన్‌లైన్‌లోకి తీసుకురావటానికి అవసరమైన ప్రక్రియ వేగం అందుకుంది.

మోడీ ప్రభుత్వం రద్దు చేసిన నల్ల చట్టాల్లో ఉన్న రైతు వ్యతిరేక అంశాలను దొడ్డి దారిన అమలు చేస్తోంది. వీటిలో ముఖ్యమైనది ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో అమలు చేస్తున్న రైతు వ్యతిరేక సంస్కరణలు. మొదటిగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పేరును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుగా మార్చింది. వీటిని బహుళ ప్రయోజన-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుగా (మల్టీ పర్పస్ - ప్రైమరీ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఎం.పి-పి.ఏ.సి.ఎస్) మార్చేందుకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కమిటీలు వేసింది. వ్యవసాయ మార్కెట్లలోకి మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడిదారులను అనుమతించింది. వీరందరికీ వెసులుబాటు కల్పించేందుకు దేశవ్యాప్తంగా ఎంపి-పి.ఏ.సి.ఎస్ లను సిద్ధం చేస్తున్నారు.



సహకార రంగాన్ని విచ్ఛిన్నం చేసి ప్రైవేటీకరించే పని వేగం అందుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే వ్యవసాయ పరపతి రంగం మినహా మిగతావి ఏవీ కూడా సహకార రంగంలో మిగలలేదు. 1995 నుండి 2004 వరకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలోనే సహకార రంగాన్ని ప్రైవేటీకరించారు లేదా మూసివేశారు. ఎక్కడన్నా ఒకటీ రెండూ ఉన్నా తుక్కులాగా ఒక మూలకు నెట్టబడ్డాయి. మిగిలి ఉన్న వ్యవసాయ పరపతి రంగాన్ని మోడీ ఆదేశాలతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సొసైటీల్లో ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు 50 శాతం పెట్టుబడులు పెట్టేందుకు అనుమతిస్తూ 1964 చట్టంలో మార్పులు చేసింది.

ఇపుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మోడీ ఆదేశాలను వెంటనే పాటిస్తూ ఎంపి-పి.ఏ.సి.ఎస్ ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కమిటీలు వేయటానికి జీఓ జారీ చేసింది. దానికి టైమ్‌టేబుల్ కూడా పెట్టింది. బైలాస్‌ను కూడా మార్చే చర్యలకు ఆదేశించింది. రాష్ట్రంలో ప్రైవేటీకరణ సవరణ కూడా చట్టంలో చేసి ఉన్నది కాబట్టి ఎంపి-పి.ఏ.సి.ఎస్ లు కార్పొరేట్ల చేతుల్లోకి తేలిగ్గా పోతాయి.

కేరళ, తమిళనాడు, కర్ణాటక, జార్ఖండ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఉన్న బి.జె.పి యేతర ప్రభుత్వాలు మోడీ ప్రభుత్వ ఆదేశాలను తిరస్కరించే అవకాశం ఉంది. కేరళలో సహకార ఉద్యమం అన్ని రంగాల్లో వేళ్లూనుకుని ఉంది. ప్రజల జీవన విధానంలో భాగమైపోయింది. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక సంస్కరణలను కేరళ వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నందునే ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కూడా రానివ్వకుండా కేంద్రం అడ్డుపడుతోంది. మహారాష్ట్రలో బి.జె.పి. పాలనా పగ్గాలు చేపట్టింది కాబట్టి అక్కడ బలంగా ఉన్న సహకార రంగం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి తేలిగ్గా పోతుంది.

'సహకారం ద్వారా సమృద్ధి', 'ప్రభుత్వ-ప్రైవేట్ రంగాలకు సహకార రంగమే ప్రత్యామ్నాయం' అంటూ మోడీ-అమిత్ షా ద్వయం నక్కజిత్తుల మాటలు చెప్పి సహకార రంగాన్ని మొత్తం ఒక గొడుగు కిందకు తెస్తోంది. పి.ఏ.సి.ఎస్.లను ఎంపి-పి.ఏ.సి.ఎస్ లుగా మార్చి వ్యవసాయంతో సహా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టే ప్రక్రియను రైతు, కార్మిక, ప్రజా సంఘాలు ఐక్యమై వ్యతిరేకించాలి.

/వ్యాసకర్త సిఐటియు ఉపాధ్యక్షులు /

అంధుల అక్షర శిల్పి

నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి

సందర్భం

ప్రపంచంలోని అంధులందరికి అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన లూయిస్ బ్రెయిలీ ప్రమాదవశాత్తూ చిన్నతనంలోనే చూపు కోల్పోయాడు. ఆ చిన్నారిలో వున్న అద్భుత ప్రతిభను గమనించిన తండ్రి...చెక్కపై మేకులను అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా లూయిస్ బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీన్ హవే ప్రారంభించిన అంధుల పాఠశాలలో పుస్తకాలన్నిటినీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి తడమడం ద్వారా విద్యా బోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం అందరికీ సాధ్యపడేది కాదు. దీనితో లూయిస్ బ్రెయిలీ సంతృప్తి చెందలేదు. 1821లో చార్లెస్ బార్‌బెరియన్ అనే సైన్యాధికారి రూపొందించిన పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవారు. దానితో కూడా సంతృప్తి చెందకుండా అనేక పరిశోధనలు చేయ సాగాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి ఆయన పేరు మీదగానే నామకరణం చేయడంతో బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమించే వాడు. అలా 1839లో సున్నితమైన సులభతరమైన డెకా పాయింట్ అనే కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధిపరిచాడు. ఎంతో మంది అంధులను విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, పత్రికాధిపతులుగా, సంగీత కళాకారులుగా, చిత్రకారులుగా అనేక రంగాల్లో బ్రెయిలీ లిపితో అగ్రభాగాన నిలిచేట్లు చేసిన లూయిస్ బ్రెయిలీ అంధుల అక్షర ప్రదాతగా ఎన్నటికీ వెలుగొందుతూనే ఉంటాడు.

- పి. రాజశేఖర్,
యు.బి.ఐ.డి.ఇ.ఎఫ్ ప్రధాన కార్యదర్శి,
సెల్ : 9490098018

సావిత్రి బాయి పూలే జయంతిని బాలికా అక్షరాస్యతా దినోత్సవంగా ప్రకటించాలి

- పలువురు నేతల డిమాండ్
- కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయికి ఘన నివాళి

ప్రజాశక్తి - విజయవాడ

బాలికా విద్య కోసం ఎనలేని కృషి చేసిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం విజయవాడలోని పూలే అంబేద్కర్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆమె జయంతి రోజును బాలికా అక్షరాస్యతా దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని పలువురు డిమాండ్ చేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంధ్ర మాల్యాద్రి, సహాయ కార్యదర్శి జి.నటరాజ్, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.క్రాంతి కుమార్ తదితరులు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ త్యాగం, సేవ, క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరుగా నిలిచిన భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే అన్నారు. 'శూద్రులు, అస్పృశ్యులు చదివితే నాలుకలు కోయాలి. పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి' అనే మనుస్మృతి చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి అని కొనియాడారు. మనువాదుల విషమ పరిణామాలను ఎదుర్కొని అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనిత అని పేర్కొన్నారు. అంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ న్యాయం, ప్రజాస్వామ్యం, సమానత్వం అనే ఆదర్శాలు సావిత్రిబాయి జీవితంలో సహజ గుణాలుగా నిలిచిపోయాయన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. అందరికీ విద్య వైద్యం, సమాన అవకాశాల కోసం తన జీవితాన్ని ధారపోశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యోగ సంఘం నాయకులు అధికారి, సామాజిక కార్యకర్త సిహెచ్.కృష్ణ, రాంబాబు, విజయ్, పరసా కిరణ్, ఆంటోని, యర్రయ్య, సాగర్, గంగాధర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

'తైక్వాండో' విస్తరణకు సహకారం

- శాప్ ఛైర్మన్ రవితో తైక్వాండో అథ్లెట్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో తైక్వాండోను విస్తృతం చేసేందుకు కావాల్సిన పూర్తి సహకారాన్ని అంతర్జాతీయ తైక్వాండో అసోసియేషన్ నుంచి అందిస్తామనిశాప్ ఛైర్మన్ రవినాయుడుతో వరల్డ్ తైక్వాండో ఛాంపియన్ పెట్రిసియా (పోలాండ్), తైక్వాండో ఓపెన్ వరల్డ్ కప్ ఛాంపియన్ శివమ్ త్యాగీ (ఇండియా) అన్నారు. టిడిపి ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్లు, స్పోర్ట్స్ పర్సన్లు, స్పోర్ట్స్ సైంటిస్టులతో కలిసి ఛైర్మన్‌ను విజయవాడలో శుక్రవారం కలిశారు. ఇందుకు సంబంధించిన తైక్వాండోను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తామని, ఇందుకు ప్రతిపాదనలను త్వరలోనే అసోసియేషన్‌కు అందిస్తామని ఛైర్మన్ రవి అన్నారు. అంతర్జాతీయ క్రీడలకు రాష్ట్రాన్ని వేదికగా తయారు చేయాలని, రాష్ట్ర క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా వసతులు కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. క్రీడలు, క్రీడాకారులను దత్తత తీసుకునేలా ఎన్ఆర్ఐలను ప్రోత్సహించాలని టిడిపి ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్ రాజశేఖర్‌ను కోరారు.

కబడ్డీ క్రీడాకారులకు కిట్లు అందజేత

రాష్ట్ర జూనియర్ కబడ్డీ జట్లకు ఛైర్మన్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఉత్తరాఖండ్‌లోని ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు జరిగే 50వ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే వారికి ఈ కిట్లను అందజేశారు. పోటీల్లో అత్యుత్తమంగా రాణించాలని రవినాయుడు సూచించారు. అనంతరం ఎపి డెఫ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ సభ్యులు రూపొందించిన కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు.

ఒత్తిళ్లు అధిగమించేందుకు క్రీడలు దోహదం

- ఆక్టోపస్ అడిషనల్ డిజిపి ఆర్‌కె మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఒత్తిళ్లను అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయని ఆక్టోపస్ అడిషనల్ డిజిపి ఆర్‌కె మీనా పేర్కొన్నారు. మంగళగిరి ఏపీఎస్‌పి 6వ బెటాలియన్ గ్రౌండ్‌లో మూడు రోజులపాటు జరిగిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆర్‌కె మీనా మాట్లాడుతూ.. ఫిట్‌నెస్‌కు ప్రామాణికం పోలీసులు ఒత్తిళ్లను అధిగమించేందుకు దోహదం చేస్తాయన్నారు. స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో 100, 200, 400, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, షాట్‌పుట్, జావెలిన్‌త్రో వంటి 10 ట్రాక్ ఈవెంట్లతో సహా మొత్తం 20 ఈవెంట్లు విజయవంతంగా నిర్వహించారు. గేమ్స్ విభాగంలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, షటిల్, టగ్ ఆఫ్ వార్‌లను నిర్వహించారు. విజేతలకు ఆర్‌కె మీనా పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆక్టోపస్ లా అండ్ ఆర్డర్ డిఐజి సెంథిల్‌కుమార్, గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ ఎస్పీ సుమిత్ సునీల్ గరుడ, ట్రైనీ ఐపిఎస్‌లు, 6వ బెటాలియన్ కమాండెంట్ కె నగేష్‌బాబు, ఎస్పీ (అడ్మిన్) ఆక్టోపస్ ఎం నాగేంద్రరావు, ఎస్పీ (ట్రైనింగ్) బి రవిచంద్ర పాల్గొన్నారు.

కవిత్వం విశ్వభాష

- దక్షిణ -పశ్చిమ కవి సమ్మేళనంలో కవులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కవిత్వం విశ్వభాష అని, దేశం ఎల్లలు అతీతంగా ప్రజలను ఏకం చేసే శక్తి కవిత్వానికి ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి, కవి ఆర్పీ సిసోదియా అన్నారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ విజయవాడ పుస్తక మహోత్సవం రెండో రోజు శుక్రవారం రామోజీరావు సాహిత్య వేదికపై కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దక్షిణ - పశ్చిమ కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసోదియా మాట్లాడుతూ.. కవిత్వం ఒక మెరుపులా, పిడుగులా హృదయాలలోకి ప్రవేశించి మనల్ని మార్పివేస్తుందని తెలిపారు. కవిత్వం సామాజిక జీవనానికి ఒక ప్రతిరూపమన్నారు. అంతర్ముఖమవుతూనే బహిర్గతం కావడం, విశాల విశ్వ ఆవరణను మనసులో కనుగొనడం కేవలం కవిత్వం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. కవిత్వం అనేది అద్భుతమైన భావవ్యక్తీకరణ విధానమన్నారు. కృత్రిమ మేధ ఎంత అభివృద్ధి చెందినా నిజమైన కవిత్వాన్ని సృష్టించలేదని పేర్కొన్నారు. సమాజంలో కవిత్వాన్ని ఆస్వాదించే అభిరుచి కనుమరుగవుతుండటం దురదృష్టకరమన్నారు. ప్రముఖ కవి పాపినేని శివశంకర్ ఈ సభకు అధ్యక్షత వహించారు. "చదువుతూ... చదువుతూ... ఒక్కసారి నేనులేక్కపడతాను..." అంటూ తన కవితను వినిపించారు. ఈ కార్యక్రమంలో గుజరాతీ కవయిత్రి ఈషా దాదావాలా, మలయాళీ కవి పి.పి. గోపీకృష్ణన్, మరాఠీ కవయిత్రి స్వాతి షిండే పవార్, కన్నడ కవి సుమిత్ మెత్రి, కొంకణి కవి ప్రకాష్ డి నాయక్, సింధీ కవి హరీష్ కరం చందాని, తమిళ కవి షణ్ముగం విమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సమాజాలలోని మధ్య తరగతి, దిగువ తరగతి వ్యక్తుల అంతరంగాలను ప్రతిఫలింపజేశారు. పోరాడే తత్వం హక్కులను సాధించుకోవాలని ఆకాంక్షించారు. సాహిత్య అకాడమీ సభ్యుడు ఎమెస్కో విజయకుమార్ సభకు స్వాగతం పలుకుతూ భాషలు, నుడికారాలు వేరైనా ప్రతిభావంతమైన కవుల చేతుల్లో అవి మానవ హృదయాలను స్పందింపజేసే సౌకుమార్యం చేయగలవని అన్నారు. పుస్తక మహోత్సవ సంఘం కార్యదర్శి మనోహర్ నాయుడు వందన సమర్పణ చేశారు.

దక్షిణ-పశ్చిమ కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆర్‌పి.సిసోదియా

పేరుకు తగ్గట్టు అమరజీవి 'చిరంజీవి'

పుస్తక మహోత్సవంలో 'నార్ల చిరంజీవి శతజయంతి సభ' జరిగింది. ఈ సభలో శ్రీశ్రీ విశ్వేశ్వరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ పేరుకు తగ్గట్టు అమరజీవి 'చిరంజీవి' అన్నారు. ఆయనలో ఒక అద్భుత కవి, గొప్ప కథకుడు ఉన్నాడన్నారు. పుట్టి వందేళ్లయినా స్మరించుకుంటున్నామంటే దానికి కారణం ఆయనలోని ఆ అద్భుతమైన భావాలేనని తెలిపారు. ఇవే ఆయనను చిరంజీవిగా నిలిపాయన్నారు. ఖమ్మంకు చెందిన సాహిత్య మాట్లాడుతూ చిరంజీవి గొప్ప కథకుడు, నాటక కర్త, బాల సాహిత్యకారుడు అని కొనియాడారు. విశాలాంధ్ర దినపత్రికలో కొంత కాలంపాటు "చిన్నారులం" అనే బాలశీర్షికను నిర్వహించారని చెప్పారు. అంతకుని పేర్కొన్నారు. మంజుల కృష్ణమూర్తి మాట్లాడుతూ నార్ల చిరంజీవి కమ్యూనిస్టు. అభ్యుదయ రచయితల ఉద్యమాలతోపాటు ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు. పెద్దగా చదువుకోకపోయినా సంస్కృతం, తెలుగు, హిందీ భాషల్లో ఎంతో పట్టు సాధించారని తెలిపారు. ఎర్ర గులాబీ, తెలుగు పూలు, కర్ర చెప్పులు, పేను పెసర చేను వంటి కవితలను రాశారన్నారు. ఆయన రాసిన పాటలో 'భాగ్యనగరం' అనే గేయ నాటిక బాగా ప్రాచుర్యం పొందిందన్నారు. సినిమా రంగంలోనూ ప్రవేశించి పలు చిత్రాలకు స్క్రిప్ట్ రైటర్‌గా పనిచేశారని, కొన్ని సినిమాలకు పాటలు కూడా రాశారని తెలిపారు. 1962లో వచ్చిన 'ఆరాధన' సినిమాకు పాటలు రాశారన్నారు. ఆయన జీవిత చరిత్ర 'అగ్ని సరస్సున వికసించిన వజ్రం నార్ల చిరంజీవి' అనే శీర్షికతో పుస్తకం ప్రచురితమైందని తెలిపారు. పుస్తక మహోత్సవంలో టాటా ప్రతిభా వేదికపై ఆయన సంస్మరణ సభ నిర్వహించారు.

మాంటెనిగ్రోలో ఘాతుకం

- 12మందిని హత్య చేసి, ఆపై ఆత్మహత్య చేసుకున్న ఉన్మాది

పొడ్గొరికా (మాంటెనిగ్రో) : యూరప్‌లోని చిన్న దేశమైన మాంటెనిగ్రోలో నూతన సంవత్సర ప్రారంభం రోజున అమెరికాలో మాదిరే దారుణమైన ఘాతుకం చోటుచేసుకుంది. ఇద్దరు చిన్నారులతో సహా 12మందిని ఓ ఉన్మాది కాల్చి చంపేశాడు. పోలీసులు ముట్టుముట్టడంతో ఆ కిరాతకుడు తనను తాను కాల్చుకుని చనిపోయినట్లు హోం మంత్రి డానిలో సరనోవిక్ తెలిపారు. సెటింజే పట్టణంలో బార్‌లో గొడవ చోటుచేసుకోవడంతో బార్ యజమాని, యజమాని పిల్లలు, ఆయన కుటుంబ సభ్యులను ఓ ఉన్మాది చంపేసి, పారిపోయాడని, పోలీసులు అతడిని చుట్టుముట్టారని, దీంతో అతడు తనను తాను కాల్చుకుని చనిపోయాడని మంత్రి తెలిపారు. 12 మంది ఊచకోతకు గురైన దారుణ సంఘటన తనను ఎంతగానో కలచివేసిందని ప్రధాని మిలోజ్కో స్పాజిక్ అన్నారు. మృతుల స్మృత్యర్థం ప్రభుత్వం మూడు రోజులు సంతాప దినాలు ప్రకటించింది. కాల్పులు జరిపిన ఉన్మాది 45ఏళ్ల మార్టినోవిక్‌గా గుర్తించారు. కొన్నిసార్లు ఇలాంటి వ్యక్తులు కరడుగట్టిన నేరస్తుల కంటే కూడా అత్యంత ప్రమాదకరంగా మారతారని సరనోవిక్ చెప్పారు. బుధవారం ఉదయమంతా బార్‌లోనే ఉన్న మార్టినోవిక్ తాగిన మత్తులో ఓ గొడవ జరిగిన వెంటనే ఇంటికి వెళ్లి ఆయుధం తెచ్చుకుని మరీ కాల్పులు జరిపాడని, సాయంత్రం 5.30గంటల సమయంలో ఈ కాల్పులు చోటుచేసుకున్నాయని సరనోవిక్ తెలిపారు. అతిచిన్న దేశమైన మాంటెనిగ్రోలో తుపాకీ సంస్కృతి ఎక్కువ. చాలామంది ఆయుధాలను కలిగి ఉంటారు. ఈ ఘటనతో దిగ్భ్రాంతి చెందానని అధ్యక్షుడు జకోవ్ వ్యాఖ్యానించారు.



కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచ్ ఆఫీస్: నెం.4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు ప్రధాన రహదారి, హరిహర్ మహల్ థియేటర్ పక్కన, గుంటూరు-522007. ఫోన్ నెం.0863-2333064.
Email: guntur@canfinhomes.com, (CIN: L85110KA1987PLC008699)

ఉద్దేశించిన అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం

టు, 1) శ్రీ లక్కెపోగు నరేంద్ర కుమార్ (రుణగ్రహీత), డి.నెం.13-1-318/4, 1వ లేన్, శ్రీనివాస నగర్, నరసరావుపేట, గుంటూరు-522601, **2) శ్రీమతి విరుదు సుగుణ (సహ-రుణగ్రహీత),** డి.నెం.13-1-318/4, 1వ లేన్, శ్రీనివాస నగర్, నరసరావుపేట, గుంటూరు-522601.
మీలో నెం.1 & 2 మా బ్రాంచ్ నుండి మీలో నెం.1కి చెందిన కింది ఆస్తికి సంబంధించిన తనఖా యొక్క హామీగా చూపడి హౌసింగ్ లోన్‌ను పొందారు. ఖాతా **28.09.2024న ఎన్‌పిఏ** గా వర్గీకరించబడినది మరియు ఆ తర్వాత **తేదీ.03.10.2024నాటి డిమాండ్ నోటీసు** ఆధారంగా బాకీపడిన మొత్తాలను చెల్లించాల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.
తనఖాపెట్టిన ఆస్తి యొక్క వివరాలు
నరసరావుపేటలోని డి.నెం.306-1 మరియు 306-3, కోటప్పకొండరోడ్డు, బ్రహ్మంగారి మఠం వెనుక, చిన్నకాలువ తూర్పు వైపు, ఎల్లమండ ఉత్తరం వైపు పొలిమెర డొనక ఏరియా నరసరావుపేట రెవెన్యూ, నరసరావుపేట సబ్-జిల్లా, పాత గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లాలో కలదు మరియు ప్లాట్ నెం.8 గల 238.88 చ.గ.లు లేదా 199.73చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ సైట్‌యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** 20అ.ల వెడల్పు రోడ్డు -40'00", **దక్షిణం:** ప్లాట్ నెం.9 యొక్క 53' 09", **పడమర:** ఎన్.ఎస్.పి.కాలువ కట్టా రోడ్ -40'00", **ఉత్తరం:** ప్లాట్ నెం.7 యొక్క 53'09". పై సరిహద్దులలో, 238.88 చ.గ.లు లేదా 199.73 చదరపు మీటర్ల ఖాళీ నివాస స్థలం మాత్రమే.
నిర్ణీత కాలవ్యవధిలోపు డిమాండ్ నోటీసు ప్రకారం మీరు చెల్లింపు చేయుటలో విఫలం చెందినందున, దిగువ సంతకందారైన, అధీకృత అధికారి, సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) నియమాల ప్రకారం స్థిరా సెక్యూర్డు ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు.
రుణ ఖాతాలోని పూర్తి బకాయిలు **03.10.2024 నాటికి రూ.10,10,702/-**, కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు చార్జీలను చెల్లించవలసిందిగా దీని ద్వారా మిమ్మల్ని కోరుతున్నారు. ఈ విషయంలో రిజిష్టర్డు పోస్టు ద్వారా మీ చివరిగా తెలిసిన చిరునామాకు నోటీసు పంపబడినది మరియు అది చేరకుండానే వెనుదిరిగింది. కావున ఈ ప్రచురణ చేస్తున్నాం.
సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)లోని రూల్ 8(6) ప్రకారం ఇది మీకు చివరి నోటీసు, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధిలో పూర్తి బకాయిలను చెల్లించడానికి వీలు వీలుకల్పిస్తున్నాం, విఫలమైతే, సెక్యూర్డు డెట్ రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్స్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని నియమాల క్రింద దిగువ సంకతందారు వేలం తేదీని నిర్ణయించి, వేలం నోటీసును ప్రచురించి స్థిరమైన సెక్యూర్డు అసెట్స్‌ను విక్రయిస్తారు.
తేదీ: 03-01-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుంటూరు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
తాడిగడప బ్రాంచి (11931) పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా - 521137. ఎ.పి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీతలు / కో-అప్లికెంట్స్ / తనఖాదారులు : అప్లికెంట్స్ : శ్రీమతి పాకలపాటి హవీలా, భర్త : షేక్ జానీ బాషా, డి.నెం. 1-4-285/3, 1వ అంతస్తు, మసీదు దగ్గర, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్డు, భవానీపురం, విద్యాధరపురం, విజయవాడ - 520012. **2) శ్రీమతి పాకలపాటి హవీలా,** భర్త : షేక్ జానీ బాషా, ఫ్లాట్ నెం. 306, రెండవ అంతస్తు, అంజనా గ్రీన్ పార్క్, దగ్గరి డి.నెం. 3-53, గుంటుపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా - 521241.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్ట్ 54 యొక్క 2002) (ఇకనుండి SARFAESI చట్టం 8 (6) - హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.
చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 11-07-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 21-10-2023న** అధీకృత అధికారి సూచనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.
ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ తెలుపబడిన ఆస్తి విక్రయానికి నిర్ణయించిన **రిజర్వుధర రూ. 22,75,000/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే)** సదరు చెప్పిన ఆస్తిని కొనుగోలు చేయుటకు బిడ్డరు ఎవ్వరూ ముందుకురాని పక్షంలో, మా బ్యాంక్ వారి రికవరీ విధాన మార్గదర్శకముల ప్రకారం, ఇ-వేలం యొక్క ప్రతిసారి రిజర్వు ధర తగ్గించబడునని దయచేసి గమనించగలరు.
విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.
(ఏ) కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.
విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.
ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 11-07-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (**SARFAESI** చట్టం, 2002, సెక్షన్ 13(8) పరిధిలో విడిపించుకునే హక్కు లభిస్తుంది). అట్లుచేయనిచో, పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.
స్థిరాస్తి వివరములు
షెడ్యూల్ -ఎ : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, గుంటుపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం. 238/1 వద్ద అవిభక్త వాటా 46.07 చ॥గ॥లు లేదా 38.52 చ॥మీ॥ల విస్తీర్ణంతో కలిపి 4767.4 చ॥గ॥లు లేదా 3986.166 చ॥మీ॥ల విస్తీర్ణంలోని మొత్తం స్థలం. **హద్దులు : తూర్పు :** రోడ్డు కొంత భాగం, పచ్చపట్ల చంద్రశేఖర్ గారి ఆస్తి, **దక్షిణం :** మారుపూడి విష్ణువర్ధనరావు మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** మారుపూడి సుదర్శన ఆంజనేయులు & కుమారుల ఆస్తి, **ఉత్తరం :** మారుపూడి అన్నపూర్ణాదేవి మరియు ఇతరుల ఆస్తి.
షెడ్యూల్-బి : పైన తెల్పిన ఆస్తి నందు నిర్మించిన అంజనా గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తులో ప్లింత్ ఏరియా 855 చ॥అ॥లు, కామన్ ఏరియా 114 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో ఫ్లాట్ నెం. 306కి చెందిన మొత్తం స్థలము. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.
తేది : 27-12-2024 అధీకృత అధికారి
ప్రదేశం : తాడిగడప యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
UMFB గుడివాడ బ్రాంచి (01461) 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301, కృష్ణాజిల్లా, ఏ.పి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీతలు/కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ కుందేరు తిరుమల రావు, తండ్రి: కె.వీరభద్రరావు, ఫ్లాట్ నెం, రామ్స్ వి.ఎస్.ఆర్ అపార్ట్‌మెంట్స్, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, మొగల్రాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏ.పి. **2. శ్రీ బుర్రముక్కల పాముల రెడ్డి,** తండ్రి: బి.కోటి రెడ్డి, డి.నెం. 40-6/44-11, లక్ష్మీ నిలయం, రెవెన్యూ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏ.పి.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్సెమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, యాక్ట్ 54 ఆఫ్ 2002 (ఇక నుండి SARFAESI చట్టం 8(6)-హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి (01461) వారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.
చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-07-2014** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 14-12-2018** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.
ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి (01461)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తేలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.
మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.
విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.
ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.07-07-2014** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.
షెడ్యూల్ ఆస్తి
ఏపి, కృష్ణాజిల్లా, విజయవాడ, పటమటలంక, 40వ వార్డు, సర్వే.నెం.72/2, డి.నెం.40-12-3/5లో 980 చ.అ.ల బిల్డప్ ఏరియాతో గల రామ్స్ గ్రీన్ కోర్టు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెం.జి-3 ఆస్తికు హద్దులు: **తూర్పు:** కారిడార్, **దక్షిణం:** ఫ్లాట్ నెం.జి-4, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.
రిజర్వు ధర: రూ.24,30,000/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)
తేది: 21-12-2024 అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 40-5-9/17, 1వ ఫ్లోర్, సిద్ధార్ధ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010. Ph.0866-2474781
Email: vijaywada@canfinhomes.com. CIN: L85110KA1987PLC00869

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (నెం.54 యొక్క 2002)
వీరికి,
1) శ్రీ భీమవరపు శ్రీనివాసరావు (లేటు) గారి చట్టపరమైన వారసులు (దరఖాస్తుదారు),
2) శ్రీమతి భీమవరపు పుష్పలత, భర్త భీమవరపు శ్రీనివాసరావు (లేటు) (సహ-దరఖాస్తుదారు) (భీమవరపు శ్రీనివాసరావు (లేటు) గారి తరుపున), డోర్. నెం. 5-355, రైతుపేట, నందిగామ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521185
1వ & 2వ వారు అయిన మీరు మా శాఖ నుండి **హౌసింగ్ లోన్** ను, దిగువ ఆస్తుల తనఖా ఉంచి పొందినారు. కెన్‌ఫిన్ హెూమ్స్ లిమిటెడ్ వారికి మీరు **రూ.10,96,698/-** (అక్షరాల పది లక్షల తొంబై ఆరు వేల ఆరు వందల తొంబై ఎనిమిది మాత్రమే) లు బకాయి అయినారు మరియు **తేది. 01-01-2025** నుండి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.
స్థిరాస్థి వివరములు
కృష్ణాజిల్లా, SRO గుణదల, రామవరప్పాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డోర్ నెం.9-9, ఫ్లాట్ నెం.118, ఆర్.యస్ నెం.108/1 కలిగి మొత్తం 190 చ॥గ॥ లేదా 158.86 చ॥మీ॥లలో 13.57 చ॥గ॥ లేదా 11.34 చ॥మీ॥ల అవిభాజ్యపు జాయింట్ షేర్ "కామాక్షి రెసిడెన్సి"(రాము రెసిడెన్సి),1వ ఫ్లోర్ నెం.2 388 చ॥అ॥ల ప్లింత్, 55 చ॥అ॥ల కామన్, 20 చ॥అ॥ల టూ వీలర్ పార్కింగ్ కలిగి ఉన్నది. **ఫ్లాట్ సరిహద్దులు :తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఫ్లాట్ నెం.1 **పడమర:** ఓపెన్ టు స్కై **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **సైట్ సరిహద్దులు :తూర్పు:** 18 అడుగుల వైడ్ బజార్-38అ॥, **దక్షిణం:** ఫ్లాట్ నెం.117-45అ॥ **పడమర:** ఫ్లాట్ నెం.115-38అ॥ **ఉత్తరం:** ఫ్లాట్ నెం.119-45అ॥.
SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 (2) ప్రకారం రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు మీకు పంపబడింది, కానీ అది ధృవీకరించబడకుండా తిరిగి వచ్చినది (మృతమైనది). కావున దిగువ సంతకందారు పేర్కొన్న చట్టం ప్రకారం ఋణగ్రహీత/ల యొక్క చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించారు. అందుకే ఈ పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగినది. మీరు మంజూరు నిబంధనలను పాటించడంలో విఫలమైనందున, ఖాతా **ది.01-01-2025**న NHB మార్గదర్శకా ప్రకారం అకౌంట్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు **ది.01-01-2025** నుండి కాంట్రాక్ట్ వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నారు, లేని పక్షంలో పైన పేర్కొన్న వాటిని అమలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకం చేయవలసి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై ఋణగ్రహీతలు / హామీదారుల దృష్టిసారించవలసినదిగా కోరడమైనది.
తేది : 03-01-2025 సం/- అధీకృత అధికారి
స్థలము : విజయవాడ కెన్‌ఫిన్ హెూమ్స్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్
డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001. ఫోన్: 0891-2537792, 93245 17291.
ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
టు,
1) **మెస్సర్స్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ కొమ్మనబోయిన వినోద్ కుమార్, తండ్రి. కొమ్మనబోయిన కాలేశ్వర రావు,** డి.నెం.28-1-1/105, 3వ రోడ్డు, శాంతి నగర్, ఏలూరు-534004.
2) **శ్రీ కిరణ్ పెన్నేరు, తండ్రి. పి. నరసింహా రావు,** #10052, ప్రెస్టేజ్ ట్రాన్క్విల్, బుధిగెర్ క్రాస్, బెంగుళూరు-560049, కర్ణాటక.
3) **శ్రీమతి కొమ్మనబోయిన గిరి రాజా కుమారి, భర్త. కొమ్మనబోయిన కాలేశ్వర రావు,** ఇంటి నెం.28-1-105, 3వ రోడ్డు, శాంతి నగర్, ఏలూరు-534004.
4) **శ్రీమతి కొమ్మనబోయిన గిరి రాజా కుమారి, భర్త. కొమ్మనబోయిన కాలేశ్వర రావు,** ఇంటి నెం.28-1-105, 3వ రోడ్డు, శాంతి నగర్, ఏలూరు-534004.
5) **శ్రీ కొమ్మనబోయిన కాలేశ్వర రావు, తండ్రి. నాంచారయ్య,** లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్, లైన్, శాంతి నగర్, ఏలూరు.
6) **శ్రీ పెన్నేరు నరసింహా రావు, తండ్రి. నాంచారయ్య,** డి.నెం.5-186, దుర్గ నగర్, కానూరు, విజయవాడ-520007, కృష్ణా జిల్లా.
7) **శ్రీమతి పెన్నేరు రేవతి, భర్త. కిరణ్ పెన్నేరు,** #10052, ప్రెస్టేజ్ ట్రాన్క్విల్, బుధిగెర్ క్రాస్, బెంగుళూరు-560049, కర్ణాటక.
విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మెస్సర్స్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్ వారికి చెందిన ఆస్తి విక్రయించుట
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001 వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం **తేది.01.11.2019** న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తులను **తేది.08.01.2020** న స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
కావున, మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్ చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం పై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.
షెడ్యూల్ ఆస్తి వివరములు
ఐటమ్-1 : ఆం.ప్ర, కృష్ణా జిల్లా, హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలం మరియు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.195/1బి వద్ద గల విస్తీర్ణం 9176.58 చ॥అ॥లులోని అర్బన్ ఖాళీ భూమి **శ్రీ పెన్నేరు కిరణ్ మరియు శ్రీమతి పెన్నేరు రేవతి గార్లకు చెందినది. హద్దులు : తూర్పు :** మచిలీపట్నం నుండి కల్లూరు వెళ్ళు రోడ్డు, **పడమర :** నూకాల అన్నపూర్ణమ్మ మరియు ఇతరులు యొక్క స్థలం, **ఉత్తరం :** కామినేని కుటుంబరావు గారి స్థలం, **దక్షిణం :** శ్రీ అరిగె ప్రభాకర్ గారికి చెందిన 'ఎ' షెడ్యూల్ ఆస్తి.
ఐటమ్-2 : ఆం.ప్ర, కృష్ణా జిల్లా, హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలం మరియు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.195/1బి వద్ద గల విస్తీర్ణం 9176.58 చ॥అ॥లులోని అర్బన్ ఖాళీ భూమి **శ్రీ కొమ్మనబోయిన వినోద్ కుమార్ మరియు శ్రీ కొమ్మనబోయిన మధు నవీన్ గార్లకు చెందినది. హద్దులు : తూర్పు :** మచిలీపట్నం నుండి కల్లూరు వెళ్ళు రోడ్డు, **పడమర :** నూకాల అన్నపూర్ణమ్మ మరియు ఇతరులు యొక్క స్థలం, **ఉత్తరం :** అరిగె ప్రభాకర్ గారికి చెందిన స్థలం, **దక్షిణం :** బండి వారి ట్యాంక్ బండ్.
ఐటమ్-3 : ఆం.ప్ర, కృష్ణా జిల్లా, హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలం మరియు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.195/1బి వద్ద గల విస్తీర్ణం 4588.30 చ॥అ॥లులోని అర్బన్ ఖాళీ భూమి **శ్రీ కొమ్మనబోయిన మధు నవీన్ గారికి చెందినది. హద్దులు : తూర్పు :** మచిలీపట్నం నుండి కల్లూరు వెళ్ళు రోడ్డు, **పడమర :** నూకాల అన్నపూర్ణమ్మ మరియు ఇతరులు యొక్క స్థలం, **ఉత్తరం :** దేవరకొండ భవాని గారికి చెందిన స్థలం, **దక్షిణం :** కొమ్మనబోయిన వినోద్ కుమార్ & కొమ్మనబోయిన మధు నవీన్ గార్లకు చెందిన స్థలం.
ఐటమ్-4 : ఆం.ప్ర, కృష్ణా జిల్లా, హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలం మరియు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.195/1బి వద్ద గల విస్తీర్ణం 4588.30 చ॥అ॥లులోని అర్బన్ ఖాళీ భూమి **శ్రీ కొమ్మనబోయిన మధు నవీన్ గారికి చెందినది. హద్దులు : తూర్పు :** మచిలీపట్నం నుండి కల్లూరు వెళ్ళు రోడ్డు, **పడమర :** నూకాల అన్నపూర్ణమ్మ మరియు ఇతరులు యొక్క స్థలం, **ఉత్తరం :** పెన్నేరు కిరణ్ & రేవతి గార్లకు చెందిన స్థలం, **దక్షిణం :** కొమ్మనబోయిన మధు నవీన్ గారికి చెందిన స్థలం.
అధీకృత అధికారి
తేది : 24.12.2024 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్థలం : విశాఖపట్నం అసెస్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

TYGER HOME FINANCE
టైగర్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : శిఖర్, మిఠఖలి సర్కిల్ వద్ద, నవ్రంగ్‌పుర, అహ్మదాబాద్-380009, గుజరాత్, ఇండియా
కార్పొరేట్ కార్యాలయం : ఒన్ బికెసి, సి-వింగ్, 1004/5, 10వ అంతస్తు, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబై-400 051, మహారాష్ట్ర, ఇండియా.
సిఐఎన్ : U65999GJ2017PTC098960, వెబ్‌సైట్ : www.tygerhomefinance.in

సర్ఫాసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు/ హామీదారులు ఇక్కడ మీ స్థిరాస్తులను (సెక్యూరిటీలు) తనఖా పెట్టడం ద్వారా **టైగర్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** (గతంలో మెసర్స్.అదాని హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గా పేర్కొనబడిందికార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కంపెనీల రిజిస్ట్రార్ కార్యాలయం 6 జూన్ 2024న జారీ చేసిన ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్‌ను చూడండి, ఆతర్వాత 'టిహెచ్ఎఫ్‌పిఎల్' గా సూచించబడుతుంది) నుండి లోన్/ సదుపాయాలు పొందారు, మీ డిఫాల్ట్‌ల ఫలితంగా మీ రుణాలు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. **టైగర్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** బకాయిల రికవరీ కొరకు, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుతూ సెక్షన్ 13(2) ప్రకారం ఇందులోని విషయాలు ప్రచురించబడుతున్నాయి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేసింది.

రుణగ్రహీత/ సహ రుణగ్రహీత/ హామీదారుల పేరు/ లోన్ అకౌంట్ నం./ పాత లోన్ అకౌంట్ నం.	తనఖా ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది/ బకాయి మొత్తం/ బకాయి తేది
808HLL001168446 లేట్ శ్రీ.చొప్ప రాము, చట్టపరమైన వారసులు 1 మరియు సహ రుణగ్రహీత శ్రీమతి.చొప్ప వీరనాగ మల్లేశ్వరి (మృతుని భార్య) చట్టపరమైన వారసులు 2 మైనర్ కుమారుడు (మృతుని కుమారుడు), చట్టపరమైన వారసులు-3 మైనర్ కుమార్తె (మృతుని కుమార్తె)/ చొప్ప వీరనాగ మల్లేశ్వరి	ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, కనుమోలు సబ్ డివిజన్, బాపులపాడు మండలం, కోడూరుపాడు గ్రామం మరియు పంచాయతీ, డాక్యుమెంట్ మూల్యాంకనం నం.777 ప్రకారం డో.నం.6-155 వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎస్‌వై.నం.145/9లో కొలిచే మొత్తం పరిధి 73 చ.గ.లు. లేదా 61.32 చ.మీ.లు. **హద్దులు : తూర్పు :** 4 గజాల వెడల్పు పంచాయతీ బజారు, **పడమర :** 4 గజాల వెడల్పు పంచాయతీ బజారు, **ఉత్తరం :** రెడ్డి అచ్చుతరావు ఆస్తి, **దక్షిణం :** సలుమూరి కృష్ణ ఆస్తి.	19-అక్టోబర్-24, రూ.1169175/- తేది: 30-ఏప్రిల్-2024 నాటికి

మీరు రుణగ్రహీతలు/లు మరియు సహ-రుణగ్రహీతలు/హామీదారులు ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు పైన పేర్కొన్న మరింత వడ్డీతో పాటు పూర్తిగా చెల్లించవలసిందిగా కోరడమైనది. విఫలమైతే దిగువసంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయడానికి చట్టం క్రింద చర్య తీసుకోవడానికి నిర్బంధించబడతారు. చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై మీ దృష్టిని ఆహ్వానిస్తున్నాము, దీని ద్వారా మీరు పైన పేర్కొన్న నిబంధనలో నిర్దేశించిన వ్యవధిలో సురక్షిత ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు. దయచేసి పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన పేర్కొన్న సెక్యూరిటీలను మా సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకుండా మీరు నిరోధించబడ్డారు.
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ టైగర్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
తేది : 04.01.2025 సం/-
అనువాదంలో వ్యత్యాసం ఉన్నట్లయితే, ఇంగ్లీష్ వర్షన్‌ను పరిగణించగలరు. అధీకృత అధికారి

ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఫార్మసిస్ట్ ఉద్యోగాలు 15 కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుధారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తు నమూనా, ఇతర వివరాలు వైద్య ఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని భర్తీ చేసిన దరఖాస్తులతో పాటు నిర్దేశించిన దరఖాస్తు రుసుము, సర్టిఫికెట్లను ఈ నెల 4 నుంచి 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల దరఖాస్తులను కడప ప్రాంతీయ సంచాలకులు వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయానికి చేర్చాలని కోరారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబోమని ఆమె తెలిపారు.

అమెరికాలో పోలీసుల క్రౌర్యానికి గతేడాది 1250 మంది బలి

వాషింగ్టన్ : గతేడాది కాలంలో అమెరికా పోలీసుల హింసకు 250మందికి పైగా బలయ్యారని 'గ్రూపు ఆఫ్ మ్యాపింగ్ పోలీస్ వయెలెన్స్' అనే నేర దర్యాప్తు సంస్థ వెల్లడించింది. 2013 నుండి దేశంలో పోలీసుల హత్యల వివరాలను నమోదు చేస్తూ వచ్చిన ఈ సంస్థ ఆ గణాంకాలను విడుదల చేసింది. గతంలో ఎన్నడూ ఇంతమంది చనిపోలేదని పేర్కొంది. ప్రభుత్వ రికార్డులు, వార్తా కథనాల ద్వారా పోలీసుల హత్యల వివరాలను ఈ సంస్థ తెలుసుకుంటూ వుంటుంది. అమెరికాలో సగటున ప్రతి ఏడు గంటలకు ఒకరు చొప్పున పోలీసుల తుపాకీకి బలైనట్లు అది వెల్లడించింది. పోలీసుల కాల్పులు, లాఠీచార్జి, పోలీసు వాహనాలు ప్రజలపైకి దూసుకెళ్లడం వంటి ఘటనల్లో మరణించిన వారే వీరంతా. వీరిలో దాదాపు 31శాతం అంటే 387మంది హింసాత్మక నేరాల్లో మరణించారు. మరో 18శాతం మంది అంటే దాదాపు 200మంది ట్రాఫిక్ ఉల్లంఘనల ఆరోపణలపై లేదా సంక్షేమ తనిఖీల కోసం పోలీసులను పిలిచిన తర్వాత హత్యకు గురయ్యారు. మరో 8శాతం మంది ఎలాంటి నేరాలకు పాల్పడకపోయినా ప్రాణాలు కోల్పోయారు. హింసాత్మక యేతర నేరాలకు పాల్పడినవారు మరో 17శాతం మంది అని ఆ గ్రూపు పేర్కొంది.

తెలుగువారంతా ఒక్కటే

- నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థాయికి ఎదగాలి
- తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి
- ప్రపంచ తెలుగు మహాసభను ప్రారంభించిన చంద్రబాబు



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు.. శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడున్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్‌టిఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు.

"తెలంగాణ, ఎపి, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. ఎపి, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారే" అని చంద్రబాబు అన్నారు.

"ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. 1996లో ఐటికి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటి తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటిలో రాణిస్తున్నవారు. తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు టిడిపి ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయి" అని చెప్పారు.

ఐకమత్యంతో ఉన్నత స్థానాలకు ఎదగాలి

"దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోకూడదు. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్‌టిఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారు" అని చంద్రబాబు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి... తెలుగు భాష, సాహిత్యం, సస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటి తరం, భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ సమావేశాల్లో చర్చలు జరగనున్నాయి. వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు, సినీ నటులు, విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు.

బీహార్, ఎంపి విద్యార్థులకు రాహుల్ సంఘీభావం

న్యూఢిల్లీ : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్‌సి) అభ్యర్థుల నిరసనకు కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం సంఘీభావం ప్రకటించారు. విద్యార్థుల హక్కుల కోసం జరిగే పోరాటంలో వారికి అండగా ఉంటామని తెలిపారు. "ప్రభుత్వ నియామకాల్లో వైఫల్యం పెద్ద అన్యాయం. రిక్రూట్‌మెంట్ ప్రకటించలేదు. రిక్రూట్‌మెంట్ ప్రకటించినా సకాలంలో పరీక్షలు నిర్వహించడం లేదు. ఒకవేళ పరీక్షలు నిర్వహించినా ప్రశ్నాపత్రాలు లీకవుతున్నాయి. న్యాయం కోరిన యువతను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారు" అని రాహుల్ సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవతవకలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన ఇద్దరు విద్యార్థులను అరెస్ట్ చేశారని అన్నారు. డిసెంబర్ 13న నిర్వహించిన బిపిఎస్‌సి పరీక్షా పేపర్ లీకైందని, పరీక్షను మళ్లీ నిర్వహించాలని విద్యార్థులు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం తెల్లవారుజామున పూర్నియా ఎంపి పప్పుయాదవ్ మద్దతుదారులు సచివాలయ్ హాల్ట్ రైల్వే స్టేషన్‌లో రైల్ రోకో చేపట్టారు. రైల్‌రోకోను పోలీసులు అడ్డుకున్నారు.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దముడియం (వైఎస్ఆర్ జిల్లా)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వైఎస్ఆర్ జిల్లా పెద్దముడియం మండలంలోని కొండసుంకేసుల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండసుంకేసుల గ్రామానికి చెందిన మేడగం మహేశ్వర్ రెడ్డి (46) తనకున్న ఏడు ఎకరాల పొలంతోపాటు మరో ఎనిమిది ఎకరాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేశారు. పంటల దిగుబడి సరిగా రాకపోవడంతో నష్టాల పాలయ్యారు. పంటల సాగు నిమిత్తం సుమారు రూ.10 లక్షల వరకు అప్పు చేశారు. చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోవడంతో అప్పు తీర్చడం కష్టమైంది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సుబ్బా రావు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిం చారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని జమ్మల మడుగు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

दिल्ली विश्वविद्यालय
ఢిల్లీ విశ్వవిద్యాలయం

ప్రకటన నెం.ఆర్& పి/310/2024 తేదీ: 28.11.2024

పదవీకాలం/డిప్యూటేషన్ ఆధారంగా ఒక కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌కు నియామకం కోసం నిరూపితమైన నైపుణ్యం మరియు విజయవంతమైన ట్రాక్ రికార్డ్‌తో అర్హులైన మరియు అధిక ప్రేరణ పొందిన అభ్యర్థుల నుండి సూచించిన దరఖాస్తు ఫారమ్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. 7వ సీపిసి పే మ్యాట్రిక్స్ ప్రకారం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ పోస్ట్ స్కేల్ ఆఫ్ పే లెవెల్ 14ని కలిగి ఉంటుంది. దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి రెండు వారాల వరకు ఉంటుంది. వివరాల కోసం, దయచేసి యూనివర్సిటీ వెబ్‌సైట్: www.du.ac.in ని సందర్శించండి మరియు "జాబ్స్ అండ్ అపార్చునిటీస్" అండర్ ది హెడ్ "వర్క్ విత్ డియు" పై క్లిక్ చేయండి.
ఏదైనా అనుబంధం/ సవరణ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో మాత్రమే పోస్ట్ చేయబడుతుంది.

cbc 21231/12/0019/2425 రిజిస్ట్రార్

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ

గవర్నర్‌పేట బ్రాంచి (01451): డి.నెం. 27-18-85, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ, ఎ.పి - 520002

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 29-01-2025న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు రిజర్వు ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఇ-వేలం తేది & సమయం : 29-01-2025, మ॥ 11.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత / హామీదారుల వివరములు : శ్రీ కర్లపాలెం రవి కిరణ్ (ఋణగ్రహీత), తండ్రి : రామకృష్ణ, డి.నెం. 1-2-107-31, మారుతీనగర్, కొత్తపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500036.

బకాయి మొత్తం : రూ. 15,47,897.36/- (అక్షరాలా పదిహేను లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. **2879/2013, తేది : 07-11-2013.** శ్రీ కర్లపాలెం రవికిరణ్ గారి పేరిట ఆంధ్రప్రదేశ్, విజయవాడ, నున్న, పవర్ గ్రిడ్ దగ్గర, గుణదల రోడ్డు, ఆర్.ఎస్.నెం. 722/2ఎ వద్ద మహేశ్వరి హైట్స్ అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 301, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము. **అపార్ట్‌మెంట్‌కి హద్దులు : తూర్పు :** డొంక, **దక్షిణం :** గొల్లపూడి పంపింగ్ స్కీమ్ కెనాల్, **పడమర :** అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి సీతారావమ్మ గారి ఆస్తి, **ఉత్తరం:** బడిశ దుర్గ గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ. 20,34,000/- ధరావత్తు : రూ. 2,03,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీమతి టి. శ్రీలక్ష్మి** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచి నెం. **73061 42248 (M)** బ్రాంచి **Mail ID : ubin0801453@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

తేది : 30-12-2024 — **ఆథరైజ్డ్ ఆఫీసర్,**
ప్రదేశం : విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఎపి పేపర్ మిల్లులో సమ్మె సైరన్

- ఏడేళ్లుగా నోచుకోని నూతన వేతన ఒప్పందం
- పాలనా యంత్రాంగం ఆదేశాలు భేఖాతర్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పేపర్ మిల్లు ప్రధాన ద్వారం

రాజమహేంద్రవరంలోని ఎపి పేపరు మిల్లులో మరోసారి సమ్మె సైరన్ మోగింది. వేతన ఒప్పందంపై యాజమాన్య నిరంకుశ వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఆందోళన పట్టారు. గురువారం రాత్రి షిఫ్టు నుంచి ప్రారంభమైన ఈ ఆందోళన శుక్రవారమూ కొనసాగింది. ఎపి పేపరు మిల్లు ఆవరణలోనే కార్మికులు ఆందోళన ప్రారంభించారు. తమ రోజువారీ పనులను నిలిపివేశారు. యాజమాన్యం మెయిన్ గేటు వద్ద పోలీసులను ఏర్పాటు చేసి రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులను సైతం లోనికి వెళ్లనీయకుండా అడ్డుకుంది. జిల్లాలో భారీ పరిశ్రమల్లో ఒకటైన ఎపి పేపరు మిల్లులో కార్మిక చట్టాలకు కొన్నేళ్లుగా యజమాన్యం యథేచ్ఛగా తూట్లు పొడుస్తోంది. పేపరు మిల్లులో 728 మంది పర్మినెంట్ కార్మికులు, సుమారు రెండు వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారు. 1972 నుంచి 2019 వరకు 14 వేతన ఒప్పందాలు జరిగాయి. కార్మికుల కష్టంతో ఫ్యాక్టరీ రూ.1,300 కోట్ల లాభాల్లో ఉన్నా కార్మికుల కనీస డిమాండ్‌ను సైతం పట్టించుకోవడం లేదు. కార్మికులు కోరిన విధంగా నూతన వేతన ఒప్పందం జరిగితే కేవలం రూ.36 కోట్లు మాత్రమే యాజమాన్యం అదనంగా చెల్లించాల్సి వస్తుంది. అయినా,మొండి వైఖరి వీడట్లేదు. దీంతో, మిల్లు లాభాల బాటలో ఉంటే,కార్మికులు కష్టాల బాటలో ఉన్నారు. దీంతో, నూతన వేతన ఒప్పందం కోసం 14 కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్నాయి. యాజమాన్యంతో గతంలో పలుమార్లు జరిపిన చర్చలు విఫలమవ్వడంతో గత్యంతరంలేని పరిస్థితుల్లో కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. గతేడాది మార్చిలో 22 రోజులపాటు కార్మికులు సమ్మె చేశారు. ఆ సందర్భంగా అప్పటి కలెక్టరు మాధవీలత అధ్యక్షతన జరిగిన చర్చల్లో మూడు వారాల్లో సమస్య పరిష్కరిస్తామని యాజమాన్య ప్రతినిధులు హామీ ఇచ్చారు. దీంతో, కార్మికులు సమ్మె విరమించారు. అప్పటి నుంచి దశల వారీగా అనేక చర్చలు జరిగినా ఫలితం లేకపోయింది. దీంతో, కార్మికులు మళ్లీ సమ్మెలోకి వెళ్లారు.

పసిపాపపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 25 ఏళ్ల జైలు

ప్రజాశకి-విజయనగరం కోట

విజయనగరం జిల్లాలో సంచలనం రేపిన పసిపాపపై లైంగిక దాడి ఘటనలో నిందితుడికి 25 ఏళ్ల కఠిన కారాగారశిక్ష పడింది. నిందితుడికి శిక్ష వేస్తూ పోక్సో న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి శుక్రవారం తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్‌పి వకుల్ జిందాల్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. రామభద్రపురం మండలం నేరెళ్లవలస పంచాయతీ జన్నివలసలో గత ఏడాది జులై 13న ఉయ్యాల్లో ఉన్న ఆరు నెలల పసిపాపపై అదే గ్రామానికి చెందిన బోయిన ఎరుకన్నదొర (40) లైంగిక దాడికి పాల్పడ్డాడు. అప్పట్లో నిందితుడిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. డిఎస్‌పి పి.శ్రీనివాసరావు, అప్పటి బొబ్బిలి రూరల్ సిఐ ఎస్.తిరుమలరావు, రామభద్రపురం ఎస్ఐ జ్ఞాన ప్రసాద్‌దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 25ఏళ్ల జైలుశిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఆరు నెలల్లోనే నిందితుడికి శిక్షపడేలా అభియోగ పత్రాలు దాఖలు చేసిన పోలీసు అధికారులను ఎస్‌పి ఈ సందర్భంగా అభినందించారు.

పర్యాటక అభివృద్ధిలో తొలి అడుగు

- తాటిపూడిలో బోటింగ్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్

ప్రజాశక్తి-గంట్యాడ (విజయనగరం జిల్లా)

తాటిపూడి రిజర్వాయర్‌లో బోటింగ్ ప్రారంభం ద్వారా విజయనగరం జిల్లా పర్యాటక అభివృద్ధిలో తొలి అడుగుపడిందని చిన్న తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గంట్యాడ మండలంలోని తాటిపూడి రిజర్వాయర్‌లో సాహస జలక్రీడలను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రయివేట్ భాగస్వామ్య (పిపిపి) విధానంలో పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించాలని నిర్ణయించిందని చెప్పారు. దీనిలో భాగంగా వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించామన్నారు. సాహస జల క్రీడల్లో భాగంగా రిజర్వాయరులో తొలిదశలో వాటర్ ట్యాక్సీలు, స్పీడ్ బోట్లు ఏర్పాటు చేశారని చెప్పారు. రెండో దశలో జలక్రీడలను ఏర్పాటు చేయనున్నారని, మూడో దశలో హౌస్‌బోట్లు, ఫ్లోటింగ్ కాటేజీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో ఈ సంస్థ ఇక్కడ బోటింగ్ ఏర్పాట్లు చేస్తోందన్నారు. రిజర్వాయరు అవతల ఉన్న దిగువ కొండపర్తి గిరిజనుల కోసం అటవీశాఖ ఆధ్వర్యంలో బోటు సౌకర్యాన్ని కూడా త్వరలోనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని మంత్రి వెల్లడించారు. తాటిపూడి ప్రాజెక్టు ఈ ప్రాంతానికి రావడంలో బుచ్చి అప్పారావు కృషి ఎంతో ఉందన్నారు. అనంతరం విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాలవలస యశస్విని మాట్లాడారు. కార్యక్రమంలో వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా కార్యనిర్వహణ అధికారి జి.పాపారావు, మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ జగన్నాథం, జలవనరుల శాఖ ఇఇ వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

రికెల్టన్, బవుమా సెంచరీలు

దక్షిణాఫ్రికా 316/4

కేప్‌టౌన్: పాకిస్తాన్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్ రికెల్టన్ భారీ శతకంతో మెరిసాడు. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ టెస్ట్‌లో రికెల్టన్(176నాటౌట్)కి తోడు కెప్టెన్ బవుమా(106) సెంచరీతో కదం తొక్కాడు. మార్‌క్రమ్(17), ముల్డర్(5), స్టబ్స్(0) నిరాశపరిచినా.. రికెల్టన్, బవుమా సెంచరీలతో రాణించి దక్షిణాఫ్రికా జట్టును ఆదుకున్నారు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 4వికెట్ల నష్టానికి 316పరుగులు చేసింది. పాకిస్తాన్ బౌలర్లు అఘా సల్మాన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

జింబాబ్వేకు ఆధిక్యత

ఆఫ్ఘనిస్తాన్‌తో రెండో టెస్ట్

బులవాయో: ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండోటెస్ట్‌లో ఆతిథ్య జింబాబ్వే జట్టు పట్టు బిగిస్తోంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్‌ను 157పరుగులకే ఆలౌట్ చేసిన జింబాబ్వే అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో 243పరుగులు చేసింది. దీంతో ఆ జట్టుకు 86పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆఫ్ఘనిస్తాన్‌ను రెండోరోజు ఆట ముగిసే సరికి 46పరుగులకే 3వికెట్లు పడగొట్టి పట్టు బిగించింది. ఆఫ్ఘన్ జట్టు ఇంకా 40 పరుగులు వెనుకబడి ఉంది. ఇరుజట్ల మధ్య జరిగిన తొలి టెస్ట్ డ్రా అయ్యింది.

బహిరంగ ప్రకటన

ICICI Bank | **బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమన్మహల్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు పంపిన తేదీ/నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేదీ
1.	వసీమ్ అక్రమ్ ఎం డి/ సయ్యద్ రబియా/డి.నెం.6-3-1216/63, ఫ్లాట్ నెం.102, మెథడిస్ట్ కాలనీ, శ్రీనివాస నిలయం అపార్ట్‌మెంట్, అమీర్‌పేట్ బేగంపేట్, మేడ్చల్ మల్కాజ్‌గిరి,హైదరాబాద్-500016/ LBHYD00006977039/ LBHYD00006980894/ LBHYD00006982530/ TBHYD00006748651	'ఏ' షెడ్యూల్: కృష్ణా జిల్లా, మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామం తాలూకా, పునాదిపాడు గ్రామ పంచాయితీ ఏరియా, ఆస్తి నాకు చెప్పిన పద్ధతిలో, పై స్వభావంలో బదిలీ చేయబడింది మరియు ఆ తేదీ నుండి నేటి వరకు యాజమాన్యం యొక్క అన్ని సంపూర్ణ హక్కులు నాకు బదిలీ చేయబడినవి, మరియు ఈ రోజు ఆస్తి మీకు స్వాధీనంతో విక్రయించబడింది, పునాదిపాడు గ్రామం, రీసర్వే నెం: 312/6, మొత్తం విస్తీర్ణం 1554.73 చ.గ.లలో పశ్చిమం వైపు 1445.83 చ.గ.ల ఆస్తి మరియు దాని సరిహద్దులు: తూర్పు: కెనాల్ గట్టు కొంత విస్తీర్ణం & మద్దుల శివరామ కృష్ణ ప్రసాద్‌కి చెందిన ఆస్తి కొంత విస్తీర్ణం, దక్షిణం: విజయవాడ-మచిలీపట్నం రోడ్డు కొంత విస్తీర్ణం పడమర: చలపతి రాఘవయ్య ఆస్తి, ఉత్తరం: చలవాది లక్ష్మీ నరసింహ ఆస్తి, ఈ నాలుగు సరిహద్దుల మధ్య స్థలం 1445.83 చ.గ.లు, ఉమ్మడి హక్కు 36.14 చ.గ.ల కు సమానం. 'బి' షెడ్యూల్: పై పేర్కొన్న షెడ్యూల్ 'ఏ' లో 'శివరామ్ టవర్స్' నిర్మాణంలో ఉన్న ఆస్తి అపార్ట్‌మెంట్ బిల్డింగ్, మరియు రెండవ అంతస్తు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-4లో, ఈ ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: మెట్లు &కారిడార్, దక్షిణం: ఓపెన టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, ఈ నాలుగు సరిహద్దుల మధ్య ఫ్లాట్ యొక్క 717 చ.అ.ల ప్లింత్ ఏరియా 120 చ.అ.ల కామన్ ఏరియా, డోర్ నెం:5-138, అసెస్‌మెంట్ నెం.938, ప్రస్తుత సర్వీస్ నెం.6521119003713తో కూడినది.	29/11/2024 Rs. 32,51,911.22/-	04/10/ 2024
2.	అబ్దుల్ రెహమాన్/ షబానా బేగం/ 74/10/1/974-10-1/9, ఎలక్ట్రిసిటీ కాలనీ, 9వ లైన్ ఆటో నగర్ గేట్, విజయవాడ విజయవాడ-520007/ /TBVJW00006469439	కృష్ణా జిల్లా, మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, కనుమోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు,బాపులపాడు మండలం, కోడూరుపాడు, గ్రామ పంచాయతీ పరిధి, కోడూరుపాడు గ్రామం తాలూకా, ఆర్.ఎస్.నెం.51/1, విజయలక్ష్మి హౌసింగ్ ఎపిసీఆర్‌డిఏ ఫైల్ నెం. ఆర్‌సి నెం.2-2108/2014, ఎల్‌పి 99/2015/విజిఏ, ఆమోదించబడిన లేఅవుట్ వెంచర్ "పెరల్ సిటీ', ఫ్లాట్ నెం.49, ఇది నాకు వారసత్వంగా వచ్చింది, విక్రయించబడింది మరియు మీకు అప్పగించబడింది 183.33 చ.గ.ల ఖాళీ స్థలం మరియు దాని సరిహద్దులు: తూర్పు: 40అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.48 ఆస్తి, పడమర: ప్లాట్ నెం.36 ఆస్తి, ఉత్తరం: ప్లాట్ నెం.50 ఆస్తి, ఈ నాలుగు సరిహద్దుల మధ్య 183.33చ.గ.లు లేదా 153.28 చదరపు మీటర్ల ఆస్తి.	28/11/2024 Rs. 7,59,395.18/-	06/07/ 2024
3.	సీనువాసన్ ఆర్/ శాంత రంగసామి/ డోర్ నెం.2-340-46, హుండవల్లి ఉండవల్ గ్యాస్ కార్యాలయం ప్రక్కన, గుంటూరు-522501/ LBGTR00005717723 / LBGTR00006419343	ఒలకూరు కిల్పాడి గ్రామం, తిండివనం తాలూకా, విల్లుపురం జిల్లా లోని ఆయన్ పుంచై సర్వే నెం.98/1, సబ్ డివిజన ప్రకారం, న్యూ సర్వే నెం.98/1జి (హెక్టార్ 0.04.0 ఎకరాలు) కలిగియునన హెక్టార్లు 0.84.5 ఎకరాలలకుగాను 4.335చ.అ.లు (హెకార్లు 0.04.0) విస్తీర్ణపు ఖాళీగా ఉన్న భూమి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: శ్రీ చిన్నరాజ్ ప్లాట్, దక్షిణం: 17 అ.ల వెడల్పు ఉమ్మడి మార్గం, తూర్పు: రోడ్డు, పడమర: శ్రీ పరమానందం ప్లాట్, కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం, తూర్పు వైపు: 52.60 అ.లు, ఉత్తరం నుండి దక్షిణం, పడమర వైపు: 52.60అ.లు, తూర్పు నుండి పడమర, ఉత్తరం వైపు: 82.80చ.అ.లు, తూర్పు నుండి పడమర, దక్షిణం వైపు:82.80అ.లు మరియు తిండివనం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అవరైపక్కం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, విల్లుపురం జిల్లా, ఒలకూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పై పేర్కొన్న ఆస్తి కలదు.	22/11/2024 Rs. 40,54,095.52/-	03/09/ 2024
4.	దిడ్ల ఆశాలత/ఇ.నెం.21/497-6, లక్ష్మణ్ రావు పురం, కృష్ణా, మచిలీపట్నం-521001/ LBVJW00006498040/ TBVJW00006494446	రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా ఆర్.ఎస్.నెం.374, సర్వే వార్డ్ నెం.4, రెవెన్యూ వార్డ్ నెం.17, సిడింబివారి అగ్రహారం, మచిలియాపట్నం, కృష్ణా జిల్లా-521001లోని 200 చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణపు స్థలంలో నిర్మించిన 2354చ.అ.ల ప్లింత్ ఏరియా/ నిర్మితమైన ఏరియాతో గ్రౌండ్ & మొదటి అంతస్తులు కలిగియున్న డి.నెం.17/ 298-విఎల్టీ మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: సిడింబి పాండురంగ వైటల్ స్థలం28.10 అ.లు, దక్షిణం: 30అ.ల మున్సిపల్ రోడ్డు 27.10 అ.లు, తూర్పు: సిడింబి రామకృష్ణ స్థలం 63.5 అ.లు, పడమర: సిడింబి రామకృష్ణ స్థలం 63.5 అ.లు	12/11/2024 Rs. 82,69,128.86/-	03/08/ 2024
5.	బాల శివ ఫణీంద్ర మొవ్వ & మొవ్వ వెంకటేశ్వరరావు/డి నెం.6-227, సర్వే నెం.46, ఇందు టెక్స్‌టైల్స్ ప్రైవేట్, ఎద్రుమలగిరి, కృష్ణా, రూమ్ నెం.013859, కృష్ణా-521178/ LBGTR00003364092	షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి రోడ్, హొసన్న మందిర్ ఎదురుగా, గుంటూరు లోపల మునిసిపల్ కార్పొరేషన్ పరిమితులు, గుంటూరు సిటీ, డి.నెం.483/బి, ఎక 2-50 సెంట్లు గోరంట్ల గ్రామం, గుంటూరు సిటలి, దీని విస్తీర్ణం 885.75చ.గ.లతో "శ్రీనివాస సిటాడెల్" అపార్ట్‌మెంట్ కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులుగా: తూర్పు: కనపర్తికళ్యాణ చక్రవర్తికు చెందిన సైటు-126'-6", దక్షిణం: గంగిశెట్టి శంకర్ మరియు ఇతరులకు చెందిన సైటు-62'-3", పడమర: 30 అ.ల వెడల్పు రోడ్డు-127'-8" ఉత్తరం: 33 అ.ల వెడల్పు రోడ్డు-63'-2". ఈ సరిహద్దుల పరిధిలో 885.75 చ.గ.లు లేదా 740.60 చ.మీ.ల సైట్‌లో., షెడ్యూల్-బి: పై పేర్నొన 'ఏ' షెడ్యూలు ఆస్తి యొక్క పూర్తి విస్తీర్ణంలోని 47.377 చ.గ.లు లేదా 39.613 చ.మీ.ల విస్తీర్ణపు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా భాగం. పైన పేర్కొన్న 'ఏ' షెడ్యూల్ సైటులో నిర్మించిన "శ్రీనివాస సిటాడెల్" అపార్ట్‌మెంట్లు యొక్క (ఉమ్మడి ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాతోకలిపి) 1150 చ.అ.ల ప్లింత్ ఏరియాతోపాటుగా మొదటి అంతస్తులోగల అసంపూర్తి ఫ్లాట్ నెం.104లోసహా. సరిహద్దులు: తూర్పు: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, దక్షిణం: 6'-6" వైడ్ ఉమ్మడి కారిడార్ , కామన్ లిఫ్ట్ అండ్ ఓపెన్ టు స్కై, ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.103 మధ్య, పడమర: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా రోడ్డుకు ఆనుకుని, ఉత్తరం: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా రోడ్డుకు ఆనుకుని. ఈ సరిహద్దులలో మొదటి అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.104, సదరు "శ్రీనివాస సిటాడెల్" అపార్ట్‌మెంట్ యొక్క స్టిల్ట్ మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లలో కలదు మరియు అన్ని సౌకర్యాలతో పాటు మరియు దాని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, సౌలభ్యాల హక్కులతో సహా, అనుబంధాలు మొ॥న స్టిల్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియా.	30/11/2024 Rs. 30,87,983.70/-	06/04/ 2023
6.	భవానీ విక్రమ్ జోషి/ విక్రమ్ జోషి/ బొప్పూడి సత్యనారాయణ/ డి.నెం.16-23-3- 4ఏ, పల్లమరాజు నగర్, రోడ్ నెం.1, డైరీ ఫారమ్ సెంటర్, కాకినాడ-533003/ LBVJW00003232001	షెడ్యూల్-ఏ: స్థలం ఆస్తి షెడ్యూల్ (ప్రాజెక్ట్ స్థలం): కాజా గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.లోని సర్వే నెం.లు 83/ఏ (పార్ట్), 83/బి3 (పార్ట్), 84, 85/3 (పార్ట్) మరియు 86/ఏ (పార్ట్) యొక్క ఫార్మింగ్ పార్ట్ మరియు ఎక 13.75 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆస్తి మరియు యాక్సెస్ రోడ్ మరియు ఆస్తి, తూర్పు: కీలక అగ్రో ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరుల ఆస్తి, దక్షిణం: 60 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్రతిపాదిత 40 అ.ల వెడల్పు రోడ్. (షెడ్యూల్ స్థలం ఫేజ్-1) రామకృష్ణ వెనుజియా యొక్క మరియు తరువాత సాధారణ అభివృద్ధిలో భాగంగా మరియు సాధారణ రోడ్లు, క్లబ్‌హౌస్, సౌకర్యాల భాగస్వామ్యం ఆధారంగా రామకృష్ణ వెనుజియా యొక్క తదుపరి దశలలో దాని ప్రక్కనే ఉన్న మరిన్ని భూములను చేర్చబడుతుంది. మరియు సౌకర్యాలు మొ॥నవి. షెడ్యూల్-బి ఆస్తి (ఆస్తి దీని ద్వారా వెండీ/లకు విక్రయించబడుతుందని అంగీకరించబడింది): షెడ్యూలు "ఏ" ఆస్తి (లివింగ్ ఓపెన్ ఏరియా/టాట్‌లాట్ ఏరియా & క్లబ్‌హౌస్)లోని 35 చ.గ.లకు సమానమైన విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా "రామకృష్ణ వెనుజియా"గా తెలసిని మల్టీ-స్టోర్డ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ యొక్క బేస్‌మెంట్‌లో ఒక కార్‌పార్కింగ్ తో పాటుగా టవర్ నెం.4లోని 15వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.4151గల ఉమ్మడి ఏరియాలతోకలిపిన 1700 చ.అ.ల సూపర్ బిల్ట్‌అప్ ఏరియా విస్తీర్ణపు రెసిడెన్షియల్ ఫ్లాట్ మొత్తం. మరియు అపార్ట్‌మెంట్‌కు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్ & ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం:ఓపెన్ టు స్కై.	28/11/2024 Rs. 54,42,258.76/-	30/06/ 2024
7.	మాచర్ల నాగరాజు/యర్రగుంట్ల సుజాత/3 17 13 14, పాటూరు చౌడేశ్వరి ఆలయం, వెనుకవైపు, నరసరావుపేట, గుంటూరు-522601/ LBGTR00006275397/ TBGTR00006253102	నరసరావుపేట (రిజిస్ట్రార్ డివిజన్) నరసరావుపేట (సబ్-డివిజన్) నరసరావుపేట మండలం, కేసానుపల్లి గ్రామ పంచాయతీ ఆస్తి వివరాలు: కేసానుపల్లి గ్రామం, డి.నెం.324-సి 2, ఎక 1-62 సెంట్ల భూమి, ఎస్.ఎన్.ఆర్.లగ్జరీ హోమ్స్ ప్లాట్స్‌లోకి విభజించబడిన, ప్లాట్ నెం.31 ఇల్లు మీకు అమ్మబడింది. దీని సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం: 33, 34 ఆస్తి సరిహద్దు 26 అ.లు, దక్షిణం: ప్లాట్ నెం:32 ఆస్తి సరిహద్దు 55 అ.లు, పడమర: 25 అడుగుల వెడల్పు రోడ్డు సరిహద్దు 26 అ.లు, ఉత్తరం: ప్లాట్ నెం. 30 ఆస్తి సరిహద్దు 55 అ.లు, ఈ నాలుగు సరిహద్దుల మధ్య 158.89 చ.గ.లు లేదా 132.83 చ.మీ.లకు సమానమైనది, 1275 చ.గ.ల ప్లింత్ ఏరియా ఆర్‌సిసి స్టోర్డ్ ఇంటితో కొత్తగా నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్.	25/11/2024 Rs. 41,06,682.08/-	01/09/ 2024

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేదీ: 04 జనవరి, 2025 — **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ — **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్**

దేరాబాబా సహా మరో నలుగురికి నోటీసులు

న్యూఢిల్లీ : హత్య కేసులో సిబిఐ పిటిషన్‌పై దేరాబాబా సహా మరో నలుగురికి సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. నిర్దోషులుగా విడుదలైన దేరాబాబా సహా నలుగురిని సిబిఐ పిటిషన్‌పై ప్రతిస్పందించాల్సిందిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. 2024, మే 28న పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సిబిఐ సవాలు చేసింది. 2002లో సెక్ట్ మాజీ మేనేజర్ రంజిత్ సింగ్ హత్య కేసులో దేరాబాబా సహా మరో నలుగురిని నిర్దోషులుగా విడుదల చేసిన సంగతి తెలిసిందే.

పన్సారే హత్య కేసు దర్యాప్తుపై పర్యవేక్షణ అనవసరం

- సత్వర విచారణకు బాంబే హైకోర్టు ఆదేశం

ముంబయి : సిపిఐ సీనియర్ నేత, హేతువాది గోవింద్ పన్సారే హత్యపై దర్యాప్తును ఇక పర్యవేక్షించబోమని బాంబే హైకోర్టు పేర్కొంది. 2015 ఫిబ్రవరి 16 ఉదయం 9.15గంటల సమయంలో కొల్హాపూర్ నగరంలో వారి ఇంటికి సమీపంలో మోటార్ సైకిల్‌పై వచ్చిన గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో గోవింద్ పన్సారే, ఆయన భార్య ఉమా పన్సారే గాయపడ్డారు. 20వ తేదీన గోవింద్ పన్సారే మరణించగా, ఆయన భార్య బతికి బయటపడ్డారు. ఈ కేసులో న్యాయం త్వరగా అందేలా చూసేందుకు రోజువారీ ప్రాతిపదికన విచారణ సాగించాల్సిందిగా కొల్హాపూర్ సెషన్స్ కోర్టును హైకోర్టు ఆదేశించింది. రికార్డులు, దర్యాప్తు అధికారి అందజేసిన రహస్య నివేదికలను పరిశీలించగా, పిటిషనర్లు తమ ప్రకటనల్లో, మెమోరాండంల్లో చేసిన ఆరోపణలను అన్ని కోణాల నుండి తీవ్రవాద నిరోధక బృందం (ఎటిఎస్) దర్యాప్తు చేసిందని తెలుస్తోంది. పరారీలో వున్న ఇద్దరు నిందితుల అరెస్టు మినహా ఇంక దర్యాప్తు చేయడానికి ఏమీ మిగల్లేదు" అని జస్టిస్ అజయ్ గడ్కారి, జస్టిస్ కమల్ ఖటాలతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం పేర్కొంది. సిఆర్‌పిసిలోని 173(8) సెక్షన్ కింద పేర్కొన్న తదుపరి దర్యాప్తును చేపట్టడం ద్వారా పరారీలోని నిందితులను అరెస్టు చేయడానికి అవసరమైన ప్రయత్నాలను దర్యాప్తు సంస్థ చేస్తోందని బెంచ్ పేర్కొంది. పారిపోయిన ఆ ఇద్దరిని దర్యాప్తు చేయడమే మిగిలివుందని స్పష్టమైనందున, ఈ కోర్టు తదుపరి దర్యాప్తు నిరంతరంగా పర్యవేక్షించడం అనవసరమని అభిప్రాయపడింది. నిందితులను అరెస్టు చేసిన తర్వాత ఆ విషయాన్ని విచారణా కోర్టుకు దర్యాప్తు సంస్థ తెలియజేయవచ్చని బెంచ్ పేర్కొంది.

జమ్ము కాశ్మీర్‌లో సాధారణ స్థితి నెలకొనలేదు

- సిఎం ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్ : తీవ్రవాద దాడులు కొనసాగుతూనే వుండడంతో జమ్ముకాశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు పూర్తిగా నెలకొనలేదని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. 370వ అధికరణ కాశ్మీర్ యువత మనసులో వేర్పాటువాద బీజాలు నాటిందని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం లోయలో తీవ్రవాదాన్ని అంతమొందించడమే కాకుండా తీవ్రవాద వ్యవస్థనే నిర్మూలించిందని హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించిన మరుసటి రోజు అబ్దుల్లా స్పందించారు. షా ప్రకటనపై ఏమీ చెప్పాలనుకోవడం లేదని అన్నారు. 'ఈ రోజు కూడా కొన్నిచోట్ల దాడులు జరిగినట్లు వార్తలందాయి. ఇప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. ఇదంతా ఒక ప్రక్రియ, రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాల్సి వుందని' అబ్దుల్లా విలేకరులతో అన్నారు. మంచు బాగా కురుస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వ సన్నాహాల గురించి ప్రశ్నించగా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నామన్నారు. గతంలో కూడా ఇలాంటి అనుభవాలు వున్నందున ఒకవేళ ఏమైనా లోపాలు వుంటే వాటిని ఈసారి సరిదిద్దుకుంటున్నామని చెప్పారు. గత కాలంతో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్ పరిస్థితి కూడా మెరుగుపడిందన్నారు.

6 శాతం పడిపోయిన గాజా జనాభా

- ఇజ్రాయిల్ దాడులే కారణం

గాజా : పాలస్తీనా భూభాగంపై ఇజ్రాయెల్ దాడులు సాగిస్తున్న ఈ 15 నెలల కాలంలో గాజా జనాభా 6 శాతం దాకా పడిపోయింది. ఈ దాడుల్లో చనిపోయిన పాలస్తీనియన్ల సంఖ్య 45,500 కు చేరింది. పాలస్తీనీయులను ఇంత పెద్దయెత్తున ఊచకోత కోయడం అరబ్–ఇజ్రాయెల్ సంఘర్షణ చరిత్రలో ఇదే ప్రథమం అని పాలస్తీనా సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ ఒక ప్రకటనలో తెలిపింది.

వెస్ట్ బ్యాంక్‌లో, ఇజ్రాయెల్ ఆక్రమణ దాని దూకుడును కొనసాగిస్తోంది. 2024 చివరి నాటికి వెస్ట్ బ్యాంక్‌లోని 34 లక్షల మందితో కలుపుకుంటే 2024లో పాలస్తీనా మొత్తం జనాభా 55 లక్షలు. అంటే గాజా జనాభా 21 లక్షలన్న మాట. అంతకు ముందు సంవత్సరంతో పోల్చుకుంటే గాజా జనాభా 6 శాతం పడిపోయింది. గాజాలో ఆరోగ్య సదుపాయాలను ఇజ్రాయిల్ ధ్వంసం చేయడం వల్ల 60,000 మంది గర్భిణీ స్త్రీలు ప్రమాదంలో ఉన్నారని పిసిబిఎస్ సర్వేలో తేలింది. సుమారు 1, 55,000 మంది గర్భిణీ, పాలిచ్చే స్త్రీలు ప్రసవానంతర ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆ సర్వే పేర్కొంది.

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

కేరళ ప్రభుత్వం అంగీకారం

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

కేరళ విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల పోరాటం విజయవంతమైంది. విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి కేరళ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. సుదీర్ఘ పోరాటం విజయవంతం కావడంతో కేరళ ఉద్యోగ వర్గాన్ని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) అభినందించింది. విద్యుత్ ఉద్యోగులు, కేరళ ఎలక్ట్రిసిటీ బోర్డు వినియోగదారులకు అనుకూలంగా సమస్యను పరిష్కరించడం కోసం కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఇఇఎఫ్ఐ స్వాగతించింది. అదే సమయంలో ఖర్చు తగ్గింపు పేరుతో విద్యుత్ రంగంలో ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలో పని చేయించాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చే కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించింది. 2024 డిసెంబర్ 17 నుండి కేరళలోని విద్యుత్ ఉద్యోగుల సంఘాలు నిరవధికంగా ఆందోళన చేస్తున్నాయి. కేరళ రాష్ట్ర విద్యుత్ బోర్డు (కెఎస్ఇబి) వర్కర్స్ అసోసియేషన్‌తో 2024 అక్టోబర్ 22న కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయడానికి యాజమాన్యం విముఖత చూపడంతో పోరాటం ఉధృతమైంది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ఈనెల 2న ఉద్యోగులతో చర్చలు జరిపారు. 912 మంది ఉద్యోగుల నియామకం, కారుణ్య నియామకాలకు సంబంధించిన సమస్యలను ఆయన పరిష్కరించారు. ఇతర సమస్యలను 45 రోజుల వ్యవధిలో చర్చించి పరిష్కరించేందుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేశారు.

ఈ కమిటీలో ఇద్దరు యూనియన్ ప్రతినిధులు, ఛైర్మన్ నేతృత్వంలో ఇద్దరు మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ఉంటారు. ఈ విజయం కేరళ విద్యుత్ ఉద్యోగుల పోరాట స్ఫూర్తిని తెలియజేసింది. పరిశ్రమలకు, కార్మికులకు అనుకూలంగా చర్యలు తీసుకున్నందుకు కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాన్ని ఇఇఎఫ్ఐ అభినందించింది. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ఉద్యోగాలను మరింత కాంట్రాక్టీకరణ, అవుట్ సోర్సింగ్ చేసేందుకు మొగ్గు చూపుతున్నాయని సంఘం ప్రధాన కార్యదర్శి ప్రశాంత ఎన్.చౌదరి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను తుదికంటా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఢిల్లీని దోచుకున్నారు

- ఆప్‌పై ప్రధాని వ్యాఖ్య
- బిజెపి వ్యక్తిగత విమర్శలు చేస్తోంది : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీకి ఆప్ ఆపద కలిగించిందని, దోచుకుంటోందని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కావాలంటే తాను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడినని అన్నారు. కేజ్రీవాల్ ఇటీవల నిర్మించిన భవనంలో ఖరీదైన వస్తువులు వాడారని బిజెపి స్థానిక నేతలు చేసిన ఆరోపణల నేపథ్యంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా చిహ్నంగా మారిందని అన్నారు. ఢిల్లీ అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించాలని అన్నారు.

వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్న బిజెపి : కేజ్రీవాల్

బిజెపి రాజకీయ దుర్వినియోగానికి, వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతోందని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ విమర్శించారు. ప్రధాని ఆరోపణలపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీ ప్రజల కోసం బిజెపి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వుంటే తన 43 నిమిషాల ప్రసంగంలో 39 నిమిషాల పాటు ఢిల్లీ ప్రజలు, వారు భారీ మెజారిటీతో ఎన్నుకున్న ప్రభుత్వానికి శాపనార్థాలు పెట్టేవారు కాదని, చేసిన అభివృద్ధి చెప్పి ఉండేవారని అన్నారు. పదేళ్లలో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను జాబితా చేసేందుకు రెండు మూడు గంటలు కూడా సరిపోవని అన్నారు. రాజకీయ దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రధాని మోడీ యత్నిస్తున్నారని చెప్పారు.

కంభంపాటి హరిబాబు

అజయ్ కుమార్ భల్లా

ఒడిశా, మణిపూర్ గవర్నర్లుగా హరిబాబు, భల్లా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మణిపూర్ గవర్నర్‌గా అజయ్ కుమార్ భల్లా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హరిబాబుతో ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చక్రధారి శరణ్‌సింగ్ ప్రమాణం చేయించారు. రాజధాని భువనేశ్వర్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సిఎం మోహన్ చరణ్, మాజీ సిఎం నవీన్‌పట్నాయక్, మంత్రులు తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హరిబాబు 2021 జులైలో తొలిసారి మిజోరం గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. గత నెలలో ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ రాజీనామా చేయడంతో ఆ స్థానంలో హరిబాబును నియమిస్తున్నట్లు అప్పట్లో రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది.

బైడెన్ దంపతులకు మోడీ ఖరీదైన గిఫ్ట్‌లు

- జిల్ బైడెన్‌కు రూ.17 లక్షల విలువ చేసే వజ్రం
- బైడెన్‌కు రూ.5.30 లక్షల విలువ చేసే బహుమతులు

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు, ఆయన కుటుంబానికి 2023లో పలువురు విదేశీ ప్రముఖుల నుంచి వేల డాలర్లు విలువ చేసే ఖరీదైన బహుమతులు అందాయి. అందులో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన కానుకలు అత్యంత ఖరీదైనవి. గతేడాది జూన్‌లో ప్రధాని మోడీ అమెరికాలో మూడు రోజులు పర్యటించిన సందర్భంగా ఆయనకు శ్వేతసౌధం(వైట్‌హౌజ్)లో బైడెన్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోడీ.. బైడెన్ దంపతులకు ఖరీదైన బహుమతులను అందజేశారు. రూ.17 లక్షల విలువ చేసే 7.5 క్యారెట్ల గ్రీన్ డైమండ్‌ను జిల్ బైడెన్‌కు, రూ.5.34 లక్షలకు పైగా విలువ చేసే ఎర్ర చందనంతో తయారైన బాక్స్‌ను, 'ది టెన్ ప్రిన్సిపల్ ఉపనిషద్స్' పేరుతో ఉన్న పుస్తకాన్ని, ఒక ప్రతిమను, ఆయిల్ ల్యాంప్‌ను జో బైడెన్‌కు గిఫ్ట్‌గా ఇచ్చారు. 2023లో బైడెన్ కుటుంబానికి లభించిన బహుమతుల్లో ఇవే అత్యంత ఖరీదైనవి కావటం విశేషం. ఈ డైమండ్‌ను పరిశోధనశాలలో తయారు చేశారు. భూమి నుంచి వచ్చిన వజ్రం తరహాలోనే ఆ గ్రీన్ డైమండ్ మెరుపులు ఉంటాయని తెలిసింది. 2022, నవంబర్‌లో మోడీ ఒక వెయ్యి డాలర్ల విలువైన ఒక పెయింటింగ్‌ను అమెరికా అధ్యక్షుడికి అందించారు. కాగా, మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్ష బాధ్యతల బిడెన్ దిగిపోనుండగా.. డొనాల్డ్ ట్రంప్ ఆ బాధ్యతలను స్వీకరించనున్న విషయం విదితమే.

గతేడాది ఆగస్టులో 850 డాలర్ల(రూ.72 వేలకు పైగా) విలువైన బహుమతిని మోడీ.. ప్రెసిడెంట్ మాజీ డిప్యూటీ అసిస్టెంట్, ఇండో–పసిఫిక్ వ్యవహారాల సమన్వయకర్త అయిన కుర్ట్ క్యాంప్‌బెల్‌కు అందించారు. క్యాంప్‌బెల్ ప్రస్తుతం అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రిగా ఉన్నారు. అంతకు ముందు ఇద్దరు అమెరికన్ సెనెటర్లు మిచ్ మెక్‌కొన్నెల్, చార్లెస్ స్క్యూమర్‌లకు ఒక్కొక్కరికి 125 డాలర్ల విలువైన బహుమతులను అందించారు.మోడీ బాటలోనే భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, అదనపు జాతీయ భద్రతా సలహాదారు రాజిందర్ ఖన్నాలు నడిచారు. గతేడాది జనవరి, జులైలలో అజిత్ దోవల్.. 485 డాలర్ల విలువైన వెండి జాగ్వార్ విగ్రహాన్ని, 638 డాలర్ల విలువైన చెక్కతో తయారైన ఏనుగు ప్రతిమను అమెరికా జాతీయ భద్రతా సలహాదారుగా ఉన్న జాకోబ్ సులివాన్‌కు అందించారు. రాజిందర్ ఖన్నా.. 202లో యూఎస్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అడ్వైజర్ ఎలిజబెత్ షేర్‌వుడ్–రాండాల్‌కు 3,980 డాలర్ల విలువైన వెండి ఏనుగు ప్రతిమను బహుమతిగా ఇచ్చారు. అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ వైస్ ఛైర్మన్‌గా ఉన్న ఫిలిప్ జఫర్‌సన్‌కు భారత ప్రభుత్వం 602 డాలర్ల విలువ చేసే బహుమతులను అందించినట్టు తెలిసింది. పేరు తెలియని ఒక దాత నుంచి తనకు 500 డాలర్ల విలువ చేసే కష్మెరె సిల్క్ రగ్గు అందినట్టు యూఎస్ నేషనల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగి ఒకరు వెల్లడించటం గమనార్హం. 2023లో బిడెన్ దంపతులు అందుకున్న ఖరీదైన బహుమతుల వివరాలను యునైటెడ్ స్టేట్స్ చీఫ్ ఆఫ్ ప్రోటోకాల్ కార్యాలయం తాజాగా విడుదల చేసింది.

యూన్‌ను అరెస్టు చేయకుండానే వెనుదిరిగిన అధికారులు

- సోమవారం నాటికల్లా అరెస్టు చేస్తాం

సియోల్: ఏకపక్షంగా ఎమర్జెన్సీ విధించి అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు శుక్రవారం చేసిన యత్నాలు విఫలమయ్యాయి. దీంతో దర్యాప్తు అధికారులు వట్టి చేతులతో అధ్యక్షుని నివాసం నుండి వెనుదిరిగారు. సస్పెండయిన అధ్యక్షుడు యూన్‌పై జారీ అయిన అరెస్టు వారెంట్ల గడువు ఈ నెల6 వ తేదీ (సోమవారం) దాకా ఉన్నందున ఈ లోగా ఆయనను అరెస్టు చేస్తామని అధికారులు తెలిపారు. అభిశంసించబడిన నేత నివాసం వెలుపల ఆయన మద్దతు దారులు, వ్యతిరేకులు వేర్వేరు శిబిరాలుగా ఏర్పడి పరస్పర వ్యతిరేక నినాదాలిచ్చుకుంటున్నారు. యూన్ గత కొన్ని వారాలుగా ఇంట్లోనే దాక్కున్నారు. యూన్ అరెస్టు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూసేందుకు తాము యత్నిస్తున్నామని, ఒక వేళ అయన అరెస్టును ఎవరైనా అడ్డుకుంటే వారు ప్రాసిక్యూషన్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఉన్నత దర్యాప్తు అధికారి ఓహ్ డాంగ్ వూన్ హెచ్చరించారు.

7 కొత్త విమానాశ్రయాలు

(మొదటిపేజీ తరువాయి)

1,379 ఎకరాల్లో నిర్మించాలని గతంలోనే నిర్ణయించినట్లు, 635 ఎకరాల భూసేకరణ పూర్తయ్యిందన్నారు. మరో 745 ఎకరాలు సేకరించాల్సి ఉందని చెప్పారు. దీనికి ఇప్పటికే అన్ని అనుమతులు మంజూరైనట్లు చెప్పారు. ఈ ప్రాంతం బిపిసిఎల్ రిఫైనరీ వస్తోందని, వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నందున కార్గోకు, ఇండస్ట్రీకి సేవలందించేలా రూపొందించాలని సిఎం చంద్రబాబు సూచించారు. శ్రీ సిటీ సెజ్‌లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారని, దీనికి ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. నాగార్జున సాగర్ వద్ద 1,670 ఎకరాల్లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారని, దీనికి 500 ఎకరాలు సేకరించాల్సి ఉందని, అటవీ అనుమతులు రావాల్సి ఉందన్నారు. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్ట్ 1,123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించగా, సమీపంలో ఒకవైపు రాజమండ్రి, మరోవైపు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లు ఉండటంతో ఫీజిబులిటీని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. తుని–అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించగా, ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉన్నట్లు అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని, ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ అవసరం ఉందని, తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్ట్‌కు అవకాశం ఉందని ఈ అంశాన్ని పరిశీలించాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గన్నవరం ఎయిర్ పోర్ట్ విస్తరణ పనులపై ముఖ్యమంత్రికి అధికారులు ప్రెజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్‌ను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్‌గా ఎయిర్ పోర్టు డిజైన్ సిద్ధం చేయగా, ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని అధికారులను సిఎం ఆదేశించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పనుల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

రాష్ట్రంలో ఎయిర్‌పోర్ట్‌లతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్‌పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని, వాటిని దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఈ సమీక్షలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతోపాటు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైనాలో కొత్త వైరస్ కలకలం!

బీజింగ్ : చైనాలో కొత్త వైరస్ కలకలం రేపింది. ఈ వైరస్‌ను 'మెటా న్యూమో వైరస్' (ఎంవిపి) గా పిలుస్తున్నారు. 2001లోనే దీనిని గుర్తించామని అంటున్నారు. దీని బారిన పడినవారు జలుబు, దగ్గు, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బందిపడు తున్నారు. ఈ వైరస్ లక్షణాలుగా వీటిని భావిస్తున్నారు. ఉత్తర చైనాలో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా వుంది. ఈ నేపథ్యంలో చైనాలో పరిస్థితులపై ఆసియా దేశాలు దృష్టి సారించాయి. కరోనాకు ఎలాంటి లక్షణాలైతే వున్నాయో ఆలాంటి లక్షణాలే ఈ వైరస్‌లో కూడా కనిపిస్తున్నాయని, రోగ నిరోధక శక్తి తక్కువగా వున్నవారు వీటి బారిన పడే అవకాశం వుందని డాక్టర్లు చెబుతున్నారు. చైనాలో వైరస్ వార్తలను నిశితంగా పరిశీలిస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. 14ఏళ్లలోపు వయసు గల పిల్లల్లో హెచ్‌ఎంవిపి కేసులు పెరిగాయని, అంతర్జాతీయ సంస్థలతో దీనిపై నిరంతరంగా మాట్లాడుతున్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) అధికారి ఒకరు తెలిపారు. భారత్‌లో ఇప్పటివరకు ఇలాంటి కేసులేవీ లేవని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అతుల్ గోయల్ చెప్పారు.

ఆలయాల కబ్జాకే...

(మొదటిపేజీ తరువాయి)

ఆర్‌ఎస్‌ఎస్ హిందూత్వ ప్రచారం చేస్తోందని అన్నారు. వీరు చెప్పేవి ఆచరణలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్లు లేకుండా పోతాయని, ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయని హెచ్చ రించారు. కుల వివక్ష, అంటరానితనం పెరుగు తుందన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు బిజెపి కుతంత్రం చేస్తోందనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలను రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

క్రీడాకారులకు అభినందనలు

జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన క్రీడాకారులకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు తెలిపారు. జ్యోతి, దీప్తి అర్జున అవార్డులకు ఎంపికకావడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. మనూబాకర్‌కు నామినేషన్ చేయకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో కేంద్రం ఇవ్వాల్సి వచ్చిందని, అది ఆమెకు దక్కిన గౌరవమని అన్నారు. అలాగే గుకేష్‌కూ అభినందనలు తెలిపారు.

ఆదిత్యను అభినందిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్

శభాష్ రెడ్ వలంటీర్ ఆదిత్య !

- 140 కిమీ సైకిల్ యాత్ర
- 14 ఏళ్ల యువ కామ్రేడ్‌కు అభినందనలు

చెన్నయ్ : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తమిళనాడు రాష్ట్ర 24వ మహాసభ విజుపురంలో శుక్రవారం ప్రారంభమైంది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబీ ఈ మహాసభను ప్రారంభించారు. మహాసభ తొలి రోజున 14 ఏళ్ల ఆదిత్య ప్రధాన ఆకర్షణగా నిలిచారు. మహాసభ నిర్వహణలో స్వచ్ఛందంగా సేవలందించేందుకు ఆదిత్య ఏకంగా 140 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేశారు. తంబారం నుంచి మహాసభ వేదికైన విజుపురం వరకు అతను ఈ యాత్ర సాగించారు. మహాసభలో సేవలందించేందుకు అంత దూరం నుంచి సైకిల్ పై వచ్చిన యువ కామ్రేడ్ ఆదిత్యను సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కోఆర్డినేటర్ ప్రకాష్ కరత్, మరో పొలిట్‌బ్యూరో సభ్యులు జి రామకృష్ణన్ కూడా పాల్గొన్నారు.

తొలుత మహాసభ ప్రారంభ సూచికగా ప్రతినిధుల విప్లవ నినాదాల మధ్యన సీనియర్ నేత ఎస్ఎ పెరుమాల్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. ప్రారంభ సెషన్‌కు కేంద్ర కమిటీ సభ్యులు పి షణ్ముగం అధ్యక్షత వహించగా..మరో కేంద్ర కమిటీ సభ్యులు యు వాసుకి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సిపిఐ, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శులు ఆర్ ముధురాసన్, పి అసైతంబీ సౌహార్ద్ర సందేశమిచ్చారు. తదనంతరం జరిగిన ప్రతినిధుల సెషన్‌లో సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి కె బాలకృష్ణన్ నివేదిక ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 500 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు.

జర్నలిస్టు ఇల్లు కూల్చివేతపై కలెక్టర్, అధికారులపై క్రిమినల్ కేసు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని యోగి సర్కార్ 'బుల్డోజర్ న్యాయం' పేరుతో చేస్తున్న దుర్మార్గం అక్కడి అధికారుల మెడకు చుట్టుకుంది. ఓ జర్నలిస్ట్ ఇంటిని అక్రమంగా కూల్చేశారన్న కేసులో.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఐఎఎస్ అధికారి, జిల్లా పోలీసులు, ఇంజినీర్లు సహా మొత్తం 26 మంది అధికారులపై క్రిమినల్ కేసు నమోదైంది. నేరపూరిత కుట్ర, నకిలీ పత్రాలు సృష్టించటం, చట్టాన్ని ఉల్లంఘించటం సహా మొత్తం 16 నేరాల్ని వారిపై మహారాజ్‌గంజ్ జిల్లా పోలీసులు నమోదుచేశారు.

2019 సెప్టెంబర్ 13న మహారాజ్‌గంజ్ పట్టణంలోని సీనియర్ జర్నలిస్టు మనోజ్ తిబ్రేవాల్ ఆకాశ్‌కు చెందిన రెండంతస్తుల ఇంటిని అధికారులు అక్రమంగా కూల్చివేయటం వివాదానికి దారితీసింది. లీగల్ నోటీసులు ఇవ్వకుండా, నష్టపరిహారం చెల్లించకుండా.. కొన్ని నిమిషాల వ్యవధిలో బుల్డోజర్‌తో ఇంటిని అధికారులు కూల్చివేశారు. ఇంటితోపాటు, అందులోని మెడికల్ షాప్ కూడా పూర్తిగా ధ్వంసమైంది. నగదు, ఇతర విలువైన వస్తువులు తీసుకోనివ్వకుండా, తన తల్లిని, గర్భంతో ఉన్న వదినను పోలీసులు బలవంతంగా బయటకు పంపారని తిబ్రేవాల్ ఆరోపించారు. ఇంటి జాగాలో ఐదు అడుగులు మాత్రమే రహదారి విస్తరణలో పోతుందని అధికారులు తొలుత చెప్పారని, ఒక్క రాత్రిలో ప్లాన్ అంతా మార్చేసి.. ఇంటినంతా కూల్చేశారని ఆయన పేర్కొన్నారు. రహదారి విస్తరణకు సంబంధించి అధికారులు అవినీతి, ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారని, అందువల్లే ముందు అనుకున్న ప్లాన్ మారిందని తెలిపారు. ఇంటి కూల్చివేతలకు ఆదేశాలిచ్చిన ఆనాటి జిల్లా కలెక్టర్ అమర్‌నాథ్ ఉపాధ్యాయ, అడిషనల్ కలెక్టర్ కుంజ్ బిహారీ అగర్వాల్, మహారాజ్‌గంజ్ మున్సిపల్ ఇఒ రాజేశ్ జైశ్వాల్, ఎస్ఇ మణికాంత్ అగర్వాల్, ఇతర ఇంజినీర్లు, స్థానిక ఎస్ఐ, ఇతర అధికారులను నిందితులుగా ఎఫ్ఐఆర్ పేర్కొంది. జర్నలిస్టు ఆకాశ్ ఇంటి కూల్చివేత ఘటనలో బాధ్యులపై చర్యలు చేపట్టాలంటూ సుప్రీంకోర్టు గత ఏడాది నవంబర్‌లో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. ఆకాశ్‌కు రూ.25 లక్షలు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నది. 'బుల్డోజర్ న్యాయం చెల్లుబాటు కాదు. ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు' అంటూ యోగి ప్రభుత్వానికి స్పష్టం చేసింది.

ఆస్తి హక్కు రాజ్యాంగ హక్కు

- తగిన నష్టపరిహారమివ్వకుండా ఏ వ్యక్తి ఆస్తినీ లాక్కోలేం : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఆస్తి హక్కు రాజ్యాంగ హక్కు అని భారత సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వకుండా ఏ వ్యక్తి ఆస్తినీ లాక్కోలేమని తెలిపింది. 44వ రాజ్యాంగ సరవణ చట్టం–1978 ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించిన విషయం విదితమే. అయితే, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 300(ఎ) ప్రకారం మానవ, రాజ్యాంగ హక్కుగా కొనసాగుతున్నదని వివరించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.ఆర్ గవాయ్, జస్టిస్ కె.వి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 300(ఎ).. చట్టం ద్వారా తప్పితే.. ఏ వ్యక్తీ తన ఆస్తిని కోల్పోకూడదని చెప్పింది. బెంగళూరు–మైసూరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కారిడార్ ప్రాజెక్ట్ (బీఎంఐసీపీ) కోసం భూసేకరణకు సంబంధించి కర్నాటక హైకోర్టు 2022లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీలుపై సుప్రీంకోర్టు తన తీర్పును వెలువరించింది. ఆస్తి హక్కు ప్రాథమిక హక్కు కానప్పటికీ.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300(ఎ) ప్రకారం ఇది రాజ్యాంగ హక్కు అని ధర్మాసనం తెలిపింది. ఒక వ్యక్తికి చట్ట ప్రకారం తగిన పరిహారం చెల్లించనపుడు ఆ వ్యక్తి ఆస్తిని కోల్పోలేడని ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పరిహారంపై అత్యున్నత న్యాయస్థానం తన తీర్పులో స్పష్టం చేసింది.

మణిపూర్‌లో ఎస్‌పి కార్యాలయంపై దాడి

- నిరసనకారులకు, పోలీసులకు గాయాలు

ఇంఫాల్ : ఇంఫాల్ తూర్పు జిల్లా సరిహద్దు సైబోల్ గ్రామంలో ఇటీవల మహిళలపై లాఠీఛార్జిని నిరసిస్తూ శుక్రవారం కుకీ సంఘాల ఆధ్వర్యాన పెద్దఎత్తున ప్రజలు ఎస్‌పి కార్యాలయాన్ని ముట్టడించారు. గ్రామంలో బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్ బలగాలు మోహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. పోలీసులు, నిరసనకారుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొందరు రాళ్లు విసిరారు. ఈ ఘటనలో కాంగ్‌పోక్పి ఎస్‌పి ఎం.ప్రభాకర్‌సహా పలువురు పోలీసులకు, నిరసనకారులకు గాయాలయ్యాయి. పలు పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయి. డిసెంబర్ 31న బంకర్ల తొలగింపును అడ్డుకున్న మహిళలపై పోలీసులు లాఠీఛార్జి చేయడంతోపాటు బాష్ప వాయువును ప్రయోగించిన సంగతి తెలిసిందే.

22ఎ కింద 1.88 కోట్ల ఎకరాలు

(మొదటిపేజీ తరువాయి)

తహశీల్దార్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. డీమ్డ్ టు బి అప్రూవ్ అయితే అందుకు సంబంధించిన తహశీల్దార్‌ను బాధ్యుడిని చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రైల్వేట్రాక్‌లు దేవాదాయ భూముల్లో నుంచి వెళితే ఆ పరిహారాలు అప్పటి ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులకు వెళ్లాయన్నారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరించ కుండా పరిష్కరించినట్లు అధికారులు చూపెడితే వారిపై చర్యలుంటాయన్నారు. భూముల మార్కెట్ విలువ పెంపు, రిజిస్ట్రార్ విలువ పెంపు అంశాలను ఆయా ప్రాంతాల అభివృద్ధిని బట్టి నిర్ణయిస్తామ న్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు సమీపంలో ఎకరా రూ.2 కోట్లు పలుకుతోందని, రిజిస్ట్రార్ విలువ మాత్రం ఎకరా రూ.15 లక్షలు మాత్రమే ఉందన్నారు. ఇటువంటివన్నీ సరిచేస్తామన్నారు. కొందరు తహశీల్దార్లు దొంగ పాస్ పుస్తకాలు ఇవ్వడంతో వాటితో బ్యాంక్ లోన్ల కుంభకోణానికి కారణమయ్యారన్నారు. ఈ నెల 20 వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. సంక్రాంతి తర్వాత కొత్త పాస్ పుస్తకాలు రాజముద్రతో ఇస్తారన్నారు. ఈ సదస్సులో ఐఅండ్ పిఆర్ మంత్రి పార్థసారథి, విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

చింటూ గాడి మరో ప్రపంచం!

చింటూ గాడికి తన ఇంటి వెనుక
పెరట్లో ఉందో చిట్టి ప్రపంచం
కలతలు చింతలు లేని ప్రపంచం
అలకలు అరమరికలు ఉండవచ్చట
వాడు ముద్దుగా దానికి 'మై డ్రీమ్' అని
పేరు కూడా పెట్టెనట!

నవ్వులు పువ్వులై విరబూసెనచట
చిట్టి చిట్టి చిన్నారులంతా కలిసి మెలిసి
ప్రతి రోజు సాయంత్రం కబుర్లు చెప్పుకుంటూ
ఆడుకుంటూ తుళ్లుతూ పడుతూ లేస్తూ
ఉండే గొప్ప ప్రదేశం అదేనట

గొప్పలు మెప్పులు ఉండవచ్చట
అక్కడకి వచ్చిన వారు ఎవరైనా సరే
అందరూ సమానమేనట
చూసిన పెద్దలు మురిసెనట

చిన్నారులైనా అరమరికలు లేకుండా
కలిసి మెలిసి ఉండాలని
చక్కని సందేశం ఇచ్చెనని సంతోషించిరట
సెలవులొస్తే చాలు తుర్రున
రయ్యని పిల్లలంతా అక్కడికి ఒకటే పరుగట!

అప్పుడప్పుడు పిల్లలంతా కలిసి
తమకు నచ్చిన మొక్కలని కూడా
నాటుతూ పెంచెరచట
ఈ మాట ఆ నోట ఈ నోట
పక్క వీధికి కూడా పాకిందట
అందరి నోటా ఒకటే మాట

అప్పటినుంచి ఆ వీధికి హీరో చింటూనేనట
సెల్ ఫోన్ వీడి పిల్లలంతా
ఆ ప్రపంచానికే పరుగులు తీసెనట
అది చూసిన పెద్దలంతా హాయిగా
ఊపిరి తీసుకునెరట

సెల్ఫోన్ బెడద ఈ విధంగానైనా
చింటూ వలన తీరినందుకు
అంతా కలిసి అభినందించెరట
ఆటలు పాటలు ఉంటే పిల్లలు
ఆరోగ్యంగా ఉందును కదా

చక్కని స్నేహం చూపెను మార్గం
చీకు చింత లేక ముందుకు
సాగును కదా బాల్యం
బాలల ప్రపంచం పెద్దలకు కూడా
ఆదర్శమేనని చింటూ ప్రపంచం తెలిపెనట!

- పేలూరి వెంకట మీనాక్షి,
నరసాపురం.



he_ b_g _oy
ha_ _nt s_n
_wl t_p mu_

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

నేను గీసిన బొమ్మ



- టి.కౌశిక్ అభిరామ్,
5వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆరుచుక్కల లిపితో జీవితాన వెలుగు

నేడు ప్రపంచ బ్రెయిలీ లిపి దినోత్సవం

'మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది
ఎదిగిన కొద్దీ ఒదగమని అర్థమందులో ఉంది
అపజయాలు కలిగిన చోటే గెలుపు పిలుపు వినిపిస్తుంది
ఆకులన్నీ రాలినచోటే కొత్త చిగురు కనిపిస్తుంది'

అంటూ 'నా ఆటోగ్రాఫ్ సినిమా'లోని ఈ పాటను చంద్రబోస్ రాయగా కెఎస్ చిత్ర పాడారు. విభిన్న ప్రతిభావంతుల జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షిస్తూ సాగిన ఈ పాట ఎంతో ప్రాచుర్యం పొందింది. చూపులేని వారి జీవిత గమనాన్ని పట్టి చూపించింది. పుట్టుకతోనే అంధులుగా జన్మిస్తున్న పిల్లలు నేడు బ్రెయిలీ లిపిలో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. అంధ పిల్లలను తన ఒడిలో చేర్చుకొని, వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దుతోంది విజయ మేరి సంయుక్త అంధ బాలల పాఠశాల. విజయవాడ నగరంలోని గుణదలలోని కార్మెల్‌నగర్‌లో ఈ పాఠశాలను 1987లో బిషప్ జోసఫ్ తుమ్మా స్థాపించారు. గత 37 సంవత్సరాల ప్రస్థానంలో సుమారు 300 మంది విభిన్న ప్రతిభావంతులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. పదోతరగతి తర్వాత ఉన్నత విద్యాభ్యాసం చేయటానికి కూడా తమ వంతు సహాయ సహకారాలను ఈ పాఠశాల యాజమాన్యం అందజేస్తోంది.

ఈ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న అంధ ప్రతిభావంతులు బ్యాంకులు, బీమా, రిజిస్ట్రార్, రెవెన్యూ, కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయాలు, ప్రభుత్వాసుపత్రులు, పాఠశాలలు, కళాశాలల్లో సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, అధికారులు, మేనేజర్లు, బోధకులుగా పనిచేస్తున్నారు. తమ జీవితాల్లో స్థిరపడి సమాజంలో అందరితో ధీటుగా తమ జీవితాలను కొనసాగిస్తున్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆటోనగర్ బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్‌గా పూర్వ విద్యార్థి నాగరాజు పనిచేస్తున్నారు. నాగమణి కెనరా బ్యాంక్ ఆఫీసర్‌గా, శివకృష్ణారెడ్డి (ఒంగోలు) లాయర్‌గా, ఎనేబుల్ ఇండియా మేనేజర్‌గా మోజేష్ చౌదరి (బెంగుళూరు), విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో సీనియర్ అసిస్టెంట్‌గా చార్లెస్, చంద్రశేఖర్, రిజిస్ట్రార్ ఆఫీసర్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా నాగమ్మ పనిచేస్తున్నారు. ఇక్కడే చదువుకున్న పి.రవికుమార్ ఇదే స్కూల్లో ఇప్పుడు ఉపాధ్యాయుడిగా ఉన్నారు. పి.సాయిజ్యోతి మంగళగిరిలో టీచర్‌గా పనిచేస్తూ కవయిత్రిగా కూడా రాణిస్తూ ఎందరో మన్ననలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 43 మంది బాలికలు, 47 మంది బాలురు ఉన్నారు.

ఆరుచిక్కల లిపిలో విద్యాభ్యాసం

చూపులేని బాలబాలికలు రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఉన్నారో ఈ యాజమాన్య ప్రతినిధులే స్వయంగా తెలుసుకుని వారి తల్లిదండ్రులను సంప్రదించి ఈ పాఠశాలలో చేర్పిస్తారు. విద్యాబోధనతో పాటుగా హాస్టల్ సదుపాయం కూడా కల్పిస్తారు.

చూపులేని బాలబాలికల జీవితాల్లో కేవలం స్పర్శ ద్వారానే మనోనేత్రాన్ని తెరిపించి అక్షర జ్ఞానం ద్వారా ప్రపంచ జ్ఞానాన్ని తెలుసుకునే మార్గాన్ని కనిపెట్టిన లూయీ బ్రెయిలీ మనో జ్ఞానజ్యోతిని నింపారు. తనలాంటి వారి జీవితాల్లో వెలుగు నింపటానికి ఆయన ఆరు చుక్కల లిపిని రూపొందించారు. అంధ విద్యార్థులు వాటిని వేలితో తాకుతూ భావాన్ని గ్రహిస్తారు. బ్రెయిలీ లిపిలో పాఠ్య పుస్తకాలతోపాటు అన్ని ప్రముఖ గ్రంథాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పాఠశాలలో విద్యార్థులు ఆరు చుక్కల లిపి ద్వారా తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో చదవటం, రాయటం నేర్చుకుంటున్నారు. సోషల్, సైన్స్, గణితంలోని అంశాలను ఆడియో లైబ్రరీ ద్వారా ఎంబోజ్డ్ మ్యాప్‌లు, త్రీడీ మోడళ్ల వంటి బోధనోపకరణాలను ఉపయోగించటం ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.

వీరు టచ్ అండ్ ఫీల్ మెథడ్‌ను ఉపయోగించటం ద్వారా అబాకస్‌ను కూడా నేర్చుకోగలుగుతున్నారు. వీరు పరీక్ష రాసేటప్పుడు వేరొకరి సహాయం పొందొచ్చు. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న వారిని స్క్రైబర్స్‌గా అనుమతిస్తారు.

ఆటలూ ప్రత్యేకమే...

సాధారణ బాలబాలికల వలె వీరికి రన్నింగ్, షాట్‌పుట్, త్రోబాల్, చెస్ (ప్రత్యేకబోర్డు), క్రికెట్ (సౌండ్‌బాల్), స్టాండ్ జంప్, లాంగ్‌జంప్, డిస్కస్‌త్రో, స్కిప్పింగ్ వంటివి నేర్పిస్తున్నారు. వివిధ సందర్భాల్లో పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ వీరికి మ్యూజిక్, డ్యాన్స్ తరగతులను నిర్వహిస్తున్నారు. క్యాషియో వంటి ఇనుస్ట్రుమెంట్లపై శిక్షణ ఇస్తున్నారు.

ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా టాక్ బ్యాక్, ఐఫోన్ నుంచి వాయిస్ ఓవర్ ద్వారా అంధులు ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లి రాగలగటం, ఫోన్‌పే, ఊబర్, ఓలాలు బుక్ చేసుకోవటం, ఫుడ్ ఆర్డర్లు పెట్టుకోవటం వంటి పనులు తమకు తామే చేసుకునే విధంగా శిక్షణ ఇస్తున్నారు. ఫోన్లకు ట్యాప్ స్క్రీన్ రీడర్ ద్వారా స్క్రీన్‌పైన ఉన్న సాఫ్ట్‌వేర్‌ను ఎంపిక చేసుకోవటం, ఫోన్లకు వచ్చే టెక్స్ట్ మెసేజ్‌లు, పిడిఎఫ్ ఫైళ్లను ఫోన్‌లో వినగలుగుతున్నారు. వీరికి కంప్యూటర్ శిక్షణ ఇచ్చే ఈర్ల వెంకట్ కూడా అంధుడే.

- యడవల్లి

అక్కున చేర్చుకుంటున్నాం

కొందరు తల్లిదండ్రులు పేదరికం, ప్రత్యేక విద్య పట్ల అవగాహన లేకపోవటం, బిడ్డలను వదలలేని ప్రేమ వంటి కారణాలతో తమ అంధ సంతానికి చదువు చెప్పించరు. అలాంటి తల్లిదండ్రులకు ఈ ప్రత్యేక విద్య పట్ల అవగాహన కల్పించి, ఆ పిల్లలకు మా పాఠశాలలో చేర్పిస్తాము. విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతులుగా తీర్చిదిద్దగలుగుతున్నాం. అంధ బాలబాలికల జీవితాల్లో జ్ఞాన వెలుగు రేఖలు ప్రసరింపజేసేందుకు సిస్టర్లు రాజరాజేశ్వరి, తారసిల్లామేరి, విజయకుమారి తదితర కమ్యూనిటీ సిస్టర్లు, టీచర్లు తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారు.

- సిస్టర్ రాజరాజేశ్వరి,
ప్రధానోపాధ్యాయురాలు,
విజయ మేరి సంయుక్త అంధ బాలల పాఠశాల,
గుణదల, విజయవాడ.
సెల్ : 94941 86092

రంగవల్లి



16 చుక్కలు 2 వరుసలు, 2 వచ్చేవరకు (సరి చుక్క)

- అనుమోలు రజిత,
వైరా,
ఖమ్మం జిల్లా.

మా చిరునామా
మెయిల్ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

ప్రేక్షకులు బాగా ఆనందిస్తారు

- మీనాక్షి చౌదరి

'ఇప్పటివరకూ నేను సీరియస్ రోల్స్‌తోపాటుగా గ్లామర్ పాత్రలు మాత్రమే చేశా. కానీ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో మొదటిసారి కామెడీ స్పేస్‌లో కాప్ రోల్ ప్లే చేయడం చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది. నన్ను కాప్ రోల్‌లో చూడటం ఆడియెన్స్‌కి ఓ కొత్త ఎక్స్‌పీరియన్స్. ఫస్ట్‌టైం ఇందులో యాక్షన్ సీక్వెన్స్‌లు చేశా. ప్రేక్షకులు బాగా ఆనందిస్తారు.' అని నటి మీనాక్షి చౌదరి అన్నారు. వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచార కార్యక్రమంలో భాగంగా మీనాక్షి మీడియాతో మాట్లాడారు.

మూడు సినిమాల్లో రకుల్

అర్జున్‌కపూర్, రకుల్‌ప్రీత్‌సింగ్ భూమీ ఫడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వినోదభరితమైన సినిమా 'మేరే హస్బెండ్ బీబీ'. 'లవ్ ట్రయాంగిల్ నహీ హై...సర్కిల్ హై' (ప్రేమ ముక్కోణం కాదు.. వలయం) అనేది ఈ సినిమా క్యాప్షన్. ముదస్సర్ అజీజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. వసు భగ్నానీ, జాకీ భగ్నానీ నిర్మిస్తున్నారు. ఈసినిమాను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లుగా మేకర్లు ప్రకటించారు. హిందీలో అజయ్‌దేవ్‌గన్ 'దే దే ప్యార్ దే 2' చిత్రంలో నటిగా రకుల్ నటిస్తున్నారు. కమల్‌హాసన్, కాజల్ అగర్వాల్ నటించిన 'ఇండియన్ 3' చిత్రంలో రకుల్ ఓ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాలు కూడా షూటింగ్‌లో ఉన్నాయి.

నేడు రాజమండ్రిలో 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ వేడుక

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్-రామ్‌చరణ్, బాలీవుడ్ నటి కియారా అద్వానీ కాంబోలో వస్తున్న పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రాజమండ్రిలో శనివారం నాడు భారీస్థాయిలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేశామని నిర్మాత దిల్‌రాజు ప్రకటించారు. హైదరాబాద్‌లో గురువారం ట్రైలర్‌ను దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి విడుదల చేయగా సామాజిక మాధ్యమాల్లో బాగా ట్రెండింగ్ అవుతోంది. ఈ సినిమాలోని రామ్‌చరణ్ డైలాగ్స్‌ను అభిమానులు స్టేటస్‌లో పెట్టుకుంటున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి నాలుగు పాటలు, టీజర్, ట్రైలర్‌ను విడుదల చేయగా బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి. విజయవాడలోని వజ్ర గ్రౌండ్స్‌లో 256 అడుగుల రామ్‌చరణ్ కటౌట్ ఏర్పాటు చేశారు. అత్యధిక ఎత్తులో ఏర్పాటు చేసిన కటౌట్‌గా ఇది గిన్నిస్ బుక్ రికార్డులోకి ఎక్కింది. ఈ చిత్రంలో ఎస్‌జె సూర్య, సముద్రఖని, శ్రీకాంత్, జయరాం తదితరులు కీలకపాత్రలు పోషించారు.



'భైరవం' ఫస్ట్ సింగిల్ విడుదల

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న కొత్త సినిమా 'భైరవం'. ఆదితి శంకర్ కథానాయిక. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నారు. సాయి శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోను నటుడు నాని విడుదల చేశారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కు నాని, చిత్ర నిర్మాతలు, దర్శకులు, నటీనటులు శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఓ వెన్నెల..' అంటూ సాగే ఈ వీడియో మంచి మ్యూజికల్‌గా సాగింది. తిరుపతి జావన లిరిక్స్ అందించారు. అనురాగ్ కులకర్ణి, యామిని ఆలపించారు. శ్రీ చరణ్ పాకాల సంగీతాన్ని అందించారు. మంచు మనోజ్, నారా రోహిత్ కీలకపాత్రల్లో నటించారు. అతిథి శంకర్‌తోపాటు దివ్యా పిళ్లై, ఆనంది కూడా నటించారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్లు ప్రకటించారు.

ప్రముఖ దర్శకురాలు అపర్ణ కన్నుమూత

తెలుగు సినీ దర్శకురాలు, రచయిత అపర్ణ మల్లాది (54) క్యాన్సర్‌తో పోరాడుతూ శుక్రవారం కన్నుమూశారు. ఆమె గత కొంతకాలంగా అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 'ది అనుశ్రీ ఎక్స్‌పరిమెంట్స్' అనే సినిమాతో ఆమె ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. ఆమె చేసింది తక్కువ సినిమాలే అయినా 'కేరాఫ్ కంచరపాలెం' వంటి చిత్రాలు తెరమీదకు రావటంలో కీలకపాత్ర పోషించారు. 'తెలుగు వన్' నిర్మించిన వెబ్ సిరీస్‌లలో 'పాష్ పోరిస్'ను ఆమె 2016లో తెరకెక్కించారు. 2001లో ఆమె తెరకెక్కించిన షార్ట్ ఫిల్మ్ 'నూపూర్' 25 కంటే ఎక్కువ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శితం అయింది. 2009లో 'మిస్టేన్' సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు యూజీన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఒరెగాన్‌లో ఉత్తమ ఆర్ట్ ఫిల్మ్‌గా ట్రోఫీని గెల్చుకుంది.

టీమిండియా బ్యాటర్స్ విఫలం

- భారత్ ఇన్నింగ్స్ 185ఆలౌట్
- ఆస్ట్రేలియాతో చివరి టెస్ట్

సిడ్నీ: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో శుక్రవారం నుంచి ప్రారంభమైన ఐదో, చివరి టెస్టులో టీమిండియా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 185 పరుగులకు ఆలౌటైంది. చివర్లో కెప్టెన్ బుమ్రా ఆదుకోకపోతే టీమిండియా మరోసారి 150పరుగుల్లోపే ఆలౌటయ్యేది. చివర్లో బుమ్రా కీలక ఇన్నింగ్స్ ఆడి 22 పరుగులు చేసి ఔటయ్యాడు. బుమ్రా ఇన్నింగ్స్‌లో మూడు బౌండరీలు, ఓ సిక్సర్ ఉన్నాయి. బోలాండ్, కమ్మిన్స్ బౌలింగ్‌లో బుమ్రా అద్భుత షాట్స్‌తో అలరించాడు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడంతో బుమ్రా మరోసారి సారథ్య బాధ్యతలు వహించాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. కెఎల్ రాహుల్(4), జైస్వాల్(10) త్వరగా పెవీలియన్ బాట పట్టారు. దీంతో భారత్ 17పరుగులకే ఓపెనర్లు ఇద్దరినీ కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో శుభ్‌మన్(20), కోహ్లి(17) ఆదుకున్నట్లు కనిపించినా.. ఎక్కువసేపు క్రీజ్‌లో నిలువలేకపోయారు. రిషబ్ పంత్ జట్టులో అత్యధికంగా 40 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా 26 పరుగులు, కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా 22 పరుగులు చేయగా.. ఫామ్‌లో ఉన్న నితీశ్ కుమార్ రెడ్డి(0) డకౌటై నిరాశపరిచాడు. దీంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్ 72.2 ఓవర్లలో 185 పరుగులకే ముగిసింది. ఆస్ట్రేలియా బౌలర్లు స్కాట్ బోలాండ్‌కు నాలుగు, మిచెల్ స్టార్క్ మూడు, పాట్ కమిన్స్ రెండు, నాథన్ లియాన్‌కు ఒక వికెట్ దక్కాయి. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ ఆరంభించి తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ కోల్పోయి 9 పరుగులు చేసింది. ఖవాజా వికెట్‌ను బుమ్రా తీశాడు.

స్కోర్‌బోర్డు...

భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)వెబ్‌స్టర్ (బి)బోలండ్ 10, రాహుల్ (సి)కోన్‌స్టస్ (బి)స్టార్క్ 4, శుభ్‌మన్ (సి)స్మిత్ (బి)లియాన్ 20, కోహ్లి (సి)వెబ్‌స్టర్ (బి)బోలండ్ 17, పంత్ (సి)కమిన్స్ (బి)బోలండ్ 40, జడేజా (ఎల్‌బి)స్టార్క్ 26, నితీశ్ రెడ్డి (సి)స్మిత్ (బి)బోలండ్ 0, సుందర్ (సి)క్యారీ (బి)కమిన్స్ 14, ప్రసిధ్ (సి)కోన్‌స్టస్ (బి)స్టార్క్ 3, బుమ్రా (సి)స్టార్క్ (బి)కమిన్స్ 22, సిరాజ్ (నాటౌట్) 3, అదనం 26. (72.2ఓవర్లలో ఆలౌట్) 185పరుగులు. **వికెట్ల పతనం:** 1/11, 2/17, 3/57, 4/74, 5/120, 6/120, 7/134, 8/148, 9/168, 10/185 **బౌలింగ్:** స్టార్క్ 18-5-49-3, కమిన్స్ 15.2-4-37-2, బోలండ్ 20-8-31-4, వెబ్‌స్టర్ 13-4-29-0, లియాన్ 6-219-1.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: కోన్‌స్టస్ (బ్యాటింగ్) 7, ఖవాజా (సి)రాహుల్ (బి)బుమ్రా 2, (3ఓవర్లలో వికెట్ నష్టానికి) 9పరుగులు. **వికెట్ల పతనం:** 1/9 **బౌలింగ్:** బుమ్రా 2-0-7-1, సిరాజ్ 1-0-2-0

కరుణ్ ప్రపంచ రికార్డు

- అజేయంగా 542పరుగులు
- విజయ్ హజారే వన్డే టోర్నీ

ముంబయి: టీమిండియా బ్యాటర్, టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ కొట్టిన కరుణ్ నాయర్ లిస్ట్-ఎ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తూ.. ఓ ప్రపంచ రికార్డును బ్రేక్ చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో 33ఏళ్ల కరుణ్ నాయర్ విదర్భ కెప్టెన్‌గా ఉండి సెంచరీల మోత మోగిస్తున్నాడు. ఇప్పటికే వరుసగా రెండు శతకాలు బాదిన అతను.. ఉత్తర్‌ప్రదేశ్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లోనూ (112; 101 బంతుల్లో 11ఫోర్లు, 2సిక్స్‌లు) మూడంకెల స్కోరు సాధించి హ్యాట్రిక్ సెంచరీ సాధించాడు. ఈ క్రమంలోనే ఓ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ ఇన్నింగ్స్‌తో కరుణ్ నాయర్ లిస్ట్-ఎ క్రికెట్‌లో నాటౌట్‌గా నిలుస్తూ అత్యధిక పరుగులు (542) చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు జేమ్స్ ఫ్రాంక్లిన్ (527) పరుగులు పేరిట ఉండేది. గత నాలుగు మ్యాచ్‌ల్లో కరుణ్ నాయర్ నాటౌట్‌గా నిలిచాడు. జమ్మూ కాశ్మీర్‌పై (112), ఛత్తీస్‌గఢ్‌పై (44), చండీగఢ్‌పై (163), తమిళనాడుపై (111) అజేయంగా నిలుస్తూ పరుగుల వరద పారించాడు. దీంతో విదర్భ ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. ఇక ఛత్తీస్‌గఢ్ జట్టు జమ్ము-కాశ్మీర్‌పై 7వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. జమ్ము జట్టు 47.3ఓవర్లలో 337పరుగులకు ఆలౌట్ కాగా.. ఛత్తీస్‌గఢ్ జట్టు 48.3ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 339పరుగులు చేసి గెలిచింది.

ఆంధ్ర, హైదరాబాద్ ఓటమి..

గ్రూప్-బిలో ఆంధ్ర, గ్రూప్-సిలో హైదరాబాద్ జట్లు శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచుల్లో ఓటమిపాలయ్యాయి. ఆంధ్ర జట్టు 5వికెట్ల తేడాతో మహారాష్ట్ర చేతిలో, హైదరాబాద్ జట్టు 80పరుగుల తేడాతో పంజాబ్ చేతిలో పరాజయాన్ని చవిచూశాయి. ఆంధ్ర జట్టు నిర్దేశించిన 271పరుగుల లక్ష్యాన్ని మహారాష్ట్ర జట్టు 47.3ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి ఛేదించగా.. పంజాబ్ నిర్దేశించిన 427పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో హైదరాబాద్ జట్టు 346పరుగులకు ఆలౌటైంది. ఈ ఓటములతో గ్రూప్-బిలో ఆంధ్ర జట్టు 6మ్యాచ్‌లు ముగిసేసరికి 16పాయింట్లతో మూడోస్థానంలో నిలువగా.. గ్రూప్-సిలో హైదరాబాద్ జట్టు 12పాయింట్లతో 5వ స్థానంలో ఉంది. ఆదివారం జరిగే 7వ లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్ర జట్టు హిమాచల్ ప్రదేశ్‌తో తలపడనున్నాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68